RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి




ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :210 గురువారం , నవంబర్ 20, 2025, పేజీలు -20 వెల :5/-

# పాలనలో ఇందిరాగాంధీ ఓ రోల్‌మోడల్

- ఆమె స్ఫూర్తితో ముందుకు సాగుతున్నాం
- ఇందిరమ్మకు ఘనంగా నివాళి అర్పించిన సిఎం
- జయంతి వేడుకల సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** పరిపాలనలో ఇందిరా గాంధీ ఒక రోల్ మోడల్ అని సిఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. బలహీన వర్గాలకు ఇందిరమ్మ పాలన సువర్ణ అధ్యాయమని సీఎం రేవంత్ చెప్పారు. భూ సంస్కరణలతో పేదలకు భూ పంపిణీ చేశారని గుర్తుచేశారు. పాకిస్తాన్‌ను విడగొట్టి బంగ్లాదేశ్‌ను ఏర్పాటు చేశారని, ప్రపంచ దేశాల బెదిరింపులకు ఇందిరమ్మ భయపడలేదని సీఎం రేవంత్ తెలిపారు. మాజీ ప్రధాని, దివంగత ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా.. నెక్లెస్ రోడ్డులోని ఇందిరా గాంధీ విగ్రహానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరా గాంధీ స్ఫూర్తితో రాష్ట్రంలో ప్రజా పాలన చేస్తున్నామని, మహిళలకు స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం ఇస్తున్నామని సీఎం చెప్పారు. వెయ్యి ఆర్టీసీ బస్సులకు మహిళలను ఓనర్లను చేశామని గుర్తుచేశారు. ఇందిరాగాంధీ పాలన దేశానికి దిక్సూచి అని సీఎం రేవంత్ కొనియాడారు. వైఎస్ఆర్ హయంలో 25 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టించారని, డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని చెప్పి బీఆర్ఎస్ మోసం చేసిందని సీఎం విమర్శించారు. రాష్ట్రంలో 4 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తున్నామని, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో మహిళలను భాగస్వామ్యులను 2లో

## పుట్టపర్తిలో ప్రధాని మోడీకి ఘనస్వాగతం



**స్వాగతించిన సిఎం చంద్రబాబు, డిప్యూటి పవన్**
**సత్యసాయితో అనుబంధాన్ని గుర్తు చేసుకున్న మోడీ**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం మరోసారి ఆంధ్రప్రదేశ్ పర్యటనకు వచ్చారు.. పుట్టపర్తిలోని శ్రీ సత్యసాయి శత జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సత్యసాయి మహా సమాధిని దర్శించుకుని నివాళులర్పించారు.. అయితే, తన పర్యటనకు ముందు.. తన పుట్టపర్తి టూర్‌పై ఎక్స్‌లో పోస్ట్ చేశారు ప్రధాని నరేంద్ర మోడీ.. -మిగతా2లో

## నిజామాబాద్ టౌన్‌ప్లానింగ్‌లో ఎసిబి సోదాలు

**పలు ఫిర్యాదులు రావడంతో రంగంలోకి ఎసిబి**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. మున్సిపల్ కార్పొరేషన్ భవనంలోని టౌన్ ప్లానింగ్ విభాగంలో ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. ఉదయం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోని వివిధ విభాగాలలో తమ పనుల నిమిత్తం జనాలతో హడావిడిగా ఉన్న సమయంలో ఒక్కసారిగా ఏసీబీ అధికారులు వచ్చి నేరుగా టౌన్ ప్లానింగ్ కార్యాలయంలోకి వెళ్లారు. దీంతో ఏం జరిగిందోనని అధికారులు, సిబ్బంది ఆందోళనకు గురయ్యారు. టౌన్ ప్లానింగ్ విభాగం -మిగతా2లో

## మహిళల హక్కుల బలోపేతానికి కృషి




**రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి సీతక్క**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** రాష్ట్రంలో మహిళల అభివృద్ధి, ఆత్మవిశ్వాసం, హక్కుల బలోపేతం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని రాష్ట్ర పంచాయితీ రాజ్, మహిశలా శిశు, సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ అన్నారు. మహిళల సమస్యలు అనే అంశంపై రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ నేడు బేగంపేటలోని -మిగతా2లో



## ముమ్మరంగా ధాన్యం కొనుగోళ్లు

**ధాన్యంను దళారులకు అమ్ముకోవద్దు**
**వరికొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జూపల్లి**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** రైతులు పండించిన ప్రతీ గింజనూ రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, దళారులను నమ్మి మోసపోవద్దని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మద్దతు ధరలతో కొనుగోళ్లు జరుగుతున్నాయని అన్నారు. రైతులు తమ ధాన్యం అమ్మకం కేంద్రాల్లోనే అమ్ముకోవాలన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం ఎన్మన్‌బెట్ల గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర మంత్రి -మిగతా2లో

## సింగరేణి భవన్ వద్ద కవిత ఆందోళన

**అదుపులోకి తీసుకున్న పోలీసులు**



**తెలంగాణ పత్రిక ప్రతినిధి**

నాంపల్లిలోని సింగరేణి భవన్ వద్ద ఆందోళనకు దిగిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాల్ని పునరుద్ధరించాలని కోరుతూ తెలంగాణ జాగృతి, హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో సింగరేణి భవన్ ముట్టడికి యత్నించారు. సింగరేణి సమస్య లను పరిష్కరించలేని అసమర్థ ప్రభుత్వమని దుయ్యబట్టారు. కార్మికుల కోసం మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈక్రమంలో.. కవితతో పాటు హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, అధ్యక్షుడు తిప్పారపు సారయ్య సహా పలువురు నాయకులను నాంపల్లి పోలీసులు -మిగతా2లో

## నేడు బీహార్ సిఎంగా మరోమారు నితీశ్ ప్రమాణం



**పదోసారి ప్రమాణం చేయబోతున్న నితీశ్**
**ఎన్‌డిఎ నేతగా ఏకగ్రీవంగా ఎంపిక..గవర్నర్‌కు రాజీనామా**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** బిహార్‌లో నితీశ్ కుమార్ సారథ్యంలో ఎన్డీయే కొత్త ప్రభుత్వం గురువారం కొలువు తీరనుంది. బిహార్ ప్రస్తుత అసెంబ్లీ గడువు ముగియనుండటంతో ముఖ్య మంత్రి పదవికి నితీశ్ కుమార్ బుధవారం సాయంత్రం రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్‌ను సమర్పించారు. ఎన్డీయే సభ్యుల మద్దతు లేఖను గవర్నర్‌కు అందజేశారు. ప్రభుత్వ ఏర్పాటుకు తమను ఆహ్వానించాలని గవర్నర్‌ను కోరారు. ఇందుకు గవర్నర్ సానుకూలంగా స్పందించారు. నితీశ్ రాజీనామాను మిగతా2లో

## రాష్ట్రంలో పెరుగుతున్న చలి తీవ్రత

**ఏజెన్సీలో మరింత పడిపోతున్న ఉష్ణోగ్రతలు**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** రాష్ట్రంలో చలిగాలుల తీవ్ర పెరుగుతోంది. దీనికితోడు రాత్రపూట చలి పెరిగింది. ఏజెన్సీ జిల్లాల్లో చలి పంజావిసురుతోంది. కొన్ని జిల్లాలలో వచ్చే రెండు రోజులు తీవ్రమైన చలి గాలులు వీస్తాయని వాతావరణశాఖ ఒక ప్రకటనలో హెచ్చరించింది. సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నిర్మల్, ఆదిలాబాద్‌లో ఎల్లో అలర్ట్ జారీ చేసినట్టు పేర్కొన్నది. -2లో



## ఐ బొమ్మ రవికి పోలీస్ కస్టడీ

- ఐదురోజుల కస్టడీకి కోర్టు అనుమతి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** పైరసీ సైట్ 'ఐబొమ్మ' నిర్వాహకుడు ఇమంది రవి అరెస్టైన తరవాత పోలీసులు కస్టడీ కోరారు. ఈ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రధాన నిందితుడు రవి కస్టడీకి అనుమతిస్తూ హైదరాబాద్ నాంపల్లి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఐదు -మిగతా2లో




## భారత్‌లో ఆస్ట్రేలియా మంత్రి పర్యటన



**తెలంగాణ పత్రిక ప్రతినిధి**

ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి పెన్నీ వింగ్ విదేశాంగ పర్యటనలో భాగంగా బుధవారం భారత్‌కు చేరుకున్నారు. ఈ పర్యటన సందర్భంగా ఆమె భారత విదేశాంగ శాఖా మంత్రి ఎస్. జైశంకర్‌తో ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించనున్నారు. సైబర్, సాంకేతికత, వాణిజ్యం, సముద్ర భద్రత, రక్షణ, క్రీడలు, ప్రజా సంబంధాలలో సహకారంపై ఇరువురు విదేశాంగ మిగతా2లో

## నేపాల్‌లో కర్ఫ్యూ

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** భారత్ సరిహద్దులో ఉన్న నేపాల్‌లోని బారా జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో బుధవారం కర్ఫ్యూ విధించినట్లు అధికారులు తెలిపారు. పదవీచ్యుత ప్రధాని కె.పి.శర్మ ఓలి పార్టీ సిపిఎన్-యుఎంఎల్ కార్యకర్తలకు, జెన్‌జెడ్ యువత మధ్య ఘర్షణతో ఉద్రిక్త వాతావరణ -మిగతా2లో



## పుట్టపర్తిలో ప్రధాని మోడీకి ఘనస్వాగతం

-మొదటిపేజీ తరువాయి: అయితే, తన పర్యటనకు ముందు.. తన పుట్టపర్తి టూర్‌పై ఎక్స్‌లో పోస్ట్ చేశారు ప్రధాని నరేంద్ర మోడీ.. తనకు సత్యసాయితో ఉన్న అనుబంధాన్ని.. ఆయన సేవలను కొనియాడుతూ.. గతంలో తాను సత్యసాయిని కలిసిన ఫొటోలను షేర్ చేశారు.. శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో పాల్గొనడానికి ఆంధ్రప్రదేశ్‌లోని నా సోదర సోదరీమణులలో ఒకరిగా ఉండటానికి ఎదురుచూస్తున్నాను. సమాజ సేవ, ఆధ్యాత్మిక మేల్కొలుపు కోసం ఆయన జీవితం, చేసిన ప్రయత్నాలు తరతరాలకు మార్గదర్శకంగా ఉంటాయి. ఆయనతో సంభాషించడానికి మరియు ఆయన నుండి నేర్చుకోవడానికి కొన్ని సంవత్సరాలు నాకు వివిధ అవకాశాలు లభించాయని అంటూ ఎక్స్‌లో పేర్కొన్నారు ప్రధాని మోడీ.. ఇక, మా సంభాషణల నుండి కొన్ని దృశ్యాలు ఇక్కడ ఉన్నాయి అంటూ.. సత్యసాయి బాబాను గతంలో కలిసిన కొన్ని చిత్రాలను ఎక్స్‌లో పంచుకున్నారు..

### నిజామాబాద్ టౌన్‌ప్లానింగ్‌లో ఎసిబి సోదాలు

-మొదటిపేజీ తరువాయి: టౌన్ ప్లానింగ్ విభాగంపై పలు ఆరోపణలు రావడంతో ఏసీబీ దాడులు నిర్వహిస్తున్నట్లు తెలిసింది. టౌన్ ప్లానింగ్ విభాగంలో పలువురు సిబ్బంది పై పలు ఫిర్యాదులు రావడంతో అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు నిర్వహించినట్లు సమాచారం. కాగా, టౌన్ ఎ÷-లానింగ్ కార్యాలయంలో ఏసీబీ బృందం ్ర÷ళ్లైను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. పూర్తి సమాచారం తనిఖీల అనంతరం వెల్లడిస్తామని ఏసీబీ అధికారి పేర్కొన్నారు.

## ముమ్మరంగా ధాన్యం కొనుగోళ్లు

-మొదటిపేజీ తరువాయి: ఎన్మన్‌బెట్ల నుంచి తుంకుంట గ్రామం వరకు బీటీ రోడ్డు, గ్రామానికి విద్యుత్తు సబ్ స్టేషన్‌ను మంజూరు చేయాలని గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు మంత్రిని కోరారు. వీరమాయిని చెరువుకు గతంలో టెండర్లు తీసుకున్న కాంట్రాక్టర్‌ను రద్దు చేసి కొత్త కాంట్రాక్టర్‌కు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

## సింగరేణి భవన్ వద్ద కవిత ఆందోళన

-మొదటిపేజీ తరువాయి: ఈక్రమంలో.. కవితతో పాటు హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, అధ్యక్షుడు తిప్పారపు సారయ్య సహా పలువురు నాయకులను నాంపల్లి పోలీసులు అదుపులోకి తీసుకుని ఠాణాకు తరలించారు. సింగరేణి భవన్‌ను కవిత ముట్టడిస్తుందన్న సమాచారంతో పోలీసుల భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కాగా.. పోలీసుల కళ్లుగప్పి ఆమె ఆటోలో సింగరేణి భవన్‌కు చేరుకుని ముట్టడికి ప్రయత్నించారు.

## ఐ బొమ్మ రవికి పోలీస్ కస్టడీ

-మొదటిపేజీ తరువాయి: ఐదు రోజుల కస్టడీకి అనుమతిస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. రేపటి నుంచి ఐబొమ్మ రవిని కస్టడీలోకి తీసుకుని పోలీసులు ప్రశ్నించనున్నారు. పైరసీ మాఫియాకు సంబంధించిన వివరాలు రాబట్టే పనిలో పోలీసులు ఉన్నారు.వారం రోజుల పాటు ఇమంది రవిని కస్టడీకి ఇవ్వాలని నాంపల్లి కోర్టులో సైబర్ క్రైమ్ పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. ఇరు పక్షాల వాదనలు విన్న జడ్జి.. రవిని ఐదు రోజుల పాటు పోలీసు కస్టడీకి అనుమతించారు. కస్టడీ విచారణలో మరిన్ని కీలక అంశాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే ఈ కేసుపై ఈడీ దృష్టి సారించింది. తెలుగు రాష్టాల్ల్రో సంచలనం సృష్టించిన పైరసీ మూవీ రాకెట్ ఐబొమ్మ కీలక సూత్రధారి రవిని సైబర్ క్రైమ్ పోలీసులు గత శనివారం కూకట్‌పల్లిలో అరెస్టు చేశారు. ఓటీటీ వేదికల్లోని కంటెంట్ సహా కొత్తగా రిలీజ్ అయిన సినిమాలు పైరసీ చేస్తూ సినీ పరిశ్రమకు తీవ్ర నష్టం కలిగించాడు. గత ఏడేళ్లుగా ఐ బొమ్మ, బప్పం, ఐవిన్, ఐరాధ టీవీ పేర్లతో వెబ్‌సైట్‌లు నిర్వహించాడు.

### భారత్‌లో ఆస్ట్రేలియా మంత్రి పర్యటన

-మొదటిపేజీ తరువాయి: ఈ పర్యటన సందర్భంగా ఆమె భారత విదేశాంగ శాఖా మంత్రి ఎస్. జైశంకర్‌తో ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించనున్నారు. సైబర్, సాంకేతికత, వాణిజ్యం, సముద్ర భద్రత, రక్షణ, క్రీడలు, ప్రజా సంబంధాలలో సహకారంపై ఇరువురు విదేశాంగ మంత్రులు చర్చించుకోనున్నారు. ఈ మేరకు ఆమె అధికారిక ప్రకటన విడుదల చేశారు. ఆస్ట్రేలియా, భారత్ ఎప్పుడూ సన్నిహితంగా లేవు. ఈ పర్యటన చాలా ముఖ్యమైనది. పోటీ ప్రపంచంలో నిలదొక్కుకునేందుకు ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలు కీలకం అని ఆమె తన ప్రకటనలో తెలిపారు.

## నేపాల్‌లో కర్ఫ్యూ

-మొదటిపేజీ తరువాయి:పదవీచ్యుత ప్రధాని కె.పి.శర్మ ఓలి పార్టీ సిపిఎన్-యుఎంఎల్ కార్యకర్తలకు, జెన్‌జెడ్ యువత మధ్య ఘర్షణతో ఉద్రిక్త వాతావరణం నెలకొందని అన్నారు. సిమారా విమానాశ్రయం నుండి 500 మీటర్ల పరిధిలో బుధవారం మధ్యాహ్నం 12.30 గంటల నుండి రాత్రి 8.00 గంటల వరకు కర్ఫ్యూ అమలులో ఉంటుందని బారా జిల్లా పరిపాలన కార్యాలయం తెలిపింది. సిపిఎన్-యుఎంఎల్ ప్రధాన కార్యదర్శి శంకర్ పోఖారెల్, పార్టీ యువ నేత మహేష్ బాస్నేట్ ప్రయాణిస్తున్న బుద్ధ ఎయిర్ విమానం ఖాట్మాండు నుండి సిమారాకు బయలు దేరాల్సి వుంది. సిమారాలో వారు ప్రభుత్వ వ్యతిరేక ర్యాలీనుద్దేశించి ప్రసంగించాల్సి వుండగా జెన్ జెడ్ నిరసనకారులు అడ్డుకున్నారు. సిపిఎన్-యుఎంఎల్ నేతలు, జెన్ జెడ్ నిరసనకారులకు మధ్య ఘర్షణ చెలరేగింది. పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చేందుకు విమానాశ్రయం చుట్టూ కర్ఫ్యూ విధించినట్లు అధికారులు తెలిపారు. కె.పి.శర్మ ఓలి నేతృత్వంలోని ప్రభుత్వాన్ని కూలిన అనంతరం సెప్టెంబర్ 12న రద్దు చేయబడిన ప్రతినిధుల సభను తిరిగి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎన్-యుఎంఎల్ దేశవ్యాప్తంగా నిరసనకార్యక్రమాలను చేపడుతోంది. సెప్టెంబర్ 9న అవినీతికి వ్యతిరేకంగా జరిగిన ప్రదర్శనల సందర్భంగా నిరసనకారులను సామూహికంగా హత్య చేయడం, ఓలి పాలనకి చెందిన సోషల్‌మీడియా నిషేధంపై కూడా చర్యలు తీసుకోవాలని జెన్‌జెడ్ కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు.

# పాలనలో ఇందిరాగాంధీ ఓ రోల్‌మోడల్

-మొదటిపేజీ తరువాయి: రాష్ట్రంలో 4 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తున్నామని, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో మహిళలను భాగస్వామ్యులను చేస్తున్నామని సీఎం రేవంత్ చెప్పారు. 65 లక్షల చీరలను గ్రామీణ ప్రాంతాల ప్రజలకు పంపిణీ చేస్తామని, డిసెంబర్ 9 వరకూ ఇంటింటికీ చీరల పంపిణీ కొనసాగిస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. మార్చి ఫస్ట్ నుంచి 8 వరకూ రెండో విడతలో చీరల పంపిణీ ఉంటుందని, రెండో విడతలో 35 లక్షల చీరలను పట్టణాల్లో పంపిణీ చేస్తామని సీఎం రేవంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ చీరల పంపిణీని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. పలువురు మహిళలకు చీరలను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి, కొండా సురేఖ, సీతక్క పాల్గొన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయనున్నారు. నేటి నుంచి తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం డిసెంబరు 9 నాటికి గ్రామీణ ప్రాంతాల్లో చీరల పంపిణీ ప్రక్రియను పూర్తి చేయనున్నారు. రెండో దశలో మార్చి 1 నుంచి అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8 వరకు పట్టణ ప్రాంతాల్లో అందజేయనున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా చీరల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పంపిణీని మండల కేంద్రాల్లో ఘనంగా నిర్వహించాలని చెప్పారు. ఇందుకు నియోజకవర్గానికో ప్రత్యేక అధికారిని నియమించనున్నట్లు తెలిపారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. మహిళలకు చీరలు పంపిణీ చేసి.. వారి వివరాలు సేకరించాలని ఆదేశించారు. దీని ద్వారా భవిష్యత్తులో సంక్షేమ పథకాలు వర్తిస్తాయని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షల మంది మహిళలకు, మున్సిపాలిటీల్లో 35 లక్షల మంది మహిళలకు చీరల పంపిణీ చేస్తామని వివరించారు.ఇందిరమ్మ స్ఫూర్తితో మా ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. మహిళలు పెట్రోల్ బంకులు నిర్వహించుకునేలా ప్రోత్సహించాం. ఆర్టీసీలో వెయ్యి బస్సులకు మహిళలను యజమానులను చేశాం. మహిళల సంక్షేమంతో పాటు ఆర్థిక ఉన్నతి కలిగించే కార్యక్రమాలు చేపట్టాం. ఆడబిడ్డల పేరుతోనే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నాం. రాజకీయాల్లోనూ మహిళలకు తగిన ప్రాధాన్యత కల్పించాం. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం పనిచేస్తోంది. తెలంగాణ ఆడబిడ్డలకు ప్రభుత్వం తరఫున సారె పెట్టి గౌరవించాలని భావించాం. అందుకే కోటి మంది ఆడబిడ్డలకు కోటి చీరలు పంపిణీ చేయాలని నిర్ణయించాం. మహిళా మంత్రులు, మహిళా ఎమ్మెల్యేలు, మహిళా అధికారులు ఇందిరమ్మ చీర కట్టుకోవాలి. మీరే బ్రాండ్ అంబాసిడర్‌గా మారి ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని చాటాలని సీఎం అన్నారు.

# మహిళల హక్కుల బలోపేతానికి కృషి

-మొదటిపేజీ తరువాయి: రాష్ట్రంలో మహిళల అభివృద్ధి, ఆత్మవిశ్వాసం, హక్కుల బలోపేతం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని రాష్ట్ర పంచాయితీ రాజ్, మహిశలా శిశు, సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ అన్నారు. మహిళల సమస్యలు అనే అంశంపై రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ నేడు బేగంపేటలోని ప్రజా భవన్లో నిర్వహించిన ఒక రోజు రౌండ్ టేబుల్ సమావేశానికి మంత్రి సీతక్క హాజరయ్యారు. పలువురు మహిళా ఐఏఎస్ అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్న ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, మహిళలు ఎదుర్కొంటున్న వివక్షతను రూపుమాపే విధంగా నిపుణులు, మేధావులు, అధికారుల సలహాలు తీసుకుంటామని అన్నారు. మహిళల సంక్షేమం, భద్రత విషయంలో ఎన్నో చట్టాలు ఉన్నా.. సమాజ పోకడల వల్ల కొన్నిసార్లు ఆచరణకు నోచుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు తమ హక్కులు తెలుసుకోలేని పరిస్థితి కొన్నిసార్లు ఎదురవుతోందని అంటూ, ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో మహిళలకు విద్యా, ఉపాధి ఉద్యోగ, భద్రత విషయాల్లో ఎలాంటి ఫెసిలిటీస్ ఇవ్వాలి అన్న అంశాలపై చర్చించి నివేదిక రూపొందించాలని సూచించారు. మహిళా విధానము ఎలా ఉంటే బాగుంటుంది అనే అంశంపై రౌండ్ టేబుల్ కన్ఫరెన్స్ ద్వారా అభిప్రాయాలు తెలుసుకొని, ఇక్కడ వచ్చే సలహాలు, సూచన ప్రాతిపదికగా మరోసారి త్వరలో భారీ సదస్సును నిర్వహిస్తామని సీతక్క వెల్లడించారు. ÷న్నారులు, పిల్లలు, మహిళలు ఉపాధి విద్య అంశాల్లో ప్రభుత్వం ఇంకా ఏమి చేయాల్సి ఉందో తెలుసుకుంటామని చెప్పారు. ఎన్నో ఆటంకాలను చేదించి దేశ ప్రధానిగా ఈ దేశ అభివృద్ధిలో ముద్ర వేసిన ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మహిళలు ఆత్మగౌరవంతో ఎదగాలనీ ఇందిరా మహిళా శక్తి ద్వారా మహిళల ఆర్థిక సాధికారత కోసం తమ ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. మహిళా సాధికారత కోసం ప్రభుత్వాలు చట్టాలు, విధానాలు తీసుకొచ్చుకునే విధంగా.. మీరిచ్చే సూచనలు సలహాలు ఉపయోగపడుతుందని, ఈ రౌండ్ టేబుల్ సమావేశం ఒక చర్చ మాత్రమే కాదు..భవిష్యత్తు మహిళా విధానానికి పునాది వేసే చారిత్రక ఘట్టమని స్పష్టం చేశారు. సీనియర్ ఐఏఎస్ అధికారులు శైలజా రామయ్యర్, అనిత రామచంద్రన్, దివ్య , దాసరి హరిచందన లతో పాటు వివిధ రంగాల్లో ప్రముఖ మహిళా ప్రతినిధులు ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

# నేడు బీహార్ సిఎంగా మరోమారు నితీశ్ ప్రమాణం

-మొదటిపేజీ తరువాయి: నితీశ్ రాజీనామాను వెంటనే ఆమోదించారు. నితీశ్ వెంట గవర్నర్‌ను కలిసి వారిలో ఎల్‌జేపీఆర్‌వీ చీఫ్ చిరాగ్ పాశ్వాన్, ఆర్‌ఎల్ఎం చీఫ్ ఉపేంద్ర కుష్వాహ తదితరులు ఉన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటు దిశగా బుధవారం ఉదయం నుంచి పాట్నాలో వేగంగా పరిణామాలు చోటుచేసుకున్నాయి. జేడీయూ ఎమ్మెల్యేలు సమావేశమై పార్టీ శాసనసభా పక్ష నేతగా నితీశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బీజేపీ లెసిస్లేచర్ పార్టీ నేతలు సైతం సమావేశమై పార్టీ నేతలు సామ్రాట్ చౌదరి, విజయ్ సిన్హా ఉప ముఖ్యమంత్రులుగా తిరిగి కొనసాగించాలని నిర్ణయించారు. అనంతరం ఎన్డీయే సమావేశం జరిగింది. ఈ సమావేశంలో దిలీప్ జైశ్వాల్, సామ్రాట్ చౌదరి, చిరాగ్ పాశ్వాన్, కేశవ్ ప్రసాద్ మౌర్య, విజయ్ కుమార్ సిన్హా, రాజు తివారి సహా ఎన్డీయేకు చెందిన 202 మంది ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఎన్డీయే లెజిస్లేచర్ పార్టీ నేతగా నితీశ్ కుమార్ పేరును సామ్రాట్ చౌదరి ప్రతిపాదించగా, ఎమ్మెల్యేలంతా బలపరిచారు. దీంతో నితీశ్ 10వ సారి ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టేందుకు మార్గం సుగమమైంది. ఈ సమావేశానంతరం నితీశ్ సారథ్యంలోని పలువురు నేతలు గవర్నర్‌ను కలుసుకున్నారు. మరోవైపు, నితీశ్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి భారీ ఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయి. పాట్నాలోని గాంధీ మైదానంలో 20వ తేదీ మధ్యాహ్నం 11.30 గంటలకు ప్రమాణస్వీకారం ఉంటుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, పలువురు కేంద్ర మంత్రులు, ఎన్డీయే పాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులు ఈ ప్రమాణస్వీకారోత్సవానికి హాజరవుతున్నారు. దీంతో బిహార్‌లో నూతన ప్రభుత్వ ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. తదుపరి ముఖ్యమంత్రిగా నీతీశ్ కుమార్ ఖరారయ్యారు. ఈ మేరకు ఎన్డీయే శాసనసభాపక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు.. తమ కూటమి నేతగా నీతీశ్‌ను ఎన్నుకున్నారు. జేడీయూ సుప్రీం నితీశ్ కుమార్ ఎన్డీయే (ఔఅం) నేతగా బుధవారంనాడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో ఆయన బిహార్ ముఖ్యమంత్రిగా 10వ సారి ప్రమాణస్వీకారానికి మార్గం సుగమమైంది.కొత్త మంత్రివర్గంలో బీజేపీ నేతలు సామ్రాట్ చౌదరి, విజయ్ సిన్హా తిరిగి ఉప ముఖ్యమంత్రులుగా కొనసాగనున్నారు. ఈ మేరకు బీజేపీ ఎల్పీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఇటీవల వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే 243 స్థానాల్లో 202 స్థానాలు గెలుచుకుని అఖండ విజయం సొంతం చేసుకుంది. ఎన్డీయే ప్రధాన భాగస్వామ్య పార్టీ అయిన బీజేపీ 89 సీట్లు గెలుచుకుని బిహార్‌లో ఏకైక పెద్ద పార్టీగా నిలిచింది. ఆ తర్వాత స్థానంలో 85 సీట్లతో ఆర్జేడీ నిలిచింది. ఎన్డీయే కూటమిలోని ఎల్‌జేపీఆర్‌వీ 19 సీట్లు, హెచ్ఏఎం 5, ఆర్‌ఎల్ఎం 4 సీట్లు గెలుచుకున్నాయి.

# రాష్ట్రంలో పెరుగుతున్న చలితీవ్రత

-మొదటిపేజీ తరువాయి: ఆదిలాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, ఆసిఫాబాద్, కుమ్రంభీం, నిర్మల్ జిల్లాలతోపాటు మరో ఐదు జిల్లాలలో తీవ్రమైన చలిగాలులు వీచే అవకాశం ఉన్నదని తెలిపింది. కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 4 నుంచి 5 డిగ్రీల సెల్సియస్ వరకు తగ్గే అవకాశం ఉన్నదని పేర్కొన్నది. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్-యూలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 6.8 డిగ్రీలు, సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో 7.8 డిగ్రీలు, రాజన్నసిరిసిల్ల జిల్లా రుద్రంగిలో 8.0 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైనట్టు వెల్లడించింది. రాష్ట్రవ్యాప్తంగా 14 డిగ్రీలలోపు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని, చలిగాలుల తీవ్రత నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు హెచ్చరించారు. బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈ నెల 19నాటికి దక్షిణ అండమాన్ సముద్రం మీదుగా ఉపరితల ఆవర్తనం ఏర్పడే అవకాశం ఉన్నదని ప్రకటించింది. దీని ప్రభావంతో ఈ నెల 22న ఆగ్నేయ బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నదని వెల్లడించింది. ఇది వాయుగుండంగా మారే అవకాశం ఉన్నదని పేర్కొన్నది. ఈ అల్పపీడనం ప్రభావంతో ఈ నెల 24 నుంచి 27వరకు తెలంగాణ, కోస్తా, రాయలసీమ జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని తెలిపింది. చలికి వర్షాలు తోడైతే ప్రజల ఆరోగ్యం దెబ్బతినే అవకాశాలుంటాయని.. చిన్నారులు, వృద్ధులు అప్రమత్తంగా ఉండాలని తెలిపింది.

# విరాళరూపంలో 415 కోట్లు వసూలు

**-అక్రమంగా నిధులు సమీకరించినట్లు ఆరోపణలు**
**-కస్టడీకి అల్ ఫలాహ్ వర్సిటీ గ్రూపు చైర్మన్ సిద్దిక్**
**-విచారణలో పలు కీలక ఆధారాల సేకరణ**

తెలంగాణ పత్రిక ప్రతినిధి: అల్ ఫలాహ్ గ్రూపు చైర్మన్ జావద్ అహ్మద్ సిద్ధిక్‌కు విరాళాల రూపంలో 415 కోట్లు అందినట్లు ఈడీ పేర్కొన్నది. తన ట్రస్టుకు చెందిన విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థుల నుంచి అక్రమ రీతిలో ఆ నిధులను సమీకరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. గల్ఫ్‌లో ఫ్యామిలీ సభ్యులు స్థిరపడడం వల్ల అక్కడికి పారిపోయే ఆలోచనలో ఆయన ఉన్నట్లు తెలిసింది. ఫరీదాబాద్‌లో రోజంతా జరిగిన తనిఖీల తర్వాత అల్ ఫలాహ్ వర్సిటీ గ్రూపు చైర్మన్ సిద్దిక్‌ను కస్టడీలోకి తీసుకున్నారు. ఈనెల 10వ తేదీన జరిగిన ఎర్రకోట కారు పేలుడు ఘటనతో వర్సిటీకి లింకు ఉన్న కారణంగా ఆ కోణంలో దర్యాప్తు ముమ్మరం చేశారు. 13 రోజుల పాటు ఈడీ కస్టడీకి ఆయన్ను అప్పగించారు. తప్పుడు అక్రెడిటేషన్, గుర్తింపు చూపిస్తూ విద్యార్థులు, పేరెంట్స్ నుంచి ఆ వర్సిటీ భారీగా వసూళ్లకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆ రూపంలోనే 415 కోట్లు సేకరించినట్లు తెలుస్తున్నది. పరారీ అయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో అతన్ని కస్టడీలోకి తీసుకుంటున్నట్లు ఈడీ పేర్కొన్నది. 1990 నుంచి అల్ ఫలాహ్ వర్సిటీ అంచలంచెలుగా ఎదిగిందని, ఇప్పుడు ఓ పెద్ద విద్యాసంస్థగా మారినట్లు తెలిపింది. అల్-ఫలా యూనివర్సిటీపై మంగళవారం ఈడీ అధికారులు దాడులు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో యూనివర్సిటీ తప్పుడు అక్రిడిటేషన్ ఆధారంగా విద్యార్థుల నుంచి మొత్తం రూ.415.10 కోట్లు వసూలుచేసినట్లు ఈడీ అధికారులు వెల్లడించారు. ఫీజుల రూపంలో వచ్చిన ఆదాయాన్ని స్వచ్ఛంద విరాళంగా చూపినట్లు గుర్తించామన్నారు. ఎటువంటి గుర్తింపు లేకుండానే విశ్వవిద్యాలయాన్ని నిర్వహిస్తూ.. ఫీజులు వసూలుచేస్తున్నట్లు ఆరోపించారు. విశ్వవిద్యాలయానికి చెందిన ప్రధాన కార్యాలయంతో పాటు సంస్థ ట్రస్టీల ప్రాంగణంలో దాడుల అనంతరం మనీలాండరింగ్ కేసులో ఈడీ అధికారులు విశ్వవిద్యాలయం ఛైర్మన్ జావెద్ అహ్మద్ సిద్దిఖీని అరెస్టు చేసి ప్రశ్నిస్తున్నారు. సోదాల్లో రూ.48 లక్షలకు పైగా నగదు, డిజిటల్ పరికరాలు, డాక్యుమెంటరీ ఆధారాలు లభ్యమైనట్లు తెలిపారు. 2014-15 నుంచి 2024-25 ఆర్థిక సంవత్సరాల వరకు ఉన్న విశ్వవిద్యాలయ ఆదాయ పన్ను రిటర్నులలో ఫీజుల రూపంలో వచ్చిన ఆదాయాన్ని స్వచ్ఛంద విరాళంగా చూపిస్తున్నట్లు గుర్తించారు. అక్రమంగా సంపాదిస్తున్న ఈ నిధులను ఎక్కడికి మళ్లిస్తున్నారనే విషయంపై దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఇటీవల ఫరీదాబాద్‌లో ఉగ్ర మాడ్యూల్‌ను అధికారులు ఛేధించిన సంగతి తెలిసిందే. మాడ్యూల్‌లోని వ్యక్తులకు ఈ యూనివర్సిటీతో సంబంధాలు ఉన్నట్లు బయటపడింది. దీంతో దీని పేరు ప్రముఖంగా వినిపిస్తుంది. మాడ్యూల్‌తో సంబంధాలు బయటపడిన తర్వాత ఇండియన్ యూనివర్సిటీల సంఘం అల్-ఫలా విశ్వవిద్యాలయం సభ్యత్వాన్ని రద్దు చేసింది. ఈక్రమంలో ఢిల్లీ పోలీసులు యూనివర్సిటీలపై రెండు వేర్వేరు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు.

# ప్రభుత్వ భూమిని 'భూ బకాసురుల' పరం చేస్తారా?

**- జన్నారంలో 5.08 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాబీ అంబేద్కర్ భవనానికి తాళం పడిన దారి.**
**- రోడ్డెక్కిన దళిత సంఘాలు: "ఇది ప్రభుత్వ ఆస్తుల దోపిడీ" - ఎమ్మార్వోకు వార్నింగ్!**
**- కలెక్టర్ ఆదేశాలు లేఖలకే పరిమితమా? తక్షణమే సరిహద్దులు నిర్ధారించి, ఆక్రమణలను కూల్చాలి.**
**- తెలంగాణ పత్రిక ప్రతినిధి జితేందర్ నవంబర్ 19:**




మంచిర్యాల జిల్లా, జన్నారం మండలంలో ప్రభుత్వ ఆస్తుల దోపిడీకి అడ్డుకట్ట పడటం లేదు. మండల కేంద్రంలోని అత్యంత విలువైన సర్వే నంబర్ 374లో ఉన్న 5 ఎకరాల 8 గుంటల ప్రభుత్వ భూమిని అక్రమార్కులు యథేచ్ఛగా కబ్జా చేసి, తమ ప్రైవేటు ఆస్తిగా మార్చుకోవడాన్ని స్థానిక ప్రజలు, దళిత మరియు ప్రజా సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు.

**అంబేద్కర్ భవనం ముంగిట కబ్జా కోట గోడలు!**

కబ్జాదారుల అరాచకానికి పరాకాష్ఠగా, ఈ ఆక్రమణల వలన మండలంలోని అంబేద్కర్ భవనానికి వెళ్లే ఏకైక దారి పూర్తిగా మూతపడింది. ఈ సామాజిక భవనానికి దారి లేకపోవడంతో, దళితులు మరియు ఇతర సామాజిక వర్గాలు తమ కార్యక్రమాలు, సమావేశాలు నిర్వహించుకోలేని పరిస్థితి నెలకొంది. భవనాన్ని నిర్మించిన ఉద్దేశం దెబ్బతింటోందని, అంబేద్కర్ ఆశయాలకు ఇది విఘాతమని నాయకులు మండిపడ్డారు. "మా అంబేద్కర్ భవనానికి వెళ్లే దారిని మూసేసి, మా హక్కులను కాలరాస్తున్నారు. ఇది కేవలం భూమి కబ్జా కాదు, సామాజిక న్యాయంపై జరుగుతున్న దాడి. ఈ భూ బకాసురులకు అధికారులు వత్తాసు పలుకుతున్నారనే అనుమానం కలుగుతోంది," అని నిరసనలో పాల్గొన్న యువ నాయకుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డెక్కిన ప్రజలు: కలెక్టర్ హామీ ఏమైంది? ఈ భూ కబ్జాపై జన్నారం మండల ప్రజలు, దళిత సంఘాల నాయకులు గతంలోనే జిల్లా కలెక్టర్‌కు విన్నవించారు. కలెక్టర్ సైతం సమస్య తీవ్రతను గుర్తించి, తక్షణమే సర్వే చేయించి చర్యలు తీసుకోవాలని జన్నారం ఎం.ఆర్.ఓ. రాజ మనోహర్ రెడ్డిని ఆదేశించినట్లు తెలిసింది.అయినా కూడా క్షేత్రస్థాయిలో చర్యలు మొదలు కాకపోవడంతో, కలెక్టర్ ఆదేశాలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయా అనే అనుమానం వ్యక్తం చేస్తూ, ప్రజలు నేరుగా ఎం.ఆర్.ఓ. కార్యాలయానికి చేరుకున్నారు. దళిత సంఘాలు మరియు తదితర ప్రజా సంఘాల నాయకులు ఎం.ఆర్.ఓ. రాజ మనోహర్ రెడ్డికి మరోసారి తీవ్రమైన వినతిపత్రం అందజేశారు. కబ్జాదారులపై యుద్ధం: డిమాండ్స్ ఇవే! వినతిపత్రం సందర్భంగా నాయకులు, కబ్జాదారులపై ఉక్కుపాదం మోపాలని డిమాండ్ చేశారు. వారి ప్రధాన డిమాండ్లు: డేట్ ఫిక్స్ చేయాలి: వెంటనే సర్వే నంబర్ 374 భూమిని సర్వే చేసేందుకు ఒక తేదీని ప్రకటించి, ప్రభుత్వ భూమి సరిహద్దులను శాశ్వతంగా గుర్తించాలి. బుల్డోజర్లు దించాలి: ప్రభుత్వ భూమిలో జరిగిన ఆక్రమణలను, అక్రమ నిర్మాణాలను తక్షణమే కూల్చివేయాలి. పాత పాపాలు కడగాలి: కబ్జాదారులకు సహకరించిన లేదా ఈ అక్రమాలను పట్టించుకోని అధికారులపై కూడా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి. చట్టపరమైన యుద్ధం: ప్రభుత్వ ఆస్తుల చట్టం కింద కబ్జాదారులపై నాన్-బెయిలబుల్ క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. వినతిపత్రం స్వీకరించిన ఎం.ఆర్.ఓ. రాజ మనోహర్ రెడ్డి, కలెక్టర్ ఆదేశాల అమలుకు కట్టుబడి ఉన్నామని, త్వరలోనే సర్వే బృందాన్ని ఏర్పాటు చేసి కబ్జాదారులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని నాయకులకు హామీ ఇచ్చారు. అయితే, అధికారులు ఇచ్చే ఈ హామీలు ఎన్ని రోజుల్లో అమలు అవుతాయో వేచి చూడాలి.

# హనుమకొండలో భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి

**తెలంగాణపత్రికహనుమకొండజిల్లా స్టాఫ్‌రిపోర్టర్ నవంబర్ 19**




భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ గారి జయంతి సందర్భంగా హనుమకొండలోని డిసిసి భవన్ లో వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లు ఘటించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి వర్ధన్నపేట నియోజకవర్గం శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు శాసనమండలి సభ్యులు బస్వరాజు సారయ్య వరంగల్ జిల్లా డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరా గాంధీ భారత రాజకీయాల్లో ధైర్యానికి ప్రతీక. దేశ ప్రయోజనం కోసం కఠినమైన నిర్ణయాలు తీసుకున్న నాయకురాలు. సాధారణ ప్రజల జీవితం మెరుగుపడాలి అనే సంకల్పంతో పనిచేసిన ప్రధాని. దేశాన్ని ఒక దిశలో నడిపించడానికి అవసరమైన నిబద్ధత, స్పష్టత, క్రమశిక్షణ ఆమె దగ్గర ఉండేవి. ఇందిరా గాంధీ చూపిన ధైర్యం, నిర్ణయ సామర్థ్యం మనకు మార్గదర్శకం. ఈ రోజు ఆమెకు ప్రజల తరఫున ఘన నివాళులు అర్పిస్తున్నాను. ఎన్నో నూతన సంస్కరణలు తీసుకు వచ్చి దేశ అభ్యున్నతికి దోహదపడిన ఉక్కు మహిళా అని కొనియాడారు. గాంధీ కంటే గాడ్సే గొప్పవాడని మతాలను రెచ్చగొడుతూ బీజేపీ ప్రభుత్వం ప్రజలకు విభజిస్తున్నారని విమర్శించారు. మతాల పేరుతో బీజేపీ ప్రాంతీయత పేరుతో BRS ప్రజలను తప్పు దారి పట్టిస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, E V శ్రీనివాస్ రావు, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ మరియు కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# మందముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ఇందిరగాంధీ జయంతి వేడుకలు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 19 తెలంగాణ పత్రిక**



ఉప్పల్ లో స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరగాంధీ జయంతి నవంబర్ 19 తెలంగాణ పత్రికవేడుకలు ఘనంగా జరిగాయి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఉప్పల్ సర్వే ఆఫ్ ఇండియా ఇందిర గాంధీ విగ్రహం వద్ద జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం లో ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ఎం డి తోఫిక్ కంది ఆగి రెడ్డి బొపన్నపల్లి సుధాకర్ రెడ్డి చెన్ రెడ్డి రఘపతి రెడ్డి ,బిక్కుమల్ల అంజయ్య గుప్తాకృష్ణ రెడ్డి బజారు జగన్నాథ్ గౌడ్ లింగంపల్లి రామకృష్ణ లూకాస్ జలీల్ పాషా చిల్కానగర్ ఉప్పల్ రామంతాపూర్ హబ్సిగూడ నాచారం డివిజన్ అధ్యక్షులు మొల్కపల్లి రాజేష్ ముదిరాజ్ , ఎండీ రిఫిక్,బాకారం లక్ష్మణ్, శ్రీకాంత్ గౌడ్ ,విజయ్ కుమార్ జలీల్ పాష,గణేష్ నాయక్ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు అమరేశ్వరి కంది శ్రవణ్ రెడ్డి,గరిక సుధాకర్ వల్లపు శ్రీకాంత్ యాదవ్ ఖాజా భాయ్ ప్యాట మురళి ముదిరాజ్,బొట్టు రాజేష్,పాశికంటి నాగరాజు,బొక్క సురేష్ ,సుంకు శేఖర్ రెడ్డి,సంధ్య రాణి,మంచాల రఘు,అలుగుల అనీల్ కుమార్,జనగాం రామకృష్ణ,వెంకటేష్ సేటు,జిత్తు, ఢిల్లీ చంద్ర శేఖర్ రెడ్డి,భాస్కర్ రెడ్డి,పకీర్, బోడిగే మల్లేష్,అన్వార్ పాషా,అఫ్జాల్ భాయ్, అఫ్రోజ్,రాజన్న,రాజి రెడ్డి, నాగేశ్వర్ రావు, సుధాకర్, ముత్యాల బాబు, మిట్టు, నాగమల్లయ్య, కాశీం, అంబికా, సంధ్యా రాణి,గాయత్రి, శోభ, సత్తన్న,భాస్కర్,షాగా శ్రీధర్, కాశమల్ల శంకర్, అశోక్, చింటూ. ప్రశాంత్ రెడ్డి,వాసు నాయక్, చింతకింది శ్రీనివాస్, సురేష్ యాదవ్,ఎంబి రాఘవేంద్ర ప్రసాద్ అజీజుద్దీన్ సాయికుమార్ బాబురావు సాయికిరణ్, నందన్ రాజ్, మహేందర్, శంకర్ ,అస్లం, తూర్పాటి జంగయ్య జగదీష్ శ్రవణ్ కుమార్ టైల శ్రీను బాలాజీ రాము గౌడ్ పల్లె రమేష్ రామ గౌడ్ శేఖర్ పిట్టల సాయిలు అమరేశ్వరి గీత విజయ శోభ బండారి జజ్యోతి గారు,సాయిలు, రాముగౌడ్, సురేందర్,శేఖర్, తుంగ తిరుపతి, సంతోష్ రెడ్డి, క్రాంతి కిషోర్ రావేందర్ రెడ్డి, ఖాయం భాయ్, మహేష్ యాదవ్, రాఘవేంద్ర ప్రసాద్, ఎం డి జావీద్, సాయి, లక్ష్మి నారాయణ, వి. మహేష్ యాదవ్ ,క్రాంతి, చందు నాయక్, షరఫుద్దీన్ మోహమ్మద్, ఆజీమ్, మోహమ్మద్ యూసుఫ్, నర్సింగ్ రావు,,చలక నరేష్, మధుసూదన్ చారి, బాలరాజు, వెంకట్ రెడ్డి, అనిత, సోమ్ బాలమణి, రేణుక,సుశీలమ్మ, అశ్విని, నాని చిన్ని, భారత్అమ్మ, లీలావతి డివిజన్ యూత్, కాంగ్రెస్ , ఎన్ఎస్ యుఐ, మహిళా కాంగ్రెస్, ఎస్.సి.సెల్ , బి.సి.సెల్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులనుపంపిణీ చేసిననాయిని

**తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 19**



కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాకనే ప్రజలకు సంక్షేమ పథకాలు వేగవంతంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో అర్హులైన లబ్ధిదారులకు రూ.31 లక్ష విలువగల షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులను బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ స్థానిక కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనపూర్ నియోజక వర్గం. సత్తిగారి రామవ్వ కుటుంబానికి సద్దాం అన్న భరోసా.

**తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 19**



సేవే లక్ష్యం సేవే మార్గం అందరికి ఆపద్బాంధవుడు వేలేరు మాజీ ఉపసర్పంచ్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సద్దాంహుస్సేన్. వేలేరు మండల కేంద్రంలోని 13వ వార్డుకు చెందిన సత్తిగారి రామవ్వ ఇటీవల మరణించగా ఆ యొక్క నిరుపేద కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేసి ఈ రోజు 50Kgల రైస్ బ్యాగ్లు అందజేసి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన వేలేరు మాజీ ఉపసర్పంచ్ సద్దాంహుస్సేన్ వారితోపాటు. ఈ పరామర్శలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అక్కల శంకర్, జోగు మల్లయ్య, కాంగ్రెస్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అక్కల ప్రశాంత్, మైనార్టీ సెల్ యూత్ అధ్యక్షుడు ఆరిఫ్, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు కుర్సపెల్లి అజయ్, రఫీ,శివ, ప్రసాద్, నవీన్, ప్రశాంత్,సలీం మాలిక్, మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయకేతనం ఖాయం

**-రైకోడు మండల్ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొల్లూర్ శంకర్**

**తెలంగాణ దిన పత్రిక రైకోడు మండల్ :నవంబర్ 19న్యూస్ :**



రానున్న స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ప్రతి పల్లెలో విజయకేతనం ఎగురవేయడం ఖాయం. ఎందుకంటే గతంలో కెసిఆర్ పాలనలో రాష్ట్రాన్ని అభివృద్ధి పాలనలో నడిపించడం. టిఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాలే ఇందుకు కారణం ప్రజలు ఎక్కడ చూసినా మళ్లీ బిఆర్ఎస్ రావాలని కోరుకుంటుంది.ప్రజల సంక్షేమం కోరే పార్టీ టిఆర్ఎస్ పార్టీ అని టిఆర్ఎస్ లీడర్ కొల్లూర్ శంకర్ గారు తెలంగాణ పత్రిక ద్వారా ప్రజలకు తెలపడం జరిగింది.

# ప్రముఖ సంఘ సేవకులు యువజన అవార్డు గ్రహీత వలస సుభాష్ చంద్రబోస్ కు ఘనంగా సన్మానం.

**-సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ విజయ్ కుమార్**

**హుస్నాబాద్. తెలంగాణ పత్రిక.19**




సిద్దిపేట జిల్లా కేంద్రంలో విపంచి కళ నిలయం లో జిల్లా యువజన మరియు క్రీడా శాఖ ఆధ్వర్యంలో జిల్లా దినోత్సవాలు 2025-26 ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ విజయ కుమార్ హాజరైనారు యువతను విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడారు సమావేశానికి హాజరైన ప్రముఖ సంఘ సేవకులు యువజన అవార్డు గ్రహీత వలస సుభాష్ చంద్రబోస్ గారు గత రెండు దశాబ్దాలుగా యువజన సంఘాలు కార్యక్రమాలు బాలల హక్కుల కోసం నిరంతరంగా పనిచేస్తున్న సందర్భంగా సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ విజయ్ కుమార్ గారు శాలువాతో సన్మానం చేసి మెమెంటోను బహుకరించారు ఈ సందర్భంగా ప్రముఖ సంఘ సేవకులు యువజన అవార్డు వలస సుభాష్ చంద్రబోస్ గారు మాట్లాడుతూ నేటి యువత సమాజ శ్రేయస్ కోసం పనిచేయాలని పేర్కొన్నారు నేను బాలల హక్కుల కోసం యువజన కార్యక్రమాలు గత 20 సంవత్సరాలుగా సమాజానికి ఎంతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు కాబట్టి నాకు ఈ రోజు సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ విజయ్ కుమార్ గారితో సన్మానం చేయడం ఎంతో ఆనంద దాయకం మరియు మరువరాని రోజుగా గుర్తుండిపోతుందని ఆయన తెలిపారు దేశం నాకేమిచ్చిందనే కాకుండా దేశానికి నేనేం చేయాలనే తపన యువతలో ఉండాలని ఆయన పేర్కొన్నారు సామాజిక సేవా రంగానికి యువత సమయాన్ని ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు సిపి విజయ్ కుమార్ గారి చేతుల మీదుగా సన్మానం కావడం నాకు ఎంతో ఆనందదాయకంగా ఉందని ఆయన అన్నారు రానున్న రోజుల్లో సామాజికహిత కార్యక్రమాలు ఎన్నో చేపట్టబోతామని ఆయన పేర్కొన్నారు నాకు ఈ సన్మానం చేసిన సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ విజయ్ కుమార్ గారికి జిల్లా యువజన మరియు క్రీడా జిల్లా అధికారి జంగపల్లి వెంకట నరసయ్య గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం ఇందూరు యువత స్వచ్ఛంద సంస్థ - నుడా చైర్మన్ కేశ వేణు

**విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, నవంబర్ 19, తెలంగాణ పత్రిక**





మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు అని నుడా చైర్మన్ కేశ వేణు అభినందించారు.. ఎందరికో స్ఫూర్తి అని ప్రశంసించారు.. ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ 14వ వార్షికోత్సవ వేడుకలను నిజామాబాద్ రాజీవ్ గాంధీ ఆడిటోరియం లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నుడా చైర్మన్ కేశవేణు యూవి ఫౌండేషన్ ఫౌండర్ సృజన్, గైని గంగారాం, సుజాత సుర్యరాజ్, లక్కంపల్లి సంజీవరావు వాల బాలకిషన్ పాల్గోని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.. అనంతరం నుడా చైర్మన్ కేశవేణు మాట్లాడుతూ నిరంతర నిర్విరామ నిస్వార్థ నిష్కలంక సేవలతో సమాజాన్ని జాగృతం చేస్తున్న ఇందూరు యువత వ్యవస్థాపక అధ్యక్షులు సాయిబాబు సారథ్యంలోని సంస్థ సేవలు నిరూపమానమని అన్నారు.. అలాగే ఇందూరు యువత మెదలైన సందర్భంలో మొదటి కార్యక్రమంలో పాల్గొన్న సందర్భ ప్రస్థానాన్ని దగ్గర నుంచి చూసానని అప్పటినుండి ఇప్పటిదాకా నిరంతరంగా నిరుపమానంగా సాగుతున్న ఇందూరు యువత సేవలు అనన్యం అసామాన్యం అని 14 సంవత్సరాలుగా నిత్యం ఆకలి గున్న కడుపులకి అన్నాన్ని అందిస్తూ ఆకలిని తీర్చడం అనితర సాధ్యమన్నారు.. ఈ కార్యక్రమంలో ఆత్మీయ అతిథిగా విచ్చేసిన తెలంగాణ ఉద్యమకారులు గైని గంగారం మాట్లాడుతూ ఇందూరు యువత సేవా ప్రస్థానంలో 14 ఏండ్లుగా తాను భాగస్వామినై ఉండటం ఆనందంగా ఉందన్నారు విరి సేవలు ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. అలాగే యూవి ఫౌండేషన్ ఫౌండర్ సృజన్ మాట్లాడుతూ ఇందూరు యువత చేసే సేవల్లో అనాధ శవాలకు అంతిమ సంస్కారాలు చేయడం సాయి యొక్క హృదయ సంస్కారానికి గొప్ప గుర్తింపు అన్నారు ఎవరు పట్టించుకోకుండా దీనావస్థలో ఎక్కడో పడి ఉండి సమాజం చీదరించుకుంటున్నటువంటి అభాగ్యులు ఎవరికి తెలియకుండా మరణించినప్పుడు వారి శవాలని దూరం నుంచి కూడా చూడ్డానికి ఇష్టపడని సమాజం అలాంటి సందర్భాలలో అనాధ శవాలకి అంతమ సంస్కారాలు నిర్వహించడం అనన్య సామాన్యమన్నారు. అంతే కాకుండా చనిపోయిన వారందరినీ గుర్తు చేసుకుంటూ కాశీలో వారికి పిండ ప్రదానం చేయడం వారికి తలనీలాలు సమర్పించుకోవడం ఒక కొడుకు తన బాధ్యతను సాయిబాబు అతని మిత్రులు చేయడం అనేది ఎవరికి సాధ్యం కానీ సేవలని అన్నారు ఇలాంటి కార్యక్రమాలకి తనవంతు సహకారం అందిస్తానన్నారు.. ఈ సందర్భంగా ఇందూరు యువత వ్యవస్థాపక అధ్యక్షుడు ముద్దుకూరి సాయిబాబు మాట్లాడుతూ తాను చనిపోయేంతవరకు ఈ కథ సేవలను ఇలాగే ఇంకా ఉధృతంగా కొనసాగిస్తానన్నారు ఒకవేళ తాను ఈ సేవా మార్గంలో ఎప్పుడైనా మరణిస్తే తనమీద జాతీయ జెండాను కప్పాలని ఉద్వేగ్నంగా కోరారు. దీనికి రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారంతా అందరూ లేచి నిలబడి సైన్యాభినందించారు ఆయన మాట్లాడుతున్నంతసేపు ప్రతి ఒక్కరు కన్నీరు కార్చారు.. ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ అలాగే లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సంస్కృతి ద్వారా సేవా కార్యక్రమాలు కోనసాగించేలా జి.ఆర్ సుజాత సుర్యరాజ్ ఆర్థిక సహకారం అందచేసారు. వివిధ పాఠశాలలైన విశ్వవికాస్ హైస్కూల్, కిట్స్ ఫ్యూచర్ స్కూల్, హోలిమేరిదహైస్కూల్ , శ్రీ నటరాజ కళాక్షేత్రం విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.. ఈ కార్యక్రమంలో ఇందూరు యువత ప్రతినిధులు మద్ది గంగాధర్, చందా జగన్ మోహన్,దర్శనం రాజు,డా.కాసర్ల నరేష్ రావ్, రాజేష్ శర్మ, సూజాత రెడ్డి, పుష్పవతి, బోడ హన్మండ్లు, రాజు, శ్రీలత మరియు ఎస్.ఎస్.ఆర్ జూనియర్ కాలేజ్, యూ.వి కాలేజ్ ఆఫ్ హొటల్ మేనేజ్మెంట్, సత్య వొకేషనల్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు అధ్యాపకులు తదితరులు పాల్గోన్నారు...

## ఎస్ ఐ ఉదయ్ కుమార్ ని సన్మానించిన బి ఆర్ ఎస్ నాయకులు



వెల్గటూర్ నవంబర్ 19(తెలంగాణ పత్రిక)

వెల్గటూర్ మండల పోలీస్ స్టేషన్ ఎస్ ఐ ఉదయ్ కుమార్ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వెల్గటూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుని ఆధ్వర్యంలో,మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, అందరూ పాల్గొని ఎస్ఐ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో చల్లూరి రామచందర్ గౌడ్,జూపాక కుమార్, పత్తిపాక వెంకటేష్, మూగల సత్యం,రంగు తిరుపతి గౌడ్,గాగిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి,గంగుల నగేష్, ధ్యావన పెల్లి ఎల్లయ్య, కారుకూరి సత్తయ్య, పోడేటి రవి, గాజుల బానేష్, బందెల నరసయ్య, మెరుగు అశోక్, కుసనపెల్లి రవి, సంకోజు తిరుమలాచారి, దేవన పెల్లి సుధాకర్, మెతుకు స్వామి,భోగ రాజయ్య, అలుగునూరు సతీష్, నస్పూరి నరసింహ చారి, అల్లం శంకరయ్య, ముద్దసాని చంద్రయ్య, బత్తిని భరత్, గుమ్ముల అజిత్, అల్ల వెంకటేష్, మెరుగు కొమురయ్య, మోత్కూరు శేఖర్, సిత్తారి రాజయ్య,తాళ్ల పెల్లి లక్ష్మణ్, మల్లయ్య, రంగు భూమయ్య,తదితరులు పాల్గొన్నారు.

## సి ఎం సహాయ నిధి ని అందజేసిన ఎమ్మెల్యే మాణిక్ రావు

జహీరాబాద్ ప్రతినిధి నవంబర్ 19(తెలంగాణ పత్రిక)



ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ ఎంఎన్జె ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఝరసంఘం మండలం జీర్లపల్లి గ్రామానికి చెందిన కిష్టాపురం సత్యమ్మ అత్యవసర చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 3,00,000/-(మూడు లక్షల రూపాయల) సి ఎం సహాయ నిధి మంజూరు చేయించి వారి కుటుంబ సభ్యులకు అందజేసిన జహీరాబాద్ శాసన సభ్యులు కొనింటి మాణిక్ రావ్ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బి వెంకట్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారికి మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం గారికి నాయకులకు లబ్ధిదారులి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు

## కోహీర్ నుండి పైడిగుమ్మల్ కు రోడ్డు వేయండి... ఆటో డ్రైవర్లు ఆవేదన

జహీరాబాద్ ప్రతినిధి నవంబర్ 19(తెలంగాణ పత్రిక )



జహీరాబాద్ నియోజకవర్గం కోహీర్ నుండి పైడిగుమ్మల్ కు వెళ్లే రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారిపోయింది కోహీర్ నుండి పైడిగుమ్మల్ కు రెండు కిలోమీటర్లు మాత్రమే కానీ ఆ రోడ్డులో ప్రయాణం చేయడానికి కనీసం ముప్పై నిముషాలు పడుతుంది మరి ముఖ్యంగ ఆటో డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఆటో డ్రైవర్లు అంత బుధవారం నాడు ఆటో బందుకు పిలుపు నిచ్చారు రోడ్డు పై దర్న నిర్వహించరు ఆ గ్రామ మాజీ ఏం పి టి సి బి జ్ఞానారత్నం కల్పించుకొని. కోహీర్ నుండి పైడిగుమ్మల్ కు రోడ్డు గత సంవత్సరం ప్రభుత్వం సుమారు ఒక కోటి ఇరవై లక్షలు మంజురు చేసిందన్నారు అందుకు టెండర్లు వేయడం జరిగింది అన్నారు కానీ కంటాక్టర్లు ముందుకు రావడం లేదన్నారు త్వరలో నే కంటాక్టర్ లతో మాట్లాడి సమస్య తీరుస్తాం అన్నారు అప్పటి వరకు తాత్కాలికంగా రోడ్డు చేయిస్తాం అన్నారు దాంతో ఆటో డ్రైవర్లు అతనికి కృతజ్ఞతలు తెలియజేసారు

## ప్రభుత్వం నష్టపోయిన పత్తి రైతులను వెంటనే ఆదుకోవాలి

-రైకోడ్ మండల్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు. చేవెళ్ల విట్టల్

తెలంగాణ దినపత్రిక రైకోడ్ మండల్:నవంబర్ 19న్యూస్ రీపోటర్.దత్తు :



రైకోడ్ మండల్ లోని అనేక గ్రామాలు పత్తి పంటను ఎక్కువ మొత్తంలో పండించడం జరిగింది. అకాల వర్షాల కారణంగా పత్తి పంట దిగుబడి తగ్గి. రైతులు ఎక్కువ మొత్తంలో నష్టపోయారు. కావున వెంటనే ప్రభుత్వం పత్తి పంట రైతులను ఆదుకోవాలని రైకోడ్ మండల్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చేవెళ్ల విట్టల్ తెలంగాణ పత్రిక ద్వారా ప్రభుత్వంకు తెలియపరచడం జరిగింది

## మృతుడు హెూంగార్డు సతీష్ కుటుంబానికి బియ్యం అందజేత

-మేజర్ గూడూరు మాజీ సర్పంచ్ నునావత్ రమేష్ నాయక్

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- నవంబర్ 19. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):



మహబూబాబాద్ జిల్లా, గూడూరు గ్రామపంచాయతీ శివాలయం వీధికి చెందిన, హెూంగార్డు రాజపేట సతీష్ కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, సానుభూతిని తెలియజేసిన గూడూరు మాజీ ఎంపీపీ, సర్పంచ్ నూనావత్ రమేష్ నాయక్. తదానంతరం వారి కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. వారి కుటుంబానికి అన్నివేళ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వారితోపాటు వెంగంపేట మాజీ సర్పంచ్ మండల నాయకులు కట్ల విష్ణు, మాజీ వార్డు సభ్యులు హెచ్ శివ, గోపగాని యాదగిరి. మాజీ సిటి యూత్ ప్రెసిడెంట్ మండల మల్లేష్, నూకల శీను, నూనావత్ శ్రీకాంత్, పీరియ, మంగ్య, యుగంధర్, రమేష్, బత్తిని శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

వేములవాడ, నవంబర్, 19, తెలంగాణ పత్రిక.

వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉక్కు మహిళ స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి వేడుకలు వేములవాడ పట్టణం మహంకాళి గుడి దగ్గర ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారత నారీ శక్తిని చాటి చెప్పిన గొప్ప నాయకత్వం విప్లవాత్మక నిర్ణయాలతో దేశాన్ని నడిపిన ధీరత్వం ఇందిరా గాంధీ అని వారన్నారు. సంక్షోభాలను సవాళ్లగా స్వీకరించి గెలిచిన సంకల్పం దేశ ప్రగతి పేదల అభ్యున్నతి చెరగని సంతకం భారత తొలి మహిళా ప్రధాని భారతరత్న స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషదాయకం ని వారన్నారు... పేదరిక నిర్మూలన చేసి పేదవారు ఉండదని ఉద్దేశంతో ప్రతి ఒక్కరికి గూడు, గూడు ఉండాలని చేసినటువంటి గొప్ప వ్యక్తులు ఇందిరా గాంధీ వారన్నారు. బ్యాంకులను జాతీయకరణ చేసి ధనికులే బ్యాంకులో దాచుకోవడం కాకుండా ప్రతి ఒక్కరూ బ్యాంకులో దాచుకునే విధంగా చేసినటువంటి గొప్ప వ్యక్తురాలు ఇందిరాగాంధీని వారన్నారు. ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఉన్నప్పుడు అప్పుడు ఇందిరమ్మ ఇండ్లే



ఈనాడు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఈనాడు ఇందిర మైండ్లే ప్రతి ఒక్క పేదల కళ్ళల్లో ఆనందం చూడాలని ఉద్దేశంతో ప్రతి ఒక్కరికి ఇండ్లు ఇస్తున్నటువంటి ఘనత కాంగ్రెస్ పార్టీదని వారన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ పేదల సంక్షేమాన్ని కోరుకున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఇందిరమ్మ రాజ్యమని వారు అన్నారు.. రాజీవ్ గాంధీ ఇందిరా గాంధీ సోనియా గాంధీ రాహుల్ గాంధీ ఎప్పుడూ ప్రజల పక్షాన ఉండి ప్రజల కోసం పరితపించ కుటుంబ గాంధీ కుటుంబమని వారు గుర్తు చేశారు. కాబట్టి ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలి కాంగ్రెస్ పార్టీ తోనే ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని వారన్నారు కాబట్టి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని



వారు కోరారు.. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ రో%శీ%డి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి నాయకులు బింగి మహేష్, కూరగాయల కొమరయ్య, చిలుక రమేష్, పులి రాంబాబు, ఇప్పపుల అజయ్, తోట రాజు, ముప్పిడి శ్రీధర్, ముంజ ఉమేందర్, వస్తాది కృష్ణ, సాబీర్, కోయల్ కార్ మస్తాన్, కోలకాని రాజు, నాగుల రాము, నాగుల విష్ణు, అబ్దుల్ రజాక్, సాయిని అంజయ్య, కట్కూరి శ్రీనివాస్, అంబాటి చందు, న్యాత నవీన్, బోందిల మహేష్, ఇర్ఫాన్, షహీద్, మరిపెల్లి రాజు, వలి, మైలారం రాము, రమేష్, పోకల అశోక్, తదితరులు ఉన్నారు

## నిన్నటి తరం కష్టాలే: వాగు దాటని గడ్డం గూడెం తలరాత!

-అంబులెన్స్ మొరాయిస్తే ఆ గర్భిణీ పరిస్థితి ఏంటి? బ్రిడ్జి లేక అగ్నిపరీక్ష

తెలంగాణ పత్రిక ప్రతినిధి జితేందర్ నవంబర్ 19:

అభివృద్ధి ఫలాలు అందని ఆఖరి గ్రామం! మంచిర్యాల జిల్లా, జన్నారం మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న గడ్డం గూడెం గ్రామం... మౌలిక వసతుల కోసం ఇప్పటికీ మొరపెట్టుకుంటోంది. ఈ గ్రామం చుట్టూ ఉన్న దట్టమైన అడవి కంటే, గ్రామాన్ని మిగతా ప్రపంచం నుంచి వేరుచేస్తున్న ఉప్పొంగే వాగు భయమే ఇక్కడి ఆదివాసి గిరిజనులకు పెద్ద సమస్యగా మారింది.గిరిజన సంఘం నేత ఎస్కే అబ్దుల్లా, వ్యవసాయ కార్మిక సంఘం నేత కనికరపు అశోక్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు తమ నిస్సహాయతను వ్యక్తం చేశారు. “వర్షాకాలం వచ్చిందంటే, మాకు లోకం కోల్పోయినట్టే,” అని ఓ వృద్ధురాలు కన్నీళ్లు పెట్టుకున్నారు.

**జీవితం-మరణం మధ్య వాగు అడ్డంకి:**

గడ్డం గూడెం ప్రజలు ఎదుర్కొంటున్న అత్యంత కీలకాంశం - వాగుపై వంతెన లేకపోవడం. మండల కేంద్రానికి వెళ్లాలంటే మధ్యలో ఉన్న ఈ వాగును దాటాలి. అత్యవసరంగా ఆసుపత్రికి వెళ్లాల్సిన గర్భిణీ స్త్రీలకు, తీవ్ర అనారోగ్యంతో ఉన్న వృద్ధులకు వర్షం పడితే అంబులెన్స్ ఎక్కడ మొరాయిస్తుంది. వంతెన లేని కారణంగా, మా చిన్నారులు పాఠశాలకు వెళ్లడానికి పడుతున్న కష్టాలకు, వారు విద్యను కోల్పోవడానికి ఎవరు బాధ్యులు? వర్షాలు కురిసిన ప్రతిసారీ ఈ గ్రామం ‘ద్వీపం’లా మారిపోతుందని, ఒక్కోసారి ఆహారం, మందులు కూడా అందుబాటులోకి రావడం కష్టమని గ్రామ ప్రజలు వాపోతున్నారు.

**బొట్టు నీటి కోసం బోరు యాత్ర:**

వాగు సమస్య ఒకటైతే, ఈ గ్రామాన్ని పట్టి పీడిస్తున్న మరో సమస్య - తాగునీటి సౌకర్యం లేకపోవడం. శుభ్రమైన నీరు దొరక్కపోవడంతో గిరిజన కుటుంబాలు నీటి కోసం రోజువారీ బోరు యాత్ర చేయాల్సి వస్తోంది."మేము బతుకుతున్నది 21వ శతాబ్దంలోనా? లేక దశాబ్దాల వెనకబడిన కాలంలోనా?" అని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.




**ప్రభుత్వానికి గిరిజనుల ఆఖరి విజ్ఞప్తి:**

గ్రామ ప్రజల తరుపున ఎస్కే అబ్దుల్లా, కనికరపు అశోక్ గట్టిగా డిమాండ్ చేశారు. “ఇక్కడి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలంటే, తక్షణమే వాగుపై ప్రామాణికమైన బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలి. అలాగే, తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం కోసం గ్రామంలో తగినన్ని బోర్ వెల్స్ వేయించి, నీటిని అందించాలి” అని ప్రభుత్వాన్ని వారు అభ్యర్థించారు. అధికారులు ఇకనైనా ఆలస్యం చేయకుండా, అభివృద్ధి ఫలాలు అందక ఆగిపోయిన ఈ గడ్డం గూడెం తలరాతను మార్చాలని ఇక్కడి ప్రజలు ఎదురుచూస్తున్నారు.

## నల్లగొండ శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానం సీల్ టెండర్-బహిరంగ వేలం ప్రకటన

కొడిమ్యాల నవంబర్ 19.తెలంగాణ పత్రిక.

జగిత్యాల జిల్లాకొడిమ్యాల మండలం, నల్లగొండ గ్రామంలోని శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి దేవస్థాన ఆవరణలో సీల్ టెండర్ బహిరంగ వేలం ద్వారా పాటలు స్వీకరించబడును. ఈ సందర్భంగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా క్రింది విధంగా టెండర్లు,వేలాలు నిర్వహించబడును.వేలం వివరాలు & డిపాజిట్ సొమ్ము.(1).పట్టినామాలు,కోరమసాల అమ్ముకునే వేలం-డిపాజిట్: రూ. 1,00,000/-(2.)కొబ్బరి ముక్కలు ప్రోరు చేసుకునే (ప్రసాదం) వేలం-కాలపరిమితి: 27-01-2026 నుండి 02-02-2026 వరకు పైన తెలిపిన విధంగా డిపాజిట్ చెల్లించి ఆసక్తి గల వారు పాటలో పాల్గొనవచ్చును. టెండర్ ఫారంల విక్రయం.తేది: 26-11-2025 నుండి.ధర:రూ. 200/- టెండర్ ఫారమును పూరించి సీల్ చేసి 27-11-2025 ఉదయం 10:30 గంటల వరకు టెండర్ బాక్సులో వేయవలెను.బహిరంగ వేలం తేదీ.27-11-2025 ఉదయం 11:00 గంటలకు దేవస్థానంలో నిర్వహించబడును.సీల్ టెండర్ బహిరంగ వేలం ద్వారా ఏది ఎక్కువ పాట ఇస్తుందో, అది ప్రవేశపెట్టిన వారికి చేవార్ (కాంట్రాక్ట్ హక్కులు) ఇవ్వబడును.టెండర్ షరతులు పాట ప్రారంభానికి ముందు చదివి వినిపించబడును. ఇతర వివరాల కొరకు సదరు దేవస్థానం కార్యాలయంలో సంప్రదించగలరు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానం,నల్లగొండ గ్రామం,కొడిమ్యాల మండలం, జగిత్యాల



జిల్లా.నోటీసు ప్రతులు పంపబడినవి. దేవాదాయ& ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ నోటీసు బోర్డు.గ్రామ పంచాయితీ, నల్లగొండ నోటీసు బోర్డు. తహశీల్దార్ కార్యాలయం, కొడిమ్యాల మండల అభివృద్ధి కార్యాలయం, కొడిమ్యాల.సబ్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, కొడిమ్యాలుసంబంధిత రోజు బందోబస్తు ఏర్పాటుకు అభ్యర్థించబడినది.

## 28వ తేదీన సూర్యాపేటలో జరిగే బహిరంగ సభకు గోడ పోస్టర్ ఆవిష్కరణ..

హుస్నాబాద్. తెలంగాణ పత్రిక.19



అక్కన్నపేట మండలం జనగాం గ్రామంలో ఈనెల 28వ తేదీ సూర్యాపేట జిల్లా కేంద్రం లో జరిగే బహిరంగ సభకు సంబంధించి గోడ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం చేయడం జరిగింది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లో సంవత్సరాలు గడిచిన గీతా కార్మికులకు తాడిచెట్టు మీద నుండి పడి చనిపోయిన వారికి, వికలాంగులు అయిన వారికి 30 కోట్ల రూపాయలు ఎక్స్గ్రేషియా బకాయిలు ఉన్న ఇప్పటికీ ఒక్క రూపాయి విడుదల చేయలేదు. తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్ల రూపాయలు నిధులు కేటాయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా బెల్టు షాపులను రద్దు చేస్తామని కామారెడ్డి డెకరేషన్ లో సీఎం రేవంత్ రెడ్డి గారు స్వయంగా హామీ ఇవ్వడం జరిగింది. కొత్త పెన్షన్ల జాడ లేదు. పాత పెన్షన్లు 2000 నుండి 4000 చేస్తామని హామీ ఇచ్చారు. సేఫ్టీ మొకులు తు తూ తు మంత్రంగా గీతా కార్మికుల అందించి చేతులు దులుపుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి,బిసి సంక్షేమ శాఖ%జూ% మంత్రి ప్రభాకర్ గౌడ్ గారు మా %జూ%సమస్యలు పట్టించుకోకపోవడం వలనే సూర్యపేట లో గీతన్నల రణభేరి కార్యక్రమం %వీ. ఎ%. రమణ అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో తెలంగాణ కల్లుగీతా కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు, హుస్నాబాద్ పట్టణ ప్రధాన కార్యదర్శి వడ్ల కొండ శ్రీనివాస్, జనగాం గౌడ సంఘం అధ్యక్షులు పూదరి బిక్షపతి, పూదరి పెద్దన్న, పూదరి కనకయ్య, పూదరి రవీందర్, పూదరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా గాంధీ 108వ జయంతి వేడుకలు



కోదాడ : నవంబర్ 19(తెలంగాణ పత్రిక)

ఇందిరా గాంధీ 108 వ జయంతి సందర్భంగా బుధవారం కోదాడ మండలం గణపవరం గ్రామం గ్రంథాలయం సెంటర్ లో గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో తొలి మహిళ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఈ కార్యక్రమంలో కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఇర్ల సీతారామి రెడ్డి, గ్రామ అధ్యక్షులు నాగ ప్రసాద్,గ్రామ ఉపాధ్యక్షులు చినకోటయ్య, పాపిశెట్టి సత్యం, ఇర్ల లక్ష్మారెడ్డి, ఇర్లనారపరెడ్డి, వెంకటేశ్వర్లు, వీరారెడ్డి, బుచ్చాలు, సత్యం, తిరపయ్య, గురవయ్య, ఖదీర్, గోపయ్య, ఆదినారాయణ, తదితరులు పెద్దలు పాల్గొన్నారు.

## సోయా కొనుగోలు కేంద్రాన్ని పున:ప్రారంభించాలి

ముధోల్:19నవంబర్(తెలంగాణ పత్రిక)



సోయా కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వం పున: ప్రారంభించాలని మండల కేంద్రమైన ముధోల్ తహసిల్దార్ శ్రీలతకు రైతులు బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈనెల 16వ తేదీన పీ ఎసిఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వం సోయా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించింది. జనవరి వరకు రైతులకు గ్రామాల వారీగా టోకెన్లను జారీ చేసి లారీల కొరత ద్వారా సోయా కొనుగోళ్ళను నిలిపివేసింది.ముధోల్, విట్టోలి తండా, తరోడ, రాంటెక్, ముద్గల్ , సరస్వతి నగర్ తదితర గ్రామాలకు టోకెన్లను ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వ కేంద్రాలోనే సోయా పంటను విక్రయిస్తే మద్దతు ధర లభిస్తుందని రైతులు ఆశలు పెట్టుకుంటున్నారు. వెంటనే సోయా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ వినతి పత్రం అందజేసిన వారిలో పీఏసీఎస్ డైరెక్టర్ ధర్మపురి సుదర్శన్, మాజీ సర్పంచ్ బోయిడి అనిల్, జంబుల సాయి ప్రసాద్, రైతులు నారాయణ, గంగాధర్,కిష్టయ్య, సాయినాథ్ తోపాటు తదితరులున్నారు

## మత్స్యకారులకు ఉచిత చేప పిల్లల పంపిణీ

వాంకిడి, నవంబర్ 19 (తెలంగాణ పత్రిక):-



వాంకిడి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట బుధవారం ఉదయం 11 గంటలకు మండల మత్స్యకారుల సంఘాలకు ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో జ్యోత్స్న ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండలంలోని 13 గ్రామ పంచాయితీల పరిధిలోని 18 చెరువులకు చేప పిల్లలను అందజేశారు. మొత్తం ఆరు లక్షల డెబ్బై ఎనిమిది వేల బొచ్చు, రహు, బంగారు తీగ జాతులకు చెందిన చేప పిల్లలను జిల్లా మత్స్యశాఖ తరపున సబ్సిడీ మీద ఉచితంగా పంపిణీ చేసినట్లు ఎంపీడీవో తెలిపారు. మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి ఈ చర్య తోడ్పడుతుందని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ క్షేత్ర అధికారి మధుకర్, క్షేత్ర సహాయకులు మల్లేష్, నరేష్, రామరాజు, శేఖర్తో పాటు మత్స్యకారుల సంఘాలు పాల్గొన్నారు.

## ఇందిరా గాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలి

-ఇందిరా భవన్ లో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) నవంబర్ 19



జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆద్వర్యంలో ఇందిరా గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరా గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళు లు అర్పించారు.అనంతరం ఓల్డ్ బస్టాండ్ వరకు కాంగ్రెస్ జెండాలు పట్టుకొని,నినాదాలు చేస్తూ ర్యాలీగా తరలి వెళ్లారు. ఇందిరా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి,నివాళులు అర్పించారు.తన ఇంటినీ ఇందిరా భవన్ గా మార్చి, ఇందిరా గాంధీ ఆశయ సాధన కోసం జీవన్ రెడ్డి నాలుగు దశాబ్దాలుగా కృషి చేస్తున్నారని నాయకులు అన్నారు.ఆహార కొరతను తీర్చేందుకు హరిత విప్లవం తీసుకొచ్చిన ఘనత ఇందిరా గాంధీ కి దక్కిందన్నారు.మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ దేశ స్వతంత్ర్యం కోసం ఎందరో ప్రాణాలు త్యాగం చేస్తే,స్వతంత్ర్యం అనంతరం దేశ సమగ్రత, ఐక్యత కోసం తన ప్రాణాలు త్యాగం చేసిన ఘనత ఇందిరా గాంధీ.చివరి రక్తం బొట్టు వరకు దేశ సమగ్రత కోసం కృషి చేశారు.ప్రతి గ్రామ గ్రామాన భూసేకరణ చేసి,ఇందిరమ్మ గృహ నిర్మాణం చేపట్టి ఇల్లు నిర్మించి ఆత్మ గౌరవం కాపాడారు.దున్నే వాడిదే భూమి అనే నినాదం తో భూములు పంపిణీ చేశారు.నిరుపేదల ముంగిటకు బ్యాంకు సేవలను తీసుకువచ్చేందుకు బ్యాంకులను జాతీయం చేశారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే ప్రతి కార్యక్రమానికి ఇందిరా గాంధీ పథకాలు ఆదర్శం.గత ప్రభుత్వం పాలనలో గృహ నిర్మాణ కార్యక్రమం కనుమరుగు అయింది.కాంగ్రెస్ పాలనలో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేస్తూ,నిరుపేదలకు అండగా నిలుస్తున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత రవాణా సౌకర్యం ఉచిత గృహ విద్యుత్ అందించి అండగా నిలిచింది.ఇందిరా గాంధీ ఆశయ సాధనకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలి అని జీవన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ..

-గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్..

వీణవంక ప్రతినిధి, నవంబర్ 19 ( తెలంగాణ పత్రిక).







హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు బుధవారం వీణవంక మండలంలోని ఎనిమిది జిల్లా పరిషత్ హై స్కూల్స్, కేజీబీవీ, మోడల్ స్కూల్ లలో చదువుతున్న 266 మంది పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మోయిజ్ బేగ్ మాట్లాడుతూ... ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా రిటైర్ అయి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సేవా కార్యక్రమంలో చేయుటకు తల్లి పేరున మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఏర్పాటుచేసి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు ఇవ్వడం, టాలెంట్ నిర్వహించి బహుమతులు అందించడం గత కొన్ని సంవత్సరముల నుండి సేవలు కొనసాగిస్తున్నారని, విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయి చేరుకోవాలంటే ఈరోజు బాగా చదవాలని, విద్యార్థికి చదివే ముఖ్యమని, క్రమశిక్షణతో ముందుకు వెళ్లాలని తెలిపారు. ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యాంశాలను చక్కగా చదివి మంచి ఫలితాలు తీసుకురావాలని సూచించారు ట్రస్టు నిర్వాహకులు మాట్లాడుతూ 2011 నుంచి ప్రభుత్వ సెక్టార్లలో చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు ఇస్తున్నానని ఈ సంవత్సరము 10,000 పరీక్ష ప్యాడ్లు విద్యార్థులకు అందించడం లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇందిర సేవలు చిరస్మరణీయం

-ఎమ్మెల్యే సంజయ్,

-మాజీ మున్సిపల్ ఛైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, గిరి నాగభూషణం.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) నవంబర్ 19



జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇందిరా గాంధీ జయంతి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇందిరా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ భారత దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వీర వనిత ఇందిరా గాంధీ అని కొనియాడారు. దేశం కోసం చేసిన సేవలు మరవలేనివి ఆన్నారు.ఇందిరా గాంధీ ప్రధానిగా దేశానికి స్ఫూర్తి దాయకమైన పాలన అందించారని దేశానికే ఇందిరాగాంధీ ఆదర్శ ప్రాయులని ఎమ్మెల్యే అన్నారు.మాజీ మున్సిపల్ ఛైర్ పర్సన్ మాట్లాడుతూ ఇందిరాగాంధీ భారతీయ మహిళాశక్తికి ధైర్య సాహసాలకు ప్రతీక అని తెలిపారు.ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుని భారతదేశాన్ని ప్రపంచ పటంలో శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దారు అని తెలిపారు.దేశ మాజీ ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ చేసిన సంస్కరణలు అందరికీ ఆదర్శంగా నిలుస్తాయని మాజీ మున్సిపల్ ఛైర్పెర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. ఇందిరాగాంధీ నాయకత్వంలో భారతదేశం అంతర్జాతీయ వేదికలపై సత్తా చాటిందని, ప్రపంచ దేశాలు భారతదేశాన్ని గౌరవించే స్థాయికి చేర్చిందని ఎమ్మెల్యే అన్నారు. ప్రజల సంక్షేమం, దేశ అభివృద్ధి కోసం నిరంతరం కృషిచేసిన ఇందిరా గాంధీ సేవలను తరతరాలు గుర్తు చేసుకుంటూ నడుచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, ప్రజా ప్రతినిధులు, అనుచరులు పాల్గొన్నారు.

## కొత్తగూడ లో ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

-ఘన నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు





పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- నవంబర్ 19. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):

– మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రం లో భారతదేశపు తొలి మహిళా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఇందిరమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆ మహనీయురాలికి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య మాట్లాడుతూ.. మన భారతదేశానికి తొలి మహిళా ప్రధానమంత్రిగా పరిపాలన చేసి ఆదర్శంగా నిలిచారని, మహిళలు అన్ని రంగంలో రాణించాలని మహిళలకు ప్రత్యేక ప్రణాళిక కల్పించి ముందడుగు వేశారని అన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజలకు ప్రభుత్వ పరంగా పలు సంక్షేమ పథకాల ను సేకరించి అమలులోకి తెచ్చి అందించిన ఘనత వారికే చెందుతుందని, బ్యాంకు లను జాతీయం చేశారని, నిరుపేదలకు భూమి పంపిణీ చేశారని, కూడు గూడులతో పాటుగా అంతర్జాతీయ రహదారులను నిర్మించారని అన్నారు. పెట్టుబడులదారుల కు వ్యతిరేకంగా మన భారత దేశ ఆర్థిక పరిస్థితులను మెరుగు పరిచిందని అందుకే వారికి ఐరన్ లేడీ, ఉక్కు మహిళా పేరుగాంచిందని అన్నారు. నేడు వారు చూపిన మార్గదర్శకం తోనే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వాటిని ఆదర్శంగా తీసుకొని, పలు సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి నిరుపేదలకు అందిస్తున్న ఘనత మన కాంగ్రెస్ పార్టీ సర్కార్ కు చెందుతుందని అన్నారు. ఉచిత విద్య, వైద్యం తోపాటు గ్రామ, గ్రామాన ఇందిరమ్మ ఇళ్లు అందిస్తున్న ఘనత మన ప్రజా ప్రభుత్వం ప్రతి గడపగడపనా, ప్రతి నిరుపేద బడుగు బలహీన అణగారిన వర్గాల హృదయాల్లో వారు ఆశాజ్యోతి గా వెలుగుతూనే ఉంటారని అన్నారు. ఆ మహనీయురాలు స్ఫూర్తితోనే మనకు పరిపాలన కొనసాగుతుందని వారి జయంతి సందర్భంగా, కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ తద్వారా ఘన నివాళులర్పిస్తూ.. జోహార్ ఇందిరమ్మ ..! జోహార్ జోహార్ !! అంటూ నినదించారు. ఈ కార్యక్రమం లో బారి కేక్ కట్ చేసి కార్యకర్తలకు, మహిళలకు పారిశుద్ధ కార్మికులకు పంచారు. వారి ఆశయాలను సాధిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా, మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల కోఆర్డినేటర్లు, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

## దేశ సమగ్రత కోసం పాటుపడిన ఉక్కు మహిళ ఇందిరాగాంధీ

చిట్యాల,నవంబర్ 18( తెలంగాణ పత్రిక):



మండల కేంద్రంలో బుధవారం రోజు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.అనంతరం మధువంశీ కృష్ణ మాట్లాడుతూ పేదల అభ్యుదయం, దేశ సమగ్రత కోసం పాటుపడిన ఉక్కు మహిళ మాజీ ప్రధాని, భారతరత్న ఇందిరాగాంధీ అని అన్నారు. దేశసేవకై తన జీవితాన్నే అంకితం చేసిన ఉక్కు మహిళ దేశ ప్రథమ మహిళా ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరా గాంధీ, నిరుపేదల ముంగిటకు బ్యాంకు సేవలను తీసుకువచ్చేందుకు బ్యాంకులను జాతీయం చేశారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే ప్రతి కార్యక్రమానికి ఇందిరాగాంధీ పథకాలు ఆదర్శమన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చిలుకల రాయకోమురు దొడ్డి కిష్టయ్య మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య మండల నాయకులు గుమ్మడి సత్యనారాయణ, అరెపెల్లి మల్లయ్య, అరెపల్లి నర్సింహారాములు, ఆకుల రవీందర్, శనిగరపు మొగిలి యూత్ నాయకులు అల్లం రాజు ఏకు కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా గాంధీకి నుడా ఛైర్మన్ కేశ వేణు ఘన నివాళి

విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, నవంబర్ 19, తెలంగాణ పత్రిక



భారత మొదటి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ 108వ జయంతి సందర్భంగా నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో నూడా ఛైర్మన్ కేశ వేణు కాంగ్రెస్ భవన్ లో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు..ఈ సందర్భంగా కేశ వేణు మాట్లాడుతూ ఇందిరాగాంధీ ప్రధానిగా దేశంలో అనేక మార్పులు తెచ్చి అభివృద్ధి వైపు వెళ్లే విధంగా చేశారని చెప్పుకొచ్చారు.. ఆమె తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాల వల్లనే ఈరోజు దేశం ప్రపంచ దేశాల స్థాయిన అగ్రగామిగా నిలుస్తుందన్నారు. ఇందిరాగాంధీ ప్రధానిగా బ్యాంకులను జాతీయం చేయడం, హరిత విప్లవం, గరీబీ హటావో అనే నినాదాలతో ముందుకు వెళ్లిన నాయకురాలు అని కొనియాడారు.. పేదరికం నిర్మూలించాలనే నెహ్రూ ఆశయం మేరకు ఇందిరాగాంధీ 20 సూత్రాల పథకం తీసుకువచ్చి పేదరికం నిర్మూలన చేసే దిశగా అడుగులు వేశారని, ఇందిరా గాంధీ చేసిన సేవలు దేశం ఎన్నటికీ మరువలేనివని వివరించారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి రాంభూపాల్, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ అంతా రెడ్డి రాజారెడ్డి, రాష్ట్ర ఎన్ఎస్యుఐ ప్రధాన కార్యదర్శి వేణు రాజ్,జిల్లా సేవదళ్ అధ్యక్షులు సంతోష్, నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేవతి, సకినాల శివకుమార్, ఆలయ కమిటీ ఛైర్మన్ ప్రమోద్, శోభన్, అవిన్ ,మీనా ,స్వప్న, రూపేష్ ముప్పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, నవంబర్ 19:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసంలో ఆదివారం ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం శ్రీశైలం మాట్లాడుతూ ఇందిరా గాంధీ జననంతో దేశంలో పేదల సమస్యలు నివారించారని, శక్తివంతమైన నాయకురాలు అని పేర్కొన్నారు. గరిబీ హఠావో నినాదంతో పేదల సంక్షేమంపై ఆమె తీసుకున్న నిర్ణయాలు భారత రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయని గుర్తుచేశారు. రైతుల సంక్షేమం, మహిళ సాధికారత, సాంకేతిక రంగ అభివృద్ధి, బ్యాంకుల జాతీయాకరణ వంటి అనేక కీలక సంస్కరణలను అమలు చేసి దేశ అభివృద్ధికి మార్గదర్శకురాలై నిలిచారని ఆయన అన్నారు. భారత ప్రజాసౌమ్య శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన ధైర్యవంతమైన నాయకురాలే ఇందిరమ్మ అని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్యూఐ, సేవాదల్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్



# ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

-మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవలు.
-ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



పెద్దపల్లి, ప్రతినిది నవంబర్ 19 ( తెలంగాణ పత్రిక )

పెద్దపల్లి పట్టణ కేంద్రంలో బుధవారం రోజున మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి స్థానిక ఎమ్మెల్యే పూల మాలలేసి నివాళులర్పించి కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణరావు మాట్లాడుతూ.భారతదేశానికి మొట్టమొదటి ప్రధానమంత్రిగా ఎన్నికై దేశానికి ఎనలేనని సేవలు చేసి, దేశవ్యాప్తంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, పక్కా ఇల్లు నిర్మించి, భూమి లేని నిరుపేదలకు భూములు పంచి నిరుపేదల గుండెల్లో చిరస్థాయిగా ఇందిరమ్మగా నిలిచిపోయిందని ఆమె సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మాజీ ప్రజాప్రతినిధులు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# భవాని నగర్‌లో రోడ్ల కోసం కార్పొరేటర్ కి వినతి పత్రం

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, నవంబర్ 19:



భవాని నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు దీవి గోపాలకృష్ణ, నిమ్మ ప్రతాప్ రెడ్డి, వై. పాండు, కె. నర్సింగరావులు భవానీ నగర్ ప్రాంతంలో అసంపూర్తిగా మిగిలి ఉన్న సీసీ రోడ్ల పనుల కోసం వినతి పత్రాన్ని బుధవారం బీజేపీ నాయకులు, గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి కి అందజేశారుఈ సందర్భంగా కమిటీ సభ్యులు ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తెచ్చారు. రోడ్ల పనులను త్వరితగతిన పూర్తిచేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా మోర్చా ఓబీసీ ఉపాధ్యక్షులు లక్కోజి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# టేక్రియల్ లో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ

కామారెడ్డి టౌన్:నవంబర్ 19 ( తెలంగాణ పత్రిక)



కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 13 వ వార్డు టేక్రియల్ గ్రామంలో బుధవారం కొత్తపల్లి బాలమణి ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల నిర్మాణానికి ముగ్గు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ జాజావ్ శంకర్రావు, మాజీ జెడ్పిటిసి మల్లయ్య, వార్డు ఆఫీసర్ దీప్తి, కరోబార్ రాజు, శివరాం,బీసీ నాగరాజు, లక్ష్మణ్, గ్రామస్తులు పెద్ద పోతన్న గారి కిష్టయ్య, కొత్తపల్లి సంతోష్,ఒడ్డెం చిన్న నర్సిములు, ఉత్తునూరి బాపూరావు, కుర్మా బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్యం పట్టించుకునే వారే కరువు

కామారెడ్డి టౌన్, నవంబర్ 19 ( తెలంగాణ పత్రిక )



కామారెడ్డి పట్టణంలోని కొత్త బస్టాండ్ నుండి గంధారమ్మ రైల్వే గేట్ వైపుకు వెళ్లే రోడ్డులో నాలా (డ్రెయినేజ్ కాలువ) పరిస్థితి రోజురోజుకు అధ్వాన్నంగా మారుతోంది. కాలువ మూసుకుపోయి మురుగునీరు రోడ్డుపైకి రావడంతో స్థానిక ప్రజలు తీవ్ర అసౌకర్యాలకు గురవుతున్నారు. వర్షం పడే ప్రతిసారి రహదారి నీటమునిగిపోతుండడంతో వాహనదారులు ప్రమాదాలు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రజలు చెబుతున్నదేమిటంటే మున్సిపల్ అధికారులు పలువురికి ఈ సమస్య గురించి తెలిపినా, ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని అంటున్నారు. కాలువ పూర్తిగా శుభ్రపర్చకపోతే ఇలాగే మురుగు నీరు ప్రవహిస్తూ ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. సంబంధిత ప్రాంతంలో వ్యాపారులు కూడా తమ దుకాణాల ముందు మురుగునీరు నిలవడంతో దుర్వాసన, దోమల సమస్యలు పెరిగినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిరోజూ ఆ మార్గాన్ని ఉపయోగించే వందలాది మంది ప్రయాణికుల సౌకర్యార్థం మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి డ్రెయినేజీ శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# గ్రంథాలయ వినియోగంతో విజ్ఞానం పెంపొందుతుంది

-మైనార్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలత
ఆత్మకూర్: నవంబర్ 19, (తెలంగాణ పత్రిక):





గ్రంథాలయ వినియోగంతో విజ్ఞానం పెరుగుతుందని విద్యార్థులు గ్రంథాలయానికి వెళ్లి పుస్తక పఠనం చేయడం అలవర్చుకోవాలని ప్రిన్సిపాల్ శ్రీలత అన్నారు. బుధవారం ములుగు మండలం దేవగిరి పట్టణంలోని తెలంగాణ మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలలో గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా విద్యార్థులకు గ్రంథాలయ ఆవశ్యకత చరిత్ర తదితర అంశాలపై వివిధ పోటీలు నిర్వహించి విద్యార్థులకు గ్రంథాలయ వినియోగంపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. గ్రంథాలయ శాస్త్ర పితామహుడు ఎస్ ఆర్ రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం జరిగిన సమావేశంలో ప్రిన్సిపాల్ శ్రీలత మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయంలో పుస్తకాలను చదవడం అలవర్చుకోవాలని అన్నారు. సృజనాత్మక శక్తిని పెంపొందించుకోవడానికి గ్రంథాలయాలు దోహదపడతాయని అన్నారు. గ్రంథాలయం వెళ్లడం వలన పుస్తక పఠనంలో మెలకువలు తెలుస్తాయని అన్నారు. అలాగే లైబ్రేరియన్ మౌనిక మాట్లాడుతూ గ్రంథాలయ ఉపయోగాలు ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీలత , లైబ్రేరియన్ మౌనిక తో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవంలో పాల్గొన్న అదనపు( రెవిన్యూ) కలెక్టర్ డి.వేణు







-వయో వృద్ధుల సమస్యల పరిష్కారానికి కృషి.
-సీనియర్ సిటిజన్స్ సంరక్షణ చట్టంపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలి

పెద్దపల్లి,ప్రతినిధి నవంబర్ 19 ( తెలంగాణ పత్రిక )

వయోవృద్ధుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అదనపు(రెవిన్యూ)కలెక్టర్ డి.వేణు అన్నారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవంలో అదనపు కలెక్టర్ డి.వేణు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ,కుటుంబంలోని పిల్లలు మంచి మార్గంలో నడిచేలా గైడ్ చేయడంలో వయోవృద్ధులు కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. వయో వృద్ధులు తెలియజేసిన సమస్యలలో జిల్లా యంత్రాంగం పరిధిలోని సమస్యలను సంపూర్ణంగా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ తెలిపారు. బ్యాంకు లలో వయో వృద్ధులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పనకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్.బి.ఐ నిబంధనలు ప్రకారం రుణాల జారీ అవకాశాలు పరిశీలిస్తామని తెలిపారు. వృద్ధులు తమ అనుభవాలను దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగం పనితీరు పట్ల ఏదైనా సలహాలు ఉంటే తెలియజేయాలని, వాటిని సానుకూల దృక్పథంతో తీసుకొని పాటించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు.వయో వృద్ధులు ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని, నలుగురితో స్నేహ పూర్వకంగా ఉండాలని, వీలైనంత వరకు తమ పనులు తామే చేసుకోవాలని నవ్వుతూ ఉండాలని అదనపు కలెక్టర్ కోరారు. సీనియర్ సిటిజన్స్ సంరక్షణ చట్టంపై అవగాహన కలిగి ఉండాలన్నారు.అంతకుముందు జిల్లా సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ ద్వారా గత సంవత్సరం నుండి ఇప్పటి వరకు నిర్వహించిన కార్యక్రమాల వివరాలను, వృద్ధులకు చట్టాలపై సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు వివరించారు.ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న వృద్ధులు చట్టాలలో చేయవలసిన మార్పులపై, సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై తమ అభిప్రాయాలను సభా దృష్టికి తీసుకొని వచ్చారు.అనంతరం వయో వృద్ధులను అదనపు కలెక్టర్ సన్మానించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, అదనపు డి.ఆర్.డి.ఓ రవీందర్, వయోవృద్ధులు, వయో వృద్ధుల ఆశ్రమాలు నిర్వహించు నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

వీణవంక ప్రతినిధి, నవంబర్ 19( తెలంగాణ పత్రిక).



భారత మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మండలకాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ ఫొటోకీ పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, పీసీసీ మెంబర్ కర్ర భగవాన్ రెడ్డి, సీనియర్ నాయకులు గంగాడి తిరుపతి రెడ్డి లు మాట్లాడుతూ...భారతదేశ ప్రజాస్వామ్యంలో అనేక సంస్కరణలు చేసి ప్రజాహిత నిర్ణయాలు తీసుకొని ఈ దేశ ప్రజలకు అమ్మగా ఇందిరా గాంధీ సేవలు చిరస్మరణీయం.అన్ని ప్రభుత్వాలు ఇందిరమ్మ పాలన తేవాలని ఆదర్శంగా తీసుకుని చిరస్థాయిగా నిలుస్తున్న ఇందిరమ్మకు కాంగ్రెస్ పార్టీ ఘన నివాళులు అర్పించారు. అందుకే మరోసారి ఇందిరమ్మ లాంటి నాయకురాలు ఆమె ఇచ్చిన స్ఫూర్తి ఈదేశ యువత ఆదర్శంగా తీసుకొని దేశ ఐక్యత కోసం జాతీయ భావం ,అభివృద్ధి పెదల పట్ల పూర్తి శ్రద్ధ అన్ని రకాల అంశాలను ప్రాధాన్యత ఇచ్చిన ఇందిరా గాంధీ స్ఫూర్తి ప్రపంచ స్థాయిలో నిలిచిన నాయకురాలుగరీబీ హటావో అనే నినాదంతో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత మాజీ ప్రధాని ఇందిరా గాంధీకే దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, కర్ర భగవాన్ రెడ్డి,గంగాడి రాజి రెడ్డి,గంగాడి తిరుపతి రెడ్డి, ఒడ్డపల్లి కొమురయ్య, ఈదునూరి పైడి కుమార్, మసాడి చొక్కా రావు,అడిగొప్పుల సంపత్,మాజీ సర్పంచులు చిన్నాల ఐలయ్య,కర్ర తిరుపతిరెడ్డి, పర్లపల్లి రమేష్, మార్కెట్ డైరెక్టర్ మాదాసు సునీల్, కామిడి శ్రీపతి రెడ్డి, ఎండీ రషీద్ ధర్మ కర్త జున్నుతుల మధుకర్ రెడ్డి నాయకులు కట్కూరి ఉపేందర్ రెడ్డి, గాజుల శ్రీనివాస్,బొంగోని ప్రశాంత్, పర్లపల్లి ప్రసాద్, పత్తి సమ్మిరెడ్డి, కంకణాల జగదీశ్వర్ రెడ్డి, అందె కుమార్, గట్టయ్య, సురేష్, ఎండీ రజాక్ గ్రామ అధ్యక్షులు అలేటి శ్రీపాల్ రెడ్డి,మ్యాడగొని కుమారస్వామి యూత్ కాంగ్రెస్ నాయకులు పోతరవేన సతీష్,ఓరేం అఖిల్ సేవ దళ్ అవాల రామకృష్ణ,మోటం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తాటిపల్లి పాఠశాలలో విద్యార్థినులకు వైద్య పరీక్షలు

-కార్యక్రమం నిర్వహించిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్.
జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) నవంబర్ 19




ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జగిత్యాల రూరల్ మండలం లోని తాటిపల్లి గ్రామంలో విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది.శారీరక, మానసిక ఆరోగ్యంతోనే విద్యార్థులు విద్యలో రాణించవచ్చని ఐఎంఏ జగిత్యాల పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి డా ఆకుతోట శ్రీనివాస రెడ్డి,డిప్యూటీ డియంహెచ్ ఓ డాక్టర్ ఎన్ శ్రీనివాస్ పేర్కొన్నారు.స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,తాటిపల్లి గ్రామంలో ఐఎంఏ జగిత్యాల పట్టణ శాఖ ఆధ్వర్యంలో బాలికలకు ఆనీమియా వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు.విద్యార్థుల శారీరక ఆరోగ్యాన్ని పెంపొందించు కోవాలని ముఖ్యంగా బాలికలలో రక్తహీనత సంబంధిత సమస్యలు లేకుండా ఆరోగ్య పరిరక్షణ జరగాలని పేర్కొన్నారు.ఈ వైద్య శిబిరంలో 6 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు గల 62 మంది బాలికలకు అనీమియా పరీక్షలను నిర్వహించారు. ఇందులో దాదాపు 43 మంది విద్యార్థినులకు రక్తహీనతతో బాధపడుతున్నట్టు గుర్తించారు. వీరికి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి ఒక మాసం సరిపడు మందులను అందించారు.ఈ వైద్య శిబిరంలో ఐ ఎం ఏ కోశాధికారి డాక్టర్ కోటగిరి సుధీర్ కుమార్,స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ కోటగిరి స్వరూప,పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రమ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాధర్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# వెల్దుర్తిలో చికిత్సపొందుతూ యువకుడి మృతి

వెల్దుర్తిమండల ప్రతినిధి,నవంబర్,19 (తెలంగాణ పత్రిక):



చికిత్స పొందుతూ ఓ యువకుడు మృతి చెందిన సంఘటన వెల్దుర్తి మండల కేంద్రంలో బుధవారం జరిగింది.గ్రామానికి చెందిన కిష్టం గారి ప్రశాంత్30 గతవారంరోజుల క్రితంతనకువధువుదొరకక వివాహం కావడం లేదనిమనస్థాపం చెంది ఇంట్లోనే పురువుల మందుసేవించారు. గమనించి కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హైదరాబాద్ కు తరలించగా చికిత్సపొందుతూ బుధవారం మృతి చెందారు. చేతికొచ్చిన కొడుకు పురుగుమందు సేవించిచేతికొచ్చిన కొడుకుమగత జీవికావడంతో కుటుంబసభ్యులుబంధువుల రోదనలు మిన్నంటాయి.

# బూత్ అధ్యక్షుల సమ్మేళనానికి బయలుదేరిన నాయకులు

కథలాపూర్ తెలంగాణ పత్రిక నవంబర్ 19



ఈరోజు హుజురాబాద్ లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధి పోలింగ్ బూత్ అధ్యక్షుల సమ్మేళనానికి మండల అధ్యక్షులు మల్యాల మారుతి ఆధ్వర్యంలో తరలి వెళ్లిన భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల బూత్ అధ్యక్షులు,నాయకులు,కార్యకర్తలు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ గారు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలకు వరం పీఎం శ్రీ పథకం

**-బిజెపి మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జీ వైఎస్ఆర్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 19 తెలంగాణ పత్రిక

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు కలలుగంటున్న వికసిత్ భారత్ 2047 లో భాగంగా దేశాన్ని సమూలంగా అభివృద్ధి చెందే అంశంలో భాగంగా ప్రభుత్వ విద్యాసంస్థలలో కార్పొరేట్ స్థాయి మౌలిక సదుపాయాల కల్పన కోసం తెచ్చిన గొప్ప వరం పీఎం శ్రీ కితాబిచ్చిన సుదర్శన్ రెడ్డి బుధవారం ఆయన ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ బాలుర పాఠశాలను సందర్శించి విద్యార్థులు తమ జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించడంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలకు



సంవత్సరానికి 50 లక్షల చొప్పున నాలుగు సంవత్సరాలకు గాను రెండు కోట్ల రూపాయలతో అధునాతనమైన సైన్సు మరియు కెమిస్ట్రీ ల్యాబ్ లు, గ్రంథాలయాలు, ఫర్నిచర్, సీసీ కెమెరాలు వంటి అనేక సదుపాయాల కల్పన కోసం ఈ యొక్క





నిధులను కేటాయించడం జరిగిందని కావున ఇట్టి సౌకర్యాలను వినియోగించుకొని విద్యార్థులు వికసిత్ భారత్ కొరకు సైనికులుగా ముందుకు రావాలని ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది

# డిపో 1 సహకార వారోత్సవాల్లో పాల్గొన్న జిల్లా ఆబ్కారీ అధికారి మల్లారెడ్డి

విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, నవంబర్ 19, తెలంగాణ పత్రిక

72వ అఖిలభారత సహకార వారోత్సవాల లో భాగంగా నిజామాబాద్ లో మొట్టమొదటి సారి గీత పారిశ్రామిక సహకార సంఘం లి నిజామాబాద్ నెం-1 సంఘంలో కార్యక్రమం నిర్వహించారు.. జిల్లా మధ్యపాన అబ్కారి అధికారి మల్లారెడ్డి, శ్రీనివాస్ రావు, జాయింట్ రిజిస్ట్రార్ జిల్లా సహకార అధికారి హాజరై ప్రసంగించారు.. సంఘ అధ్యక్ష కార్యవర్గ సభ్యులను ఉద్దేశించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్దేశించిన "సహకారంతో ఆత్మనిర్భర్ భారత్ నిర్మాణము" అను నినాదంతో సహకార వ్యవస్థను వినియోగించుకొనాలని సూచించారు.. ఆర్థిక స్వావలంబన సంఘ సభ్యుల అభివృద్ధి చెందుటకు



కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘాల బైలాలను అనుసరించి ప్రభావవంతమైన మార్కెటింగ్ పద్ధతులు సహకార ఆధారిత వ్యాపార స్థిరత్వం పై సభ్యులకు మార్గానిర్దేశం చేయడం, మెరుగైన రికార్డుల నిర్వహణ కస్టమర్ స్నేహ పూర్వకమైన పద్ధతులను అవలంభించాలని శంకల్పించుట సంఘ పనితీరు ను బలోపేతం చేయడం పై ఈ సమావేశం లో దృష్టి



సారిస్తూ నిర్వహించడం జరిగింది.. ఈ వారోత్సవాలకు అబ్కారి శాఖ తరపున నిజామాబాద్ స్టేషన్ సీఐ స్వప్న, ఎస్సైలు సహకార శాఖ తరుపు నుండి కోఆపరేటివ్ ఇన్స్పెక్టర్ ఇతర ఆఫీస్ సూపరింటెండెంట్స్ హాజరై అవగాహన కార్యక్రమము ను మొట్టమొదటి సారి అబ్కారి శాఖ సారథ్యంలో నిర్వహించడం జరిగింది..

# ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

**- ఇందిరాగాంధీ చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్**

మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 19:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ పట్టణంలోనీ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు మొదటి భారత మహిళా ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, మరియు ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఇందిరా గాంధీ చిత్ర పటానికి నివాళులు అర్పించారు. అనంతరం పట్టణంలోని వారి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ నందు కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో వారికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఇందిరా గాంధీ జీవితం ఎంతోమంది రాజకీయ నాయకులకు, మహిళా లోకానికి ఆదర్శం అని అన్నారు.



ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా వారి సమక్షంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం గా వదిలేసిన మిర్యాలగూడ పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్స్ లబ్ధి దారులకు డిసెంబర్ 31వ తేదీ వరకు అర్హులకు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో



మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, స్కైలాబ్ నాయక్ పొదిల్ల శ్రీనివాస్, నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెనర్ మరియు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలగాని వెంకటేష్ గౌడ్, మిర్యాలగూడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వం లో మత్స్యకారులకు పెద్ద పీట

**-ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

సిరిసిల్ల ప్రతినిధి, నవంబర్ 19, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల బోయినపల్లి మండలం కొదురుపాక గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వర జలాశయం (మిడ్ మానేర్) పరివాహక ప్రాంతంలో మత్స్యకారులకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల భాగంగా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ద్వారా అందజేసిన ఉచిత చేప పిల్లలను పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొని జలాశయంలో చేప పిల్లలను వదిలి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడిన ఆయన మత్స్యకారుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని పేర్కొన్నారు. చేప పిల్లల వదిలివేత ద్వారా మత్స్య ఉత్పత్తి పెరుగడంతో మత్స్యకారుల ఆదాయం గణనీయంగా పెరుగుతుందని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు.



**బోయినీపల్లి రైతు వేదికలో చెక్కుల పంపిణీ**

బోయినపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం నిర్వహించిన కళ్యాణ లక్ష్మి%-%షాదీ ముబారక్ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యం లబ్ధిదారులైన యువతులకు చెక్కులను అందజేశారు. ఈ



సందర్భంగా మాట్లాడుతూ, ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేరేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ఈ పథకాల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# పట్టణ గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన

తెలంగాణ దినపత్రిక : నవంబర్ 19.బోధన్ పట్టణం :

బోధన్ పట్టణంలోని గ్రామ పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గంగాధర్ రావు పట్వారి ఆధ్వర్యంలో హెడ్ పోస్ట్ ఆఫీస్ దగ్గర శ్రీ పెద్ద పోచమ్మ తల్లి ఆలయ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమ నిర్వహణలో సమావేశ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గంగాధర్ రావు పట్వారి మాట్లాడుతూ. ఆలయ విగ్రహ ప్రతిష్టాపన 21, 22, 23. మూడు రోజులపాటు వేద పండితులతో సన్నాయి డమరుకం నాదం ద్వారా వేదమంత్రాలతో ప్రత్యేక పూజా కార్యక్రమల చేత ఘనంగా పోచమ్మ తల్లి అమ్మవారి విగ్రహం ప్రతిష్టింప జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ ముఖ్య సలహాదారుడు. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఎంపీ



ధర్మపురి అరవింద్. ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారనీ తెలిపారు. విగ్రహ ప్రతిష్టాన 23 రోజున అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహిస్తామని తెలుపుతూ అమ్మవారికి విగ్రహ ప్రతిష్ఠానికి పట్టణ గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆలయ దేవి యొక్క తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపాకి పాత్రలు



కావాలని కోరినారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు, గంగాధర్ రావు పట్వారి, ప్రధాన కార్యదర్శి బీర్కూర్ ( బుజ్జి), కోశాధికారి శ్రీను, కమిటీ సభ్యులు బీర్కూర్ శంకర్, సంగ్రామ్ ,పోశెట్టి, గుండెటి శంకర్, పట్టణ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 19:(తెలంగాణ పత్రిక):-



అడవిదేవులపల్లి మండలం ఉల్సాయిపాలెం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐకేపీ సెంటర్ ప్రారంభించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ధాన్యం తేమ శాతాన్ని చూసి కాంటా వేసి ధాన్యం కొనుగోలు చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ఉల్సాయి పాలెం గ్రామ రైతులు పండించిన పంటను ఐకేపీ సెంటర్ తీసుకొని వచ్చి నేరుగా అమ్ముకునే అవకాశాన్ని సాధ్వినియోగం చేసుకోవాలి అని అన్నారు. అలాగే సన్న వడ్లను పండించిన రైతులకు అదనంగా 500 రూపాయల బోనస్ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఇది ప్రజా ప్రభుత్వం రైతు, రుణమాఫీ, రైతు భరోసా పథకాల ద్వారా రైతన్నలకు అండగా నిలిచింది అని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామానికి చెందిన రైతులు పాల్గొనడం జరిగింది.

# ఇందిరా గాంధీ జయంతి వేడుకలు




వాంకిడి,నవంబర్ 19 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు భారత తొలి మహిళా ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుర్నులే నారాయణ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు అర్పించి నివాళులు అర్పించారు. ఆమె దేశ అభివృద్ధికి చేసిన సేవలను స్మరించుకున్నారు. 'గరీబీ హటావో' కార్యక్రమం, హరిత విప్లవం, భూపంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాల ద్వారా పేదల పురోగతికి ఆయువు పట్టిన నాయకురాలని పేర్కొన్నారు. వ్యవసాయం నుంచి విజ్ఞాన%-%అంతరిక్ష పరిశోధనల వరకు దేశాన్ని ముందుకు నడిపిన దూరదృష్టి నాయకత్వం ఇందిరాదేనని నాయకులు అన్నారు. కార్యక్రమం అనంతరం కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు దుర్గం ప్రశాంత్ స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు బిస్కెట్లు, పండ్లు పంపిణీ చేశారు. తరువాత స్థానిక గ్రంథాలయం లో పాఠకులకు కూడా పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలోమాజీ సింగిల్ విండో చైర్మన్ మండోకర్ దాదాజీ,మాజీ ఉప సర్పంచ్ పెంటు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మండోకర్ అనిల్, ఓబీసీ సెల్ అధ్యక్షులు జాబోరే గణేష్,సీనియర్ నాయకులు జమల్ పూరి సుధాకర్, కొబ్రాగడే విలాస్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

# కలికోట గ్రామ శివారులో లారీ బోల్తా

థనాపూర్ తెలంగాణ పత్రిక నవంబర్ 19



హైదరాబాద్ నుండి కోరుట్ల రూట్ వైపుకు కోడి ఎరువు బస్తాలతో వస్తున్న లారీ బోల్తా పడిన ఘటన కలికోట గ్రామ శివారులో చోటుచేసుకుంది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాదు నుండి కోరుట్ల వైపునకు కోడి ఎరువు బస్తాలతో వస్తున్న టీఎస్ లారీ కథలాపూర్ మండలం కలికోట గ్రామ శివారులోని స్మశాన వాటిక సమీపంలో బోల్తా పడిందని సమాచారం ఇక ఈ ఘటనలో లారీ డ్రైవర్ ప్రాణాలతో సురక్షితంగా బయటపడినట్లు తేలింది కాగా ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తును ప్రారంభించారు

# వెలుగు గుట్ట దేవాలయములో గిరిప్రదక్షిణ

**-స్వామివారి ఊరేగింపు**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 19 తెలంగాణ పత్రిక



కార్తీక మాసం మాస శివరాత్రి సందర్భంగా శ్రీ మల్లిఖార్జున స్వామి దేవాలయము, వెలుగు గుట్ట, ఉప్పల్ నందు అంగరంగ వైభవంగా స్వామి వార్ల ఊరేగింపు, గిరి ప్రదక్షిణ ఎంతో కన్నుల పండుగగా, ఆద్యంతం శివ నామస్మరణతో కోలాహలంగా కొనసాగింది ఇట్టి వేడుకలో భక్తులందరూ శివ భక్తితో తన్మయమునకు లోనైనారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## రోడ్డు ప్రమాదంలో బీటెక్ విద్యార్థి మృతి

రాజేంద్రనగర్ ప్రతినిధి నవంబర్ 19 తెలంగాణ పత్రిక.



రోడ్డు ప్రమాదంలో వర్ధమాన్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థి మృతి చెందిన సంఘటన మంగళవారం నాడు చోటుచేసుకుంది. శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ హౌస్ ఇన్స్పెక్టర్ కె నరేందర్ రెడ్డి తెలియజేసిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల పరిధిలోని వర్ధమాన్ ఇంజనీరింగ్ కళాశాలలో ఫైనల్ ఇయర్ చదువుతున్న రోహిత్,సిద్ధార్థ్ నర్కుడ గ్రామంలో స్నేహితులతో కలిసి రూమ్ లో ఉంటున్నారు. మంగళవారం నాడు సాయంత్రం 6:30 గంటల సమయంలో రోహిత్ సిద్ధార్థ్ బైక్ పై వర్ధమాన్ కళాశాల వైపు వెళుతుండగా చాయ్ దునియా దాటిన తర్వాత మల్కారం వైపు నుండి వస్తున్న ట్రాలీ ఆటో బైకు ను ఢీ కొనడంతో తీవ్ర గాయాల పాలయ్యారు. చికిత్స నిమిత్తం శంషాబాద్ పట్టణంలోని ట్రిడెంట్ హాస్పటల్ కు తరలించగా సిద్ధార్థ్ ఆరోగ్యం విషమించడంతో నగరంలోని ఎల్బీనగర్ కామినేని హాస్పటల్ కు తరలించారు సిద్ధార్థ్ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. నిర్లక్ష్యంగా ఆటో ట్రాలీ నడిపిన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

## ఇందిరమ్మ మా లంబాడా జాతి నిత్య దీపస్తంభం

హుస్నాబాద్. తెలంగాణ పత్రిక.19



పుట్టినరోజు పంచే వెలుగువీధి, ఇందిరమ్మవే మా జాతి నిధి. 1979లో ఇచ్చిన ఎస్.టి. హక్కు, మా జీవనాల్లో నింపిన శ్రేయస్సు శోభ. బంగారు హృదయం, ధైర్యం గల నేత్రం, మా లంబాడాలకిచ్చిన నూతన సేత్రం. ఆమె దారిలో నడచి నేడు నిలిచాం, ఉద్యోగాల్లో, గౌరవంలో ఎగసి వెలిగాం.

మా బట్టల దారాల్లో ఆశల అక్షరాలు, అవి ఇందిరమ్మ రాసిన అమూల్య జ్ఞాపకాలు.

మా జీవన ప్రమాణం ఎత్తైనపుడు, ఆమె దయగాలే వీచిన మధురపవను. కానీ ఆ దారుణ రోజు వచ్చినప్పుడు గుండెల్లో బుల్లెట్లు ఎక్కినప్పుడు,

మా లంబాడా జాతి కన్నీటి సముద్రం అయింది, అఖిల భారతమే వేదనతో వణికింది, లోకమే దిగ్భ్రాంతితో నిలిచింది%ూ %అది మీ గౌరవం, అది మీ మహిమ, అది మీ శక్తి ు మీ చిరశోభిత చరిత్ర. రక్తం కరిగినా, పేరు మాయ కాలేదు, ఇందిరమ్మ నీ గౌరవం శాశ్వత జ్యోతి అయింది. మా హృదయాల్లో నీ చిరునామా శాశ్వతం, ప్రతి ఊపిరిలో నీ స్పర్శ అనుభవం. మేమంతా మా పిల్లలకు నేర్పేది "ఇదిగో, ఇదే మా తల్లి ఇందిరమ్మ కథ"అని. ఆమె వల్లే మాకొచ్చింది సమాన హక్కు, ఆమె వల్లే మేము లేచి నిలిచాం గర్వధ్వజం ఎగురవేసి.ఎప్పటికీ మాయ కాని నీ పేరు, ఎన్నటికీ ఆరని మా ప్రేమ జ్యోతి. నీ సేవ, నీ త్యాగం మా తలపాగా, ఇందిరమ్మ, నువ్వే మా జాతి నిత్యదీపస్తంభం. నీ చూపే మా జాతికి తొలి పాఠశాల, నీ చేతులే మా భవిష్యత్తుకు ఆశీతార. నిన్ను చూసి మేము నేర్చుకున్నాం ధైర్యం అంటే ఏమిటో, దేశం కోసం ప్రాణం పెట్టడం అంటే ఏమిటో. మా బన్జారా బాటల్లో నువ్వు వెలిగించిన దీపం ఈరోజు కూడా ఎగసే జ్వాల. మా ఊళ్లలో పుట్టే ప్రతి చిన్నారి నీ పేరే మొదట వింటాడు "ఇందిరమ్మ వల్లే మన జాతి నిలిచింది" అని. నీ చూపు మమ్మల్ని మనుగడ నుంచి మర్యాద వైపుకి తీసుకువచ్చింది. నీ నిర్ణయం మాకు ఇచ్చింది గౌరవమనే శిరోమణి, సమానత్వమనే వరప్రసాదం. నీకు బుల్లెట్లు తగిలినా, మా గుండెల్లో నువ్వు మరింత లోతుగా కొలువైపోయావు. ప్రాణం పోయిందేమో కానీ నీ మహిమకు మరణం ఎప్పుడూ లేదమ్మా. నీ పేరు చరిత్రలో కాదు,మా రక్తంలో చెక్కబడి ఉంది.

## బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయ డంకా మోగించిన జనతాదళ్ పార్టీ

తెలంగాణ పత్రిక ప్రతినిధి



జాతీయ అధ్యక్షులు బీహార్ ముఖ్యమంత్రిగా పదవసారి ప్రమాణం స్వీకారం చేస్తున్న నితీష్ కుమార్ గారికి శు భాకాంక్షలు తెలియజేసిన జనతాదళ్ (యు ) రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ అధ్యక్షులు అంబాల మల్లేశం ఈసందర్భంగా వారు మాట్లాడుతు బీహార్ లో అటవీక పాలనను అంతమొందించి ప్రజలకు సంక్షేమ ఫలాలను అందించిన NDA కూటమి విధానమైన సుస్థిర సురక్షిత సూపరిపాలనకు ప్రజలు ఎల్లప్పుడూ పట్టం కడతారని మరోసారి రుజువయిందనివారు అన్నారు ప్రధాన కార్యదర్శి అల్లె సత్యనారాయణ కుసుమ రఘురాములు బొల్లి అంబదాస్ అదిగోప్పుల గౌరీ శంకర్ గాలి రాజేశం గార్లు పాల్గొన్నారు.

## ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా కొడిమ్యాలలో ఘన నివాళులు

కొడిమ్యాల నవంబర్. 19.తెలంగాణ పత్రిక.



భారతదేశ తొలి మహిళా ప్రధాని, భారతరత్న స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా కొడిమ్యాల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆమెకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు చిలువేరి నారాయణ, టీపీసీసీ రాష్ట్ర నాయకుడు మహిపాల్ రెడ్డి, కేడీసీసీబీ మాజీ డైరెక్టర్ మల్లికార్జున్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాజుల అజయ్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ పర్లపెల్లి ప్రసాద్, సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ తాళ్లపెల్లి అంజయ్య గౌడ్, బీసీ సెల్ అధ్యక్షుడు కంచర్ల రవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాపురెడ్డి, మాజీ ఉప సర్పంచ్ రమేష్, లక్ష్మారెడ్డి, చిలువేరి ప్రసాద్, చిర్ర చింటూ, గుడ్ల రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 30వ జరిగే జిల్లా సిఐటియు మహాసభలు విజయవంతం చేద్దాం

-సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ జిల్లా యూనియన్ పిలుపు

సిరిసిల్ల ప్రతినిధి, నవంబర్ 19, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం కోరేం గ్రామంలో జిల్లా సిఐటియు మహాసభల కరపత్రం ఈరోజు హ మాలి కార్మికుల ఆధ్వర్యంలో పోస్టరు విడుదల చేయడం జరిగింది. ఈ మహాసభలకు ఈ జిల్లాలో పనిచేస్తున్నటువంటి అన్ని రంగాల శ్రామిక కార్మిక వర్గం కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పిలుపునివ్వడం జరుగుతుంది.జిల్లా సిఐటియు మహాసభలకు ఈ జిల్లాలో ఉన్నటువంటి వ్యాపారవేత్తలు, బిజినెస్ దారులు, బిల్డర్లు, రైస్ మిల్ యాజమాన్యాలు, రియల్ ఎస్టేట్ దారులు,మేధావులు,మానవతవాదులు ఈ మహాసభలకు తోడ్పాటు అందించి ఆర్థిక సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో జిల్లా సీఐటీయూ సహాయ కార్యదర్శి, గురిజలా శ్రీధర్,మేకల ఇస్తారి, మేకల శ్రీను, మేకల మహేందర్, సంబు విలెందర్, పల్ల అశోక్, సేవాళ్ళ రాజేశం, తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ పట్టణంలో వరల్డ్ టాయిలెట్ డే సందర్భంగా

– పురపాలక కమిషనర్ టి. మల్లికార్జున్ ఆధ్వర్యంలో





హుస్నాబాద్. తెలంగాణ పత్రిక.19

హాస్పిటల్ దగ్గర ఉన్న పబ్లిక్ టాయిలెట్ ను పర్యవేక్షించడం జరిగింది. కమిషనర్ మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ బహిరంగ మలమూత్ర విసర్జన చేయకూడదని, మరుగుదొడ్లను వాడుకోవాలని, బయటకు వచ్చినప్పుడు పబ్లిక్ టాయిలెట్ల ను వినియోగించుకోవాలని, ప్రతి 3 సంవత్సరాలకు ఒకసారి సెప్టిక్ ట్యాంకులను శు భ్రపరచుకోవాలని, పట్టణంలో ఫస్టప్(మల వ్యర్థ శుద్ధికరణ కేంద్రము) కూడా అందుబాటులో ఉందని, పట్టణ ప్రజలందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని హుస్నాబాద్ పట్టణాన్ని స్వచ్ఛతలో ముందు ఉంచాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం గారు, శంకర్ గారు ,పర్యావరణ అధికారి రవికుమార్ గారు, వార్డ్ ఆఫీసర్లు, పబ్లిక్ టాయిలెట్ కేర్ టేకర్ రాజు,ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంకెనపల్లి రోడ్డు బాగుపరచాలి

– టీజీఐఐసీ చైర్మన్‌కి గ్రామస్తుల వినతి

సదాశివపేట,నవంబర్ 19,( తెలంగాణ పత్రిక)



సదాశివపేట మండల%శీ%లోని అంకెనపల్లి గ్రామ రహదారి దుస్థితిపై గ్రామ ప్రతినిధులు తెలంగాణ మౌలిక సదుపాయాల పరిశ్రమల సంస్థ (టీజీఐఐసి) చైర్మన్ నిర్మల జగ్గారెడ్డిని మంగళవారం కలిసి సమస్యలను వివరించారు. గత 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో గ్రామానికి అభివృద్ధి అగి పోయిందని, ముఖ్యంగా రహదారి మరీ గుంతల మయంగా మారిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామానికి వెళ్లే రోడ్డు దారుణ స్థితిలో ఉండడం వల్ల గర్భిణీలు, విద్యార్థులు, ఉద్యోగులు రాకపోకల్లో ఇబ్బంది పడుతున్నారని, స్కూల్ బస్సులు కూడా గ్రామంలోకి రావడానికి వెనుకంజ వేస్తున్నాయని తెలిపారు. రహదారి పరిస్థితి కారణంగా తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, గ్రామం మొత్తం భయాందోళనలో ఉందని చెప్పారు.అంకెనపల్లి పంచాయతీ పరిధిలో ఎంఆర్ఎఫ్, పెబ్స్ పెన్నర్, వంటి పెద్ద పరిశ్రమలు ఉన్నప్పటికీ అభివృద్ధి మాత్రం గ్రామాన్ని పెద్దగా చేపట్టలేదని, స్థానిక అధికారులు, పంచాయతీ సెక్రటరీలు కూడా పట్టించుకోవడం లేదని గ్రామస్థులు నిర్మల జగ్గారెడ్డికి తెలిపారు.గ్రామ రహదారిని వెడల్పు చేసి కొత్త రోడ్డు వేసేలా ప్రభుత్వ నిధులు మంజూరు చేయాలని, సమస్యను ప్రాధాన్యతతో పరిశీలించాలని చైర్మన్‌ను గ్రామ ప్రతినిధులు కోరారు. దీనిపై టీజీఐఐసి చైర్మన్ నిర్మలారెడ్డి సానుకూలంగా స్పందించి అతి త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు దావీదు, యువజన కాంగ్రెస్ నాయకుడు అవినాష్, ప్రవీణ్, మల్లేశం, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో రాజీవ్ యువ వికాస్ పథకం అమలు చేయాలని సీపీఐ డిమాండ్

వాంకిడి, నవంబర్ 19 (తెలంగాణ పత్రిక):-



వాంకిడి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం సీపీఐ మండల సమితి ఆధ్వర్యంలో మండల అభివృద్ధి అధికారి పాటిల్ జ్యోత్స్నకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆత్మకూరి చిరంజీవి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన రాజీవ్ యువ వికాస్ పథకానికి మండలానికి చెందిన యువత అధిక సంఖ్యలో దరఖాస్తులు చేసినప్పటికీ, ఇప్పటివరకు లబ్ధిదారులకు సహాయం అందలేదని తెలిపారు. దీంతో యువతలో నిరాశ నెలకొందని, వెంటనే పథకాన్ని అమలు చేసి మండలంలోని ప్రతి దరఖాస్తు దారులకు చేయూత నివ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి కోదురుపాక మహేష్, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వర్కోల్ రాకేష్, నాయకులు పిప్పిరి వెంకటేష్, ఇటాంకర్ తిరుపతి, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## జన్నారంలో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

జన్నారం మండల ప్రతినిధి నవంబర్19(తెలంగాణ పత్రిక)



భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి, భారతరత్న ఇందిరా గాంధీ జయంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముజాఫర్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.బుధవారం ఆమె జయంతిని పురస్కరించుకొని జన్నారం ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ ఇసాక్, మచ్చ శంకరయ్య,, అజ్మీర నందు నాయక్, మామిడిపల్లి ఇందయ్య, దుమల్ల రమేష్, టేకుమట్ల పంకజ, లక్ష్మి, షాహిన్ ఫాతిమా, దాముక కరుణాకర్, ముత్యం సతీష్, దుర్గం గంగాధర్,హన్మంత రావు, సోషల్ మీడియా మండల కన్వీనర్ షాకీర్ అలీ, రాహుల్ యాదవ్, బాదావత్ శేషరావు, బోడ రవి నాయక్, అబ్దుల్ ముజ్జు, కస్తూరి భూమన్న, కటుకూరి రమేష్, కంప సుధీర్ కుమార్, జిలకర గంగన్న, యాతం నాగేష్, గట్టయ్య, జెల్ల బాపు, గాజుల సత్తయ్య, ఆరె శిరీష్ కుమార్, చంద్రయ్య, %వీణ% అజహర్, తదితరులు పాల్గొన్నారు.

## కార్తీకమాసం సందర్భంగా నేడు భిక్కనూరుకు కలెక్టర్ రాక



భిక్నూర్, నవంబర్ 19 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా భిక్నూర్ మండల కేంద్రంలో గల శ్రీ సిద్ధరామేశ్వర స్వామి స్వయంభులింగ మహాక్షేత్రంకు కార్తీక మాసం పురస్కరించుకొని చివరి రోజున అమావాస్య గురువారం రోజున సాయంత్రం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంఘ్వాన్, జిల్లా అధికారులు కార్తీక దీపాలు వెలిగించటానికి వస్తున్నట్లు, దేవాలయ కార్య నిర్వహణ అధికారి శ్రీధర్ తెలిపారు, ఈ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లుఈ సందర్భంగా తెలిపారు.

## ఓం శ్రీ స్వామియే శరణం అయ్యప్ప

-హరిహరాసుతుడు అయ్యప్ప స్వామి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలి.

-బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్.

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక నవంబర్ 19.





ఈరోజు మాదాపూర్ డివిజన్, ఇజ్జత్ నగర్ , హనుమాన్ ఆలయం వద్ద నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో రంగారెడ్డి అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష్ణ యాదవ్ , సీనియర్ నాయకులు నరసింహ యాదవ్ తో కలిసి పాల్గొన్న బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి దీక్షతో కొలవడం ద్వారా ఆపదలు తొలగి అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు చేకూరుతాయన్నారు, శరణంటూ ఆశ్రయించిన వారిని కాపాడే దైవం హరిహరసుతుడు అయ్యప్ప అని అన్నారు. స్వామి వారి పడిపూజ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. 41 రోజులు మండలం పాటు ఎంతో భక్తి శ్రద్ధలతో,ఎన్నో నియమాలతో నిర్వర్తించే ఈ అయ్యప్ప దీక్షను చేపట్టడం వలన ఆ స్వామి వారి కృపాకటాక్షాలు ఉంటాయని హరిహరసుతుడు అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలన్నారు.

# ఆర్థిక సంక్షోభంలోను అమలవుతున్న సంక్షేమ పథకాలు

**– పేదలపాలిట పెద్ద దిక్కుగా నిలిచిన సీఎం సహాయనిధి. పార్టీలకు అతీతంగా చెక్కులను పంపిణీ చేస్తున్నాం.**

**-62 మంది లబ్ధిదారులకు రూ.42 లక్షల చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాయిని.**

**తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 19**





గతపాలకుల హయాంలో జరిగిన ఆర్థిక సంక్షోభం వల్ల ప్రజలు ఇబ్బంది కలగకూడదని సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో జాప్యం చేయడం లేదని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.బుధవారం రోజున నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి గారితో కలిసి 11 వ మరియు 29 డివిజన్ వరంగల్ మండలానికి చెందిన 31 మంది లబ్ధిదారులకు రూ.42,59,096/–ల కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను మరియు మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. సహాయం అని కోరి క్యాంపు కార్యాలయం వచ్చిన ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా సీఎం సహాయనిధి,ఇతరత్రా సహాయం అందిస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. గతంలో పర్సంటేజ్ లేకుంటే పనులు కాకపోయేవి కానీ పారదర్శకంగా ప్రజా ప్రభుత్వంలో పనులు జరుగుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు ,లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి ( స్త్రీ శక్తి దివాస్)

**– ఆమనగల్లు ఏబీవీపీ శాఖ ఆధ్వర్యంలోలి**

**మనగల్లు నవంబర్ 19 తెలంగాణ పత్రిక**





స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని బాలికల ఉన్నత పాఠశాలలో జయంతి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రామలక్ష్మి మరియు ఏబీవీపీ విద్యార్థి నాయకులు మాట్లాడుతూ ఝాన్సీ లక్ష్మీబాయి చేసినటువంటి యుద్ధం గురించి, 1857 జరిగినటువంటి సిపాయి తిరుగుబాటులో వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి తమ ప్రాణాలను లెక్కచేయకుండా యుద్ధ సమయంలో తమ రాజ్యంలో ఉన్నటువంటి మహిళలకు యుద్ధ నైపుణ్యాలను నేర్పించడం జరిగిందన్నారు. మే 10 1857లో మీరాట్ లో భారత సిబ్బంది తిరుగుబాటులో మొదలైన బ్రిటిష్ వ్యతిరేకంగా ఇది మొదటి తిరుగుబాటులో నిలిచిందన్నారు. ఝాన్సీ లక్ష్మీబాయి కి మరో పేరు మణికర్ణిక అనే బిరుదు ఇవ్వడం జరిగిందిఅని వారు కొనియాడారు. ఈ కార్యక్రమాల్లో ఏబీవీపీ గ్రేటర్ హైదరాబాద్ కార్యవర్గ సభ్యులు పురుగుల శివ, ఏబీవీపీ రాష్ట్ర నాయకులు లండం మల్లేష్ , గోపి, గిరి, నరేష్, ఎడవల్లి అంజి, చెన్నంశెట్టి మల్లేష్, భాగవత్, సురేష్ నాయక్, నేనవత్, సుమన్ నాయక్ తరుణ్ రాథోడ్, లండం సాయి కూమార్, సాయి కిరణ్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఓవైపు కోతులు..మరోవైపు కుక్కలు

**-బయట ప్రయాణించాలంటే భయభ్రాంతులకు గురవుతున్న ప్రజలు**

**- నియంత్రణ చేపట్టాలని ప్రజల ఆవేదన**

**సదాశివనగర్, నవంబర్19(తెలంగాణ పత్రిక):**



సదాశివనగర్ మండలంలో పలు గ్రామాల ప్రజలు బయటకు రావాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు.వివిధ పనుల నిమిత్తం బయటకు రావాలన్నా, పోవాలన్నా కుక్కలు,కోతులు దాడి చేస్తాయని బెదిరి పోతున్నారు.ఒకటి రెండు కాదు పదుల సంఖ్యలో వీధులలో తిరుగుతూ ప్రజలపైకి దూకుతున్నా యి.దీంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు.అటవీ ప్రాంతాలలో ఉండాల్సిన కోతులు నివాస ప్రాంతాలకు వచ్చి గృహాల ను గుల్ల చేస్తున్నాయని మహిళలు అంటున్నారు.గతంలో ఇదేతరహాలో కోతులు తిరగ్గగా పంచాయితీ అధికారులు గ్రామాల్లో బోనులు ఏర్పాటు చేసి కొతుల బెడద నుండి విముక్తి కల్పించారు.కానీ ప్రస్తుతం గ్రామాల్లో మళ్లి కోతుల గుంపులు వచ్చాయి.ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు భయంతో బయటికి రాలేని పరిస్థితి ఉందంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకొవచ్చు.ఒక వైపు కోతుల బెడద అయితే మరో వైపు కుక్కల గుంపు తోడైంది.కుక్కలు కూడ పదుల సంఖ్యలో భౌ..భౌ.. అంటూ ప్రజలను పరుగులు పెట్టిస్తున్నాయి.ఇప్పటికే పలు గ్రామాల్లో కుక్క దాడిలో గాయాలైన ఘటనలు అనేకం ఉన్నాయి.అలాంటి ఘటనలు ఇక్కడ జరగకముందే అధికారులు స్పందించి కోతులను,కుక్కలను పట్టుకొని అటవీ ప్రాంతాల్లో వదిలేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.కుక్కలు గుంపులు, గుంపులుగా స్వైరవిహారం చేస్తూ చిన్నా పెద్ద అని తేడా లేకుండా దాడి చేస్తున్నా సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు.దీంతో రోడ్లమీద ప్రయాణించాలంటేనే ప్రజలు భయాభ్రాంతులకు గురవుతున్నారు.అధికారులు స్పందించి వాటి నివారణ కోసం చర్యలు తీసుకుని ప్రజలను కాపాడాలని వారు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# 'గ్రంథాలయాలు విద్యార్థుల మనోవికాస కేంద్రాలు!

**సదాశివనగర్, నవంబర్19(తెలంగాణ పత్రిక):**



పుస్తకం ఒక వ్యక్తి జీవితాన్ని మారిస్తే.. గ్రంథాలయం ఒక తరాన్ని ప్రభావితం చేస్తుందని సదాశివనగర్ మండల్ మర్కల్ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శోభారాణి అన్నారు.గ్రంథాలయ వారోత్సవాలను కళాశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పుస్తకం ఒక వ్యక్తి జీవితాన్ని మారిస్తే గ్రంథాలయం ఒక తరాన్ని ప్రభావితం చేస్తుందన్నారు.విజ్ఞాన కేంద్రాలుగా విరసిల్లుతున్న గ్రంథాలయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత పాఠకులందరిపై ఉందన్నారు.విద్యా,గ్రంథాలయం సమాజానికి రెండు కళ్ల లాంటివన్నారు.విద్యార్థుల వివిధ పోటీ పరీక్షల్లో పాల్గొన్నప్పుడే వారిలో దాగి ఉన్న ప్రతిభ వెలుగులోకి వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మీనా,లైబ్రరీయన్ కవిత,ఉపాధ్యాయుల,విద్యార్థులు పాల్గొన్నారు.

# "రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి!

**-జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి**

**సదాశివనగర్, నవంబర్19(తెలంగాణ పత్రిక):**



వ్యవసాయశాఖ జారీ చేసిన లైసెన్స్ కలిగిన డీలర్లతోనే విత్తనాలు కొనుగోలు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి తెలిపారు.విత్తనాలు కొనుగోలు విషయంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిడ్స్ షాప్ డీలర్,సహకార సంఘం సీఈఓలతో సమావేశం నిర్వహించినట్లు పేర్కొన్నారు.డీలర్ల వద్ద విత్తనం కొనుగోలు చేసే ముందు విత్తన కంపెనీ పేరు,విత్తన రకం,లాట్ నెంబరు,గడువు తేదీ,డీలరు సంతకం వంటి విషయాలు సరిచూసు కోవాలని సూచించారు.అలాగే లూజు విత్తనాలు,పగిలిన ప్యాకెట్లు,డబ్బాల విత్తనాలు కొనుగోలు చేయరాదని,విత్తన ప్యాకెట్లకు సీలు ఉందా,లేదా సరిచూసుకోవాలన్నారు.రైతులు నాణ్య మైన విత్తనాలను వాడి అధిక దిగుబడిని సాధించాలని ఆకాంక్షించారు.లైసెన్స్ లేకుండా ఎ వరైనా గ్రామాల్లో తిరుగుతూ బిల్లులు లేకుండా విత్తనాలను అమ్మితే వెంటనే వ్యవసాయ అధి కారులకు సమాచారం ఇవ్వాలన్నారు.అనంతరం కొనుగులు కేంద్రంలో సేకరించిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు రిజిస్టర్‌లో నమోదు చేయాలని ఆదేశించారు.కొనుగోలు కేంద్రంలో వచ్చిన వడ్లు, తేమ శాతం, నిర్వహిస్తున్న రిజిస్టర్లను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఏడిఏ సుధమాధురి,మండల వ్యవసాయ అధికారి ప్రజాపతి,విస్తీర్ణ అధికారి కవిత,సీఈఓలు నైముద్దీన్,విగ్నేష్ గౌడ్,భరత్,బైరేష్,విత్తన షాప్ డిలర్లు పాల్గొన్నారు.

# పీఎఫ్ డబ్బులను కార్మికులకు ప్రభుత్వం వెంటనే చెల్లించాలి

**– బి. మల్లేష్, తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (టి యు సి ఐ) జిల్లా ఉపాధ్యక్షులు.**



**తెలంగాణ దినపత్రిక : నవంబర్ 19.బోధన్ నియోజకవర్గం**

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలో బీడీ కార్మికులతో జరిగిన సమావేశంలో తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (టియుసిఐ) జిల్లా ఉపాధ్యక్షులు బి. మల్లేష్ కేంద్ర ప్రభుత్వం ఈపీఎఫ్ఓ ఆఫీసులో 33 లక్షల కోట్ల కార్మికుల పీఎఫ్ డబ్బులను ఆధార్లో ఉన్నటువంటి పేర్లు, వయసు కలవడం లేదని ఆపివేయడం దారుణమని, అట్టి కార్మికుల డబ్బులను వెంటనే చెల్లించాలని మీ మల్లేష్ డిమాండ్ చేశారు. ఆధార్ కార్డులు ప్రభుత్వం ఇవ్వనప్పుడు వారు పనిచేస్తున్న కంపెనీలలో కంపెనీ యజమానులు కార్మికుల పేర్లను, మారు పేర్లు (సర్ నేమ్ ), వయస్సు లను ఒక రకంగా రాశారని ప్రభుత్వం ఆధార్ కార్డులను ఇచ్చి నప్పుడు మరోరకంగా రాయడం మూలంగా అవి కలవడం లేదని కార్మికులు కష్టపడి పీఎఫ్ లో జమ చేసుకున్న ఇవ్వకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. అట్లాగే కార్మికుల సంక్షేమం కోసమని 20% షేర్ మార్కెట్లో కేంద్ర ప్రభుత్వం పెడుతూ గతంలో ఉన్న సంక్షేమ పథకాలను రద్దు చేయడం చాలా దారుణమని మండిపడ్డారు. కార్మికులకు ఈపీఎఫ్ పెన్షన్ కేంద్ర ప్రభుత్వం పెంచి ఇస్తామని పెంచకుండా మోసం చేస్తున్నదని తీవ్రంగా వ్యతిరేకించారు. కార్మికుల పెన్షన్ పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కె.రాజు, సి.హెచ్ అనిత,ఎస్. లక్ష్మి, నాగమణి, విజయ, రాజమణి, మమత, వసీమా, షబానా, రేష్మ, మైముదా,రజియా, పర్వాన, సల్మా, షాహిన్ బేగం మరియు అధిక సంఖ్యలో బీడీ కార్మికుల పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉపాధ్యాయుడికి ఘనంగా వీడ్కోలు కార్యక్రమం

**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) నవంబర్ 19**



జగిత్యాల పట్టణ పరిధిలోని టి ఆర్ నగర్ తెలుగు మీడియం హై స్కూల్లో స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న ఊటూరు మహేష్ కి పీజీహెచ్ఎం గా ప్రమోషన్ వచ్చిన సందర్భంగా తారకరామ నగర్ జడ్పీహెచ్ఎస్ తెలుగు మీడియం హై స్కూల్లో వీడ్కోలు సమావేశం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రస్తుత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, తారకరామా నగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జెల్ల రవీందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ క్రమశిక్షణకు మారు పేరు,విద్యాభివృద్ధికి నిదర్శనము, మంచి విద్యను బోధించే ఉపాధ్యాయుడు మహేష్ అని కొనియాడారు.పాఠశాల కమిటీ చైర్మన్ సరోజన,ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని,విద్యార్థులు వీడ్కోలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పంటలు ధ్వంసం చేసిన పందులు

**భీమారం, నవంబర్ 19, తెలంగాణ పత్రిక :**



భీమారంమండలంలోని నర్సింగాపూర్, పరిసర గ్రామాల్లో పందుల సంచారం రోజురోజుకు పెరుగుతోంది. రాత్రివేళ పొలాల్లోకి చేరిన పందులు పంటలను ధ్వంసం చేస్తుండడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంటలకు భారీ నష్టం కలుగుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కష్టపడి వేసిన పంటను కొద్ది రోజుల వ్యవధిలోనే పందులు నాశనం చేస్తున్నాయని రైతులు మండిపడుతున్నారు. పలుమార్లు గ్రామ పెద్దలు, రైతులు అటవీ శాఖ అధికారులకు సమస్య గురించి తెలియజేసినా ఇప్పటివరకు ప్రభావవంతమైన చర్యలు కనిపించలేదని రైతులు విమర్శిస్తున్నారు. పందుల వల్ల రాత్రివేళ పొలాల్లో కాపలాలు ఉంటున్న.. సమస్యలు పెరుగుతున్నాయని రైతులు చెబుతున్నారు. పందులను అదుపులోకి తెచ్చేలా వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖలకు రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



## శంషాబాద్ లో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు.

రాజేంద్రనగర్ ప్రతినిధి నవంబర్ 19 తెలంగాణ పత్రిక.



భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి భారతరత్న ఇందిరా గాంధీ జయంతి వేడుకలను శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్, శంషాబాద్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్ . మున్సిపల్ అధ్యక్షులు సంజయ్ యాదవ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు లలిత్ వర్రీ, నజీర్ భాయ్, బొబ్బిలి కృష్ణ . మండల పార్టీ ఉపాధ్యక్షులు రమేష్. బంగారం కుమార్ ఎంపీటీసీ అశోక్, ప్రవీణ్ యాదవ్, మిట్టు,పాల్సన్, గన్ని భాయ్, బండి పెంటన్న, అక్రమ్ భాయ్, మల్లేష్ యాదవ్, బబ్లూ, శేఖర్ శ్రీధర్ రమేష్, జగదీశ్ యాదవ్, మణి ఆదర్శ్ శ్రీనాథ్, అభిషేక్, సంపత్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్ వినోద్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు పాల్గొన్నారు.

## శాయంపేట ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నాం

-గతపాలనలో అభివృద్ధికి నోచుకోలేదు.గడిచిన రెండేళల్లో అత్యధిక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్నాం.





తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 19

గతపాలకుల పాలనలో అభివృద్ధికి నోచికోని 31 డివిజన్ శాయంపేటను గడిచిన రెండేళల్లో అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందు వరుసలో ఉంచుతున్నామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. బుధవారం రోజున నగర మేయర్ గుండు సుధారాణి తో కలిసి న్యూ శాయంపేట ప్రభుత్వ పాఠశాల ఆవరణలో రూ.60 లక్షలతో అంతర్గత రోడ్ల నిర్మాణనికి భూమి పూజా చేశారు. అభివృద్ధి పనులు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబధిత అధికారులని ఆదేశించారు. పూర్తి గ్రామీణ వాతావరణంలో ఉన్న డివిజన్ ని గతంలో ఎవరు పట్టించుకోలేదని గడిచిన రెండేళ్లలో అత్యధికంగా నిధులు కేటాయించామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మామిండ్ల రాజు, మాజీ కార్పొరేటర్ లు మోహన్ రావు, శివ శంకర్, డివిజన్ అధ్యక్షులు సురేందర్, సీనియర్ నాయకులు, కార్యకర్తులు మరియు అధికారులి పాల్గొన్నారు.

## స్థలం కేటాయింపుకై తహసిల్దార్ కి వినతి పత్రం అందజేత

చిట్యాల, నవంబర్ 19( తెలంగాణ పత్రిక):



మండలంలోని కైలాపూర్ గ్రామానికి చెందిన స్నేహ పరస్పర సహాయక - సహకార పొదుపు పరపతి సంఘం ఆధ్వర్యంలో తహసిల్దార్ ఇమామ్ బాబా షేక్ కు వినతి పత్రం అందజేశారు. పరపతి పొదుపు సంఘం భవన నిర్మాణానికి గ్రామ పరిధిలో ప్రభుత్వ స్థలమును కేటాయించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం అధ్యక్షురాలు ఆవుల భాగ్యలక్ష్మి, ప్రధానకార్యదర్శి చింతల శ్రావణి, కోశాధికారి మేకల పద్మ పాల్గొన్నారు.

## సెఫిగెట్ థర్డ్ ఫేస్ ఫలితాలలో కె ఆర్ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు.

కోదాడ : నవంబర్ 19 (తెలంగాణ పత్రిక)



ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించిన సిపిగెట్ థర్డ్ ఫేస్ ఫలితాలలో కెఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోదాడ విద్యార్థులు షేక్ షాహినా,బండావత్ అల్లాబి ఉస్మానియా యూనివర్సిటీ లోను మరియు ఎన్.వీరబాబు గౌడ్, మరియు డి.బద్రి కాకతీయ యూనివర్సిటీ, వరంగల్ లో మాస్టర్ ఆఫ్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్(యం యల్ ఐ యస్సీ) విభాగంలో పీజీ సీటును సాధించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చందా అప్పారావు కళాశాల విద్యార్థులను అభినందించారు, అదే విధంగా విద్యార్థులు ఈ కోర్సులో సీటు సాధించే విధంగా వారిని ప్రోత్సహించిన కళాశాల గ్రంధాలయ శాస్త్ర అధ్యాపకులు మరియు లైబ్రేరియన్ మాతంగి. యాకుబ్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలతో పాటు ప్రైవేటు రంగంలోనూ అపారమైన ఉద్యోగ అవకాశాలు గల లైబ్రరీ సైన్స్ కోర్సులో కళాశాల విద్యార్థులు సీటు సాధించడం అభినందనీయమని, లైబ్రరీ సైన్స్ కోర్సు చేయడం ద్వారా విద్యార్థులు జీవితంలో స్థిరపడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని విద్యార్థులు ఈ కోర్సును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సైదిరెడ్డి, నందిగామ నిర్మల కుమారి, శ్రీలత, రాజ్యలక్ష్మి,సుమా, సైదమ్మ, సైదులు, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మాయిలు రుద్రమాదేవిలా ఎదిగితే అణచివేతకు ఎక్కడా చోటు ఉండదు

-మహిళ కళాశలా ప్రిన్సిపాల్ లలిత..

హుస్నాబాద్. తెలంగాణ పత్రిక19.



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) హుస్నాబాద్ శాఖ ఆధ్వర్యంలో 'స్త్రీ శక్తి దివస్' సందర్భంగా సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅధితిగ మహిళ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లలిత మేడం గారు మాట్లాడుతూ భారత వీరనారి, అసమాన ధైర్యసాహసాల ప్రతీక రాణి ఝాన్సీ లక్ష్మీబాయి జీవితం, ఆమె నాయకత్వం, త్యాగం, మాతృభూమి పట్ల ఉన్న అపార భక్తిని స్మరించుకున్నారు. అమ్మాయిలలో ఉన్న ధైర్యం, ఆత్మవిశ్వాసం, నాయకత్వ గుణాలను వెలికితీయడం సమాజం బాధ్యతగా పేర్కొన్నారు. ప్రతి అమ్మాయి రుద్రమాదేవిలా ముందడుగు వేస్తే ౦ అణచివేత, వివక్ష, అన్యాయం అన్నీ తుడిచి పెట్టుకుపోతాయని తెలిపారు. అమ్మాయిల విద్య, రక్షణ, స్వీయాభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కంసాని రాకేష్ మాట్లాడుతూ భారతదేశం ఎందరో వీరులను, వీరమాతలను ప్రసవించిన పవిత్ర భూమి అని, ఆ గౌరవనీయులలో రాణి ఝాన్సీ లక్ష్మీబాయి అత్యున్నత స్థానంలో నిలిచిన వీరనారి అని పేర్కొన్నారు. 1857 స్వాతంత్ర్య సమరంలో ఆమె పోషించిన పాత్ర, బ్రిటిష్ అణచివేతకు ఎదురొడ్డి ప్రాణాలర్పించిన త్యాగం నేటి యువతకు శాశ్వత స్ఫూర్తి అన్నారు. రాణి లక్ష్మీబాయి ధైర్యం, నాయకత్వం, దేశభక్తి ప్రతి భారత యువతి–యువకుడు ఆకళింపు చేసుకోవాల్సిన విలువలు అని, స్వీయ బలం, స్వీయ రక్షణ, సమాజ సేవ పట్ల అవగాహన పెంపొందించడం స్త్రీ శక్తి దివస్ యొక్క ముఖ్య లక్ష్యం అని పేర్కొన్నారు. భారత సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర అపురూపమైందని, రుద్రమదేవి, చెన్నమ్మ, అహల్యాబాయి హెూల్కర్, రాణి దుర్గావతి వంటి వీరనారులను స్మరించుకుంటూ మహిళా శక్తి అపారమని అమ్మాయిలు రుద్రమాదేవిలా ఎదిగితే అణచివేత కు ఎక్కడ చోటు వుండదు అని అన్నారు, ఈ కార్యక్రమంలొ నగర కార్యదర్శి చరణ్, కళాశాల కార్యదర్శి అభినయ శ్రీ, నగర సంయుక్త కార్యదర్శి అంజి, విద్యార్థినిలు లావణ్య, అర్చన, మనస, సిరి, మరియు తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మాసం చివరి రోజు సందర్బంగా శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

-దేవాలయాన్ని సందర్శించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ శ్రీ రాగం నాగేందర్ యాదవ్.

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక నవంబర్ 19.





కార్తీకమాసం చివరి రోజును పురస్కరించుకుని శేరిలింగంపల్లి డివిజన్ లోగల రాజీవ్ గృహకల్ప శ్రీ షిర్డీ సాయిబాబా వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ శ్రీ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని బాబా వారిని దర్శించుకున్నారు. అనంతరం స్థానికవాసులతో కలిసి అభిషేకం, అర్చన కార్యక్రమాలలో పాల్గొన్నారు. స్వామివారికి ప్రత్యేక హారతి ఇచ్చి, ఆలయ పరిసరాల్లో కొంతసేపు భక్తులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ. కార్తీకమాసం ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలుస్తుందని, ఈ పవిత్ర నెలలో చేసే పూజలు ప్రతి ఇంటికి శాంతి, అభివృద్ధి, సౌభాగ్యాలను తీసుకు వస్తాయని పేర్కొన్నారు. కార్పొరేటర్ సొంత ఖర్చులతో నిర్మిస్తున్న దేవాలయాన్ని.. అభివృద్ధి సంబంధిత అంశాలను స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా, ఇటీవలే ఆలయ మిగిలిన అభివృద్ధి పనులపై ఆలయాన్ని సందర్శించానని తెలిపారు. వీటిని పరిశీలించి సాధ్యమైనంత త్వరగా మిగిలిన పనులను ప్రారంభిస్తానని వారికి భరోసా ఇచ్చారు. అనంతరం ఏర్పాటుచేసిన అన్నప్రసాద వితరణలో పాల్గొని భక్తులకు వడ్డించారు.ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, హరీ, ప్రవీణ్, వెంకటేష్, నాగరాజు, రమా, నాగేందర్, ఎల్లేష్, భాగ్యలక్ష్మి, లక్ష్మి, సుధారాణి, కుమారి, రోజరాణి, దేవి, రాంబాబు, మోహన్ రావు, భద్ర స్థానికవాసులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ సేవలు చిరస్మరణీయం

నార్సింగి నవంబర్ 19 తెలంగాణ పత్రిక



మెదక్ జిల్లా నార్సింగి మండలం శేరిపల్లి గ్రామంలో భారత మహిళా ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఇందిరా గాంధీ జీవితం ఎంతోమంది రాజకీయ నాయకులకు,మహిళా లోకానికి ఆదర్శం అని అన్నారు.సామాజిక, రాజకీయ,సాంస్కృతిక, ఆర్థిక రంగాల్లో రాణించిన ఇందిరా గాంధీ భారత దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటారని కొనియాడారు.భారత దేశ ప్రథమ మహిళ ఇందిరాగాంధీ ఉక్కు మహిళా,దేశ సేవకై తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయురాలు ఇందిరాగాంధీ అన్నారు.దేశంలో పేదరికం అంతమించేందుకు అనేక సంక్షేమ పథకాలను తెచ్చిన గొప్ప నాయకురాలనీ అని పేర్కొన్నారు.వారి కుటుంబం దేశ సేవలో అంకితభావంతో పని చేశారని ఆమె స్ఫూర్తితో ముందుకు సాగుతామన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు జంగర్ల గోవర్ధన్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు శ్రీరామ్ భారత్,మాజీ ఉప సర్పంచ్ చెప్యాల బాలాజీ,బాబు,జి లక్ష్మీ నరసింహులు,తాళ్ల చిన్నకృష్ణ గౌడ్,జయరాం గౌడ్,చెప్యాల వెంకటేశం,ఎన్ అశోక్, కే చిన్నబాబు,యూత్ నాయకులు ఎస్ బాలకృష్ణ గౌడ్,చెప్యాల విజయకుమార్,నర్సింలు,శంకర్ తదితరాలు పాల్గొన్నారు.

# వయో వృద్ధులు సమాజానికి జ్ఞాన బండాగారాలు

## పి ప్రావీణ్య జిల్లా కలెక్టర్

-కలెక్టరేట్లో ఘనంగా వయోవృద్ధుల వారోత్సవాలు

సంగారెడ్డి నవంబర్ 19 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....





వయోవృద్ధులు సమాజానికి జ్ఞాన బండాగారాలు అని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. బుధవారం సంగారెడ్డి కలెక్టరేట్లో జిల్లా మహిళా శిశు, వయోవృద్ధులు, వికలాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాలు 2025 ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ,అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన తో ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ... వయోవృద్ధులు మన సమాజానికి అపారమైన జ్ఞాన భాండాగారం. వారి అనుభవాలు, మార్గదర్శకాలు భవిష్యత్ తరాల నిర్మాణానికి దిక్సూచి లాంటివి అని అన్నారు. వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన చట్టాల పై సమగ్ర అవగాహన కల్పించాలని సంబంధిత శాఖల అధికారులు, సంఘాల ప్రతినిధులను ఆమె సూచించారు. వయోవృద్ధుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తీసుకు వచ్చిన వయోవృద్ధుల సంక్షేమ చట్టం 2007 జిల్లాలో పటిష్టంగా అమలు అవుతుందన్నారు ఈ చట్టం అమలు కోసం జిల్లా యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా ఈ చట్టం ద్వారా పరిష్కరించిన వివిధ కేసుల వివరాలను కలెక్టర్ వెల్లడించారు. వివిధ రంగాలలో పనిచేసిన వయోవృద్ధులు వారి అనుభవాలను భావితరాలకు అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలోనారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి , జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి లలిత కుమారి, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు వయోవృద్ధుల సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## సింగరేణి భవన్ ముట్టడించిన తెలంగాణ జాగృతి కవితక్క ను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

- గుంజపడుగు హరిప్రసాద్ జిల్లా అధ్యక్షుడు తెలంగాణ జాగృతి

కరీంనగర్ టౌన్,నవంబర్19(తెలంగాణ పత్రిక)



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం అనేక హామీలు ఇచ్చి అధికారం లోకి రాగానే వాటిని మర్చిపోయింది ముఖ్యంగా సింగరేణి మెడికల్ బోర్డు వెంటనే నిర్వహించి కార్మికులకు న్యాయం చేయాలని, అలియాస్ కార్మికులకి అవకాశం ఇవ్వాలని, సొంతంటి పథకం కచ్చితంగా అమలు చేయాలని, ఐటీ నిహాయింపు ఇవ్వాలని ఈరోజు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితక్క సింగరేణి కార్మికుల పక్షాన పోరాటానికి సిద్దపడి ఈరోజు సింగరేణి భవన్ ముట్టడించింది.కానీ ప్రభుత్వం పోలిసులను ఆడం పెట్టుకోని ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రభుత్వానికి తమ నిరసన తెలియజేయడం కోసం కవితక్క సింగరేణి కార్మికులను కలుపుకుని సింగరేణి భవన్ ను ముట్టడి చేస్తే అక్రమంగా అన్యాయంగా అరెస్టు చేసింది ఈ ప్రభుత్వం,జిల్లాలలో నిన్న రాత్రి నుండే సింగరేణి ఏరియాలలో వందల సంఖ్యలో జాగృతి, హెచ్. ఎమ్.యస్ కార్మిక సంఘాల నాయకులను పోలిసులు అరెస్టు చేసి స్టేషన్ తరలించాడన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.ప్రభుత్వం సింగరేణి కార్మికుల ఇబ్బందులను వారి సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నం చేయకుండా జాగృతి, నాయకులను అరెస్టు చేయడం అంటేనే వారి పిరికి తనానికి నిదర్శనం. ప్రభుత్వం జాగృతి నాయకులను అరెస్టు చేసిన చేసినంత మాత్రాన ఈ పోరాటం ఆగుతుంది అనుకుంటే ప్రభుత్వ యొక్క మూర?త్వామే అవుతుంది. కవితక్క అరెస్ట్ లకు భయపడే నాయకురాలు కాదు.కార్మికులకు న్యాయం జరిగే వరకు కవితక్క ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిందని తెలంగాణ జాగృతి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.

## గ్రంథాలయంలో ముగ్గులు మరియు మేహెంది పోటీ నిర్వహణ

సంగారెడ్డి నవంబర్ 19 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.......



జిల్లా గ్రంథాలయ సంస్థ, సంగారెడ్డి యందు 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఈరోజు జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు శ్రీ.అంజయ్య మరియు కార్యదర్శి శ్రీమతి.సి.వసుంధర గారి అధ్వర్యంలో నేడు "గ్రంథాలయంలో ముగ్గులు మరియు మేహెంది పోటీ" నిర్వహించడం జరిగింది. వివిధ కళాశాల, పాఠశాలల పెద్ద సంఖ్యలో విద్యార్థినులు హాజరయ్యారు. స్వర్గీయ ఇందిరా గాంధీ గారి జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. పోటీలో సీనియర్, జూనియర్ స్థాయిలలో హాజరైన విద్యార్థులు వారి ప్రతిభను ముగ్గుల మరియు మేహెంది పోటిలో ప్రదర్శించారు. అనంతరం న్యాయ నిర్ణేతలచే విజేతలను దశల వారిగా నిర్ణయించబడింది. వారం రోజుల పాటు చేపట్టిన జాతీయ గ్రంథాలయ వారోత్సవముల వివిధ పోటీలలో పాల్గొన్న విజేతలకు బహుమతుల ప్రధానం రేపు ముగింపు రోజున ఉదయం బహుమతి ప్రధానం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది,కళాశాల, పాఠశాలల ఉపాధ్యాయినులు హాజరయ్యారు. మరియు విద్యార్థిని,విద్యార్థులు, అధిక సంఖ్యలో పాల్గోన్నారు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

**-ఉభయ జిల్లాల్లో 125 మందికి లబ్ధి**

(తెలంగాణ పత్రిక నవంబర్ 19 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



ఖమ్మం: ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్య చికిత్స పొందిన పేదలను ఆర్థికంగా ఆదుకునేందుకు.. తన సిఫారసుతో మంజూరైన 125 సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి బుధవారం నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల క్యాంప్ కార్యాలయంలో పంపిణీ చేశారు. తద్వారా.. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల లబ్ధిదారులకు రూ.40లక్షల మేరకు లబ్ధి చేకూరింది. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. పేదల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం భరోసాగా నిలుస్తోందని అన్నారు. అత్యవసర వైద్య చికిత్సల కోసం ఇప్పటికే అనేకమందికి ఎల్ ఓ సి లు మంజూరు చేసామని పేర్కొన్నారు. అర్హులైన పేదలందరికీ.. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి లబ్ధి కలిగేలా కృషి చేస్తానని అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు మానుకొండ రాధాకిషోర్, మద్ది మల్లారెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, టీపీసీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, పలువురు కార్పొరేటర్లు, ప్రజా సంఘాల బాధ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మోడల్ పాఠశాల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తా

**-రేగోడు మండల యువ నాయకుడు చక్రపాణి.**

( తెలంగాణ పత్రిక రేగోడు)



పాఠశాల అభివృద్ధి కోసం తన వంతుగా కృషి చేస్తానని మండల యువ నాయకులు రేగోడు గ్రామానికి చెందిన చేన్నయ్య గారి చక్రపాణి అన్నారు. బుధవారం ఆయన బృందంతో కలిసి మోడల్ స్కూల్ ను సందర్శించారు , మోడల్ స్కూల్ లోని అక్షయపాత్ర భోజనాన్ని మోడల్ స్కూల్ తరగతి గదలను పరిశీలించారు. మోడల్ స్కూల్లో స్టేజి పైకప్పు నిర్మాణాన్ని తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేస్తానని అన్నారు. మోడల్ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు.

## ఘనంగా టీఎస్ యుటిఎఫ్ 12వ మండల మహాసభలు

**-ప్రభుత్వం ఎన్నికల హామీలు అమలు చేయాలి:టీఎస్ యుటీఎఫ్**

ఏన్కూర్ తెలంగాణ పత్రిక నవంబర్ 19:




కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయ,ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, బకాయిపడిన ఐదు డిఏలను,పిఆర్సీ నివేదికను తెప్పించుకుని వెంటనే అమలు చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు,బానోతు రాందాస్ లు డిమాండ్ చేశారు.ఏన్కూర్ స్థానిక మండల కేంద్రంలోని రైతు వేదిక (కూరపాటి పాండురంగయ్య ప్రాంగణంలో)మండల మహాసభలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2010 ఆగస్టు 23 ముందు నియామకం పొందిన ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని,నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలన్నారు. విద్యా కమిషన్ ద్వారా విద్యారంగంలో మార్పులు తీసుకురావాలన్నారు.ఈ - కుబేర్ లో ఉన్న పెండింగ్ బిల్లులను వెంటనే పరిష్కరించాలని కోరారు.అలాగే జిల్లా కార్యదర్శి డిఎస్. నాగేశ్వరరావు మాట్లాడుతూ కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టులు మంజూరు చేయాలని, గిరిజన సంక్షేమ శాఖలో పండిట్స్, పిఈటీ పోస్టులను అప్గ్రేడ్ చేస్తూ పదోన్నతులు కల్పించాలని,గిరిజన శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని, గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న సిఆర్టిలకు నెల నెల వేతనాలు చెల్లించాలని,సిఆర్టి ల, కేజీబీవీల సర్వీసును క్రమబద్ధీకరించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని,గురుకుల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఏన్కూరు మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బానోతు రామచంద్,ప్రధాన కార్యదర్శిగా మూడ్ పుల్లయ్య, ఉపాధ్యక్షులుగా వి.శ్రీదేవి, జె.పుల్లయ్య, కోశాధికారిగా బి. నరసింహారావు ఎన్నికైనారు. కార్యక్రమంలో లక్ష్మి కుమారి,రాఘవరావు, శంకర్రావు, ఎం. నాగేశ్వరరావు, శ్యాం కుమార్, హతిరామ్, చంద్ర ప్రకాష్,విజేత, అనసూయ, , నిర్మల, బి.నాగేశ్వరరావు, భావ్ సింగ్, భాస్కర్ రావు, , రమేష్, సదానందం, రవి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సమస్య నిర్మూలనకు అక్రమ కట్టడాలు తొలగించండి

**-కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి.**

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) నవంబర్ 19



పట్టణంలో భవన నిర్మాణ అనుమతులకు విరుద్ధంగా నిర్మించిన అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు.జిల్లా కేంద్రం గా మారిన్ తర్వాత స్థిర నివాసాలు,వాహనాల రద్దీ,జనాభా పెరిగింది అని,తద్వారా ట్రాఫిక్ సమస్య కూడా అంతే వేగంగా పెరుగుతుంది అని ఈ సందర్భంగా మాజీ మంత్రి తెలియజేశారు. కావున ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి అక్రమ కట్టడాలను తొలగించడం ఒక్కటే మార్గం అని ఈ సందర్భంగా కలెక్టర్ కి జీవన్ రెడ్డి వివరించారు.

## వెల్గటూర్ లో ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



వెల్గటూర్ నవంబర్ 19(తెలంగాణ పత్రిక)

రాష్ట్ర సంక్షేమ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాలమేరకు వెల్గటూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలెందర్ రెడ్డీ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 108వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళర్పించారు. ఈ కార్యక్రమంలో వెల్గటూర్ ఉమ్మడి మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పెద్దగోపతి గ్రామ సమస్యలపైఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డికి ఊటుకూరి రంజిత్ వినతి

అక్టోబర్ 19 కొనిజర్ల (తెలంగాణ పత్రిక)



కొణిజర్ల మండలం: పెద్ద గోపతి గ్రామ పంచాయతీ పరిధిలో ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డిని కలిసి గ్రామపంచాయతీలో ఉన్న కొన్ని సమస్యలను వినతి పత్రం ఇచ్చి గ్రామపంచాయతీలో ఉన్న ఎంపీ కి విన్నవిచ్చారు ఈ సందర్భంగా ఎంపీతో ఊటుకూరి రంజిత్ మాట్లాడుతూ పెద్దగోపతి గ్రామపంచాయతీలో ఉన్న ఎస్సీ కమ్యూనిటీ హాల్ సుమారుగా 2003 నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాలును పూర్తిచేసి ఎస్సీ కమ్యూనిటీ హాలును ఎస్సీ సహోదరులకు అందజేయక ఆ ఎస్సీ కమ్యూనిటీ హాల్ 18 లక్షలు పెట్టి కట్టించిన ఎస్సీ కమ్యూనిటీ హాలును వాడకంలోకి తేక ఎస్సీ కమిటీ హాలును అలాగనే వదిలేశారు తిరిగి గ్రామపంచాయతీలో ఉన్న ఎస్సీ కమ్యూనిటీ హాలును మరమ్మతులు చేసి ఆ కమ్యూనిటీ హాలును వాడకంలోకి తేవాలని ఇటీవల వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ దగ్గరికి కూడా ఈఅంశాన్ని తెలియజేశారు అదే విధంగా పెద్దగోపతి గ్రామపంచాయతీలో ఉన్న ఎస్సీ స్మశాన వాటికకు కాంపౌండ్ వాల్ మంజూరు చేయమని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డిని కోరిన కొనిజర్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊటుకూరి రంజిత్ కోరారు

## ఐకెపి కేంద్రాలను ప్రారంభించిన నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్



నల్లబెల్లి నవంబర్ 19 తెలంగాణ పత్రిక

నల్లబెల్లి మండలం నారక్క పేట రాంపూర్ మేడపల్లి గ్రామాలలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినారు ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్ ఇఫ్తార్ శేఖర్ గౌడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జ్యోతి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పురుషోత్తం సురేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బైరి మురళిచిట్యాల ఉపేందర్ రెడ్డి జంగిలి మోహన్ శ్రీపతి సుమన్ వంగర వెంకన్న దుద్యాల సంపత్ రావు వడ్లూరి రమేష్ పోగుల కుమారస్వామి రనిల్ మంద చింటూ కుంచాల రాజు బొంపల్లి శ్రీనివాస్ ఏపీఎం సుధాకర్ అధికారులు రైతులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## పెండింగ్ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కార్పొరేటర్ వినతి

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 19 తెలంగాణ పత్రిక




´టాన్చెరు డివిజన్ పరిధిలోని పలుకాలనీల్లో పెండింగ్‌లో ఉన్న కీలక అభివృద్ధి పనులను పూర్తి చేయడానికి అత్యవసర నిధులు మంజూరు చేయాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్‌ను పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయాన్ని సందర్శించి కమిషనర్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూఇటీవలి భారీ వర్షాల కారణంగా పటాన్చెరు డివిజన్‌లోని పలుకాలనీల్లో రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నాయని, గుంతలమయం అయ్యాయని తెలిపారు. వరద నీరు వెళ్లే మార్గాలు సక్రమంగా లేకపోవడంతో మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తూ కొన్ని ఇళ్లలోకి చేరిపోతుందని, దీనివల్ల ప్రజలు తరచూ ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. చిన్నారులు పాఠశాలలకు వెళ్లడంలో, వృద్ధులు రాకపోకల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ కాలనీవారీగా పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను కమిషనర్‌కు వివరించారు. బండగూడ, శాంతినగర్, శ్రీనగర్, గొల్లబస్తీ, ఆల్విన్ కాలనీ, %ాజ% బస్తీ ప్రాంతాల్లో కొత్త సీసీ రోడ్ల నిర్మాణం, జిల్లా పరిషత్ పాఠశాల మరియు జామియా మసీదు వద్ద సీసీ రోడ్డు%-%ప్లాట్‌ఫాం నిర్మాణం, సరాయి ప్రాంతంలోని యాదవ ఫంక్షన్ హాల్ ముందు మరియు చైతన్యనగర్‌లో వరదనీటి పైప్‌లైన్ పనులు అత్యవసరంగా చేపట్టాల్సి ఉన్నట్లు తెలిపారు. ఈ అన్ని అభివృద్ధి కార్యక్రమాలకు సుమారు రూ.5 కోట్ల అంచనా వ్యయం అవసరమవుతుందని, ప్రజల నిత్యజీవితానికి ఈ పనులు అత్యంత కీలకమైన నేపథ్యాన్ని పరిగణనలోకి తీసుకొని యుద్ధ ప్రాతిపదికన నిధులు మంజూరు చేయాలని కార్పొరేటర్ వినతిపత్రంలో కోరినట్లు తెలిపారు.

# మండల కేంద్రము లో నిర్లక్ష్యానికి గురైన ఇందిరాగాంధీ విగ్రహం

వాంకిడి, నవంబర్ 19 (తెలంగాణ పత్రిక):-



వాంకిడి మండల కేంద్రంలోని ఇందిరా నగర్ కాలనీ వద్ద ఉన్న ఇందిరాగాంధీ విగ్రహం రెండేళ్లుగా చెట్ల పొదల్లో నిర్లక్ష్యంగా పడిఉంది. జాతీయ రహదారి నిర్మాణ పనుల సమయంలో విగ్రహాన్ని అక్కడికి మార్చినప్పటికీ, ఇప్పటివరకు శాశ్వత స్థలం కేటాయించలేదు. మోరి పక్కన చెత్త మధ్య, ముళ్ల కంపలో బట్టతో కప్పబడి ఉంది. రెండేళ్లుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరాగాంధీ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తున్నప్పటికీ, విగ్రహ పున:ప్రతిష్టపై మాత్రం దృష్టి పెట్టలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. మహానాయకురాలు అయిన ఇందిరమ్మ విగ్రహాన్ని ఇలా నిర్లక్ష్యం చేయడం బాధాకరమని ఇందిరమ్మ రాజ్యంలోనే ఇందిరమ్మకు జాగ లేకపోవడం మండల అభిమానులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. విగ్రహానికి గౌరవం కల్పించే విధంగా శాశ్వత స్థలాన్ని కేటాయించి, త్వరితగతిన పునః ప్రతిష్ట చేయాలని వారు కాంగ్రెస్ నేతలకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కమ్మరిగూడెం గ్రామంలో నూతన అంగన్వాడి భవనం నిర్మించాలి

**-జి.ఎస్.పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర.**



వెంకటాపురం (తెలంగాణ పత్రిక) నవంబర్ 19

ములుగు జిల్లా వెంకటాపురం మండలం కమ్మరిగూడెం గ్రామంలో నూతన అంగన్వాడి భవనం నిర్మించలని జి.ఎస్.పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర..అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని కమ్మరిగూడెం గ్రామంలో జి.ఎస్.పి ముఖ్య కార్యకర్తల సమావేశం నాగరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి మాట్లాడుతూ బెస్త గూడెం గ్రామపంచాయతీ కమ్మరిగూడెం గ్రామంలో అంగనవాడి నూతన భవనం నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. చిన్న పిల్లలకు అంగనవాడి భవనం లేక చిన్నారులు చాలా ఇబ్బంది పడుతున్నారని అద్దె రూములో చిన్న పిల్లలకు బాలింతలకు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ప్రభుత్వ వెంటనే స్పందించి నూతన అంగన్వాడి కేంద్రాన్ని నిర్మించాలని ములుగు జిల్లా జిల్లా కలెక్టర్ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కను.ఈ సందర్భంగా కోరారు.అలాగే బెస్త గూడెం అంగన్వాడి కేంద్రాన్ని మరమ్మతులు చేయాలని ఆయన కోరారు. బెస్త గూడెం అంగనవాడి భవనం అంతా భవనాని మరమ్మతులు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఏజెన్సీ ప్రాంతమైన వెంకటాపురం మండల కేంద్రంలో అంగనవాడి కేంద్రాలు లేక అనేక రకములుగా చిన్నారులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో నాగరాజు అనీల్ వంశి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు.



సిరిసిల్ల ప్రతినిధి, నవంబర్ 19, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా దొమ్మటి నర్సయ్య మాట్లాడుతూ దివంగత మాజీ ప్రధాని ధైర్య సాహసాలతో ప్రధానమంత్రి పదవి నిర్వహించడం జరిగిందన్నారు ఎమర్జెన్సీ సమయంలో ఉక్కు మహిళగా పేరు పొందడం జరిగింది ప్రతి పేదవాడికి కూడు గుడ్డ ఇల్లు ఇవ్వాలని దృఢ సంకల్పంతో ముందుకు సాగడం జరిగింది. మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎస్కే సాబేరా బేగం వైస్ చైర్మన్ రామ్ రెడ్డి నాయకులు చెన్ని బాబు షేక్ గౌస్ వంగ గిరిధర్ రెడ్డి నంది కిషన్ బండారు బాల్ రెడ్డి మండే శ్రీనివాస్ ఎండి ఇమామ్ కదిరి శ్రీనివాస్ గౌడ్ రాజయ్య తదితరులు పాల్గొన్నారు

# క్రీడ రంగంలో విద్యార్థులు రాణించాలి

**-చింతకింది కుమారస్వామి జిల్లా ప్రధానకార్యదర్శి (బిసి హక్కుల సాధన సమితి)**

నల్లబెల్లి నవంబర్ 19 తెలంగాణ పత్రిక



నల్లబెల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 7-8 వ తరగతి చదువుతున్న హారిక మహాలక్ష్మి,అక్షితలు రన్నింగ్ లాంగ్ జంప్ ,షాట్ పుట్ లలో రాష్ట్ర స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు, బీసీ హక్కుల సాధన సమితి, తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయురాలు వసంత అధ్యక్షతన, జిల్లా పరిషత్ హైస్కూల్లో నిర్వహించిన సన్మాన సమావేశంలో బట్టు సాంబయ్య,పరికి కోర్నేలు తో కలిసి పాల్గొన్న కుమారస్వామి మాట్లాడుతూ ప్రభుత్వ విద్య పొందుతూ అథ్లెటిక్స్ లో జిల్లా స్థాయిలో రాణించి రాష్ట్రస్థాయికి ఎంపికైనటువంటి ముగ్గురు విద్యార్థులకు అభినందనలు తెలియచేసి శాలువాలు పూలమాలతో సన్మానించారు అనంతరం మాట్లాడుతూ నల్లబెల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గోల్డ్ మెడల్ సాధించిన హారిక సిల్వర్ మెడల్ సాధించిన మహాలక్ష్మి కాంస్య పథకం సాధించిన అక్షితలు చదువుతోపాటు క్రీడల్లో రాణించి రాష్ట్రస్థాయి జాతీయస్థాయి అంతర్జాతీయ స్థాయిలలో పోటీలలో పాల్గొని మన జిల్లాకు మన రాష్ట్రానికి చదువుతున్న నల్లబెల్లికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని అదేవిధంగా క్రీడల్లో రాణించాలని అన్నారు.బట్టుసాంబయ్య మాట్లాడుతూ ప్రభుత్వ విద్య పొందుతున్న విద్యార్థులు ఉన్నత ఉద్యోగాల్లో రాణించాలని తద్వారా చదువుతున్న పాఠశాలకు గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని పోటీ ప్రపంచంలో నిలదొప్పుకోవాలంటే మనకున్నటువంటి లక్ష్యాలను చేరుకోవాలంటే విద్య వినయం వివేకం తో ముందుకు సాగాలని, కన్న తల్లిదండ్రులకు గురువులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బీసి హక్కుల సాధన సమితి నాయకులు మామిళ్ల పెద్ద ఐలయ్య, దిండు భరత్ మహిళా సంఘాల సిఏ మనుగొండ ప్రసాద్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు రవి వసంత ప్రమోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పని చేస్తుంది

**-రైతులు ఆయిల్ ఫామ్ సాగు పంట తో అధిక లాభాలు పొందవచ్చు.**

**-ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా రైతులకు ఆయిల్ ఫామ్ సాగు పై అవగాహన.**

**-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

ఓదెల నవంబర్ 19 ( తెలంగాణ పత్రిక )





పెద్దపల్లి నియోజకవర్గంలోని ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో 72వ అఖిల భారత సహకార వారోత్సవాల సందర్భంగా ఆయిల్ ఫామ్ సాగు పై అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్యతిధిగా స్థానిక ఎమ్మెల్యే హాజరై ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించారు.ముందుగా సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి పుష్ప గుచ్ఛంతో ఎమ్మెల్యే విజయరమణరావును ఘనంగా స్వాగతం పలికారు. తదుపరి పోత్కపల్లి సింగిల్ విండో కార్యాలయంలో ఓదెల మండలంలోని పలు గ్రామాలకు సంబంధించిన 35 మంది కల్యాణ లక్ష్మి & షాదిముబారక్ లబ్ధిదారులకు ?35,04,060/- లక్షల రూపాయల విలువ గల చెక్కులను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి అందజేశారు అనంతరం ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.రైతుల అభివృద్ధే సహకార సంఘాల అసలైన లక్ష్యమన్నారు. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ సన్న, చిన్న కారుల రైతుల కోసం సహకార సంఘాలు ఏర్పాటు చేసి సబ్సిడీ ద్వారా విత్తనాలు, వ్యవసాయ పనిముట్లు అందించి రైతుల ఆర్థికంగా బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నాయన్నారు. రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేస్తే ఖర్చు తక్కువగా ఉండి ఆదాయం ఎక్కువగా వస్తుందని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఆయిల్ ఫామ్ మొక్కలను ఉచితంగా అందిస్తుందని 90 శాతం సబ్సిడీపై డిప్ ఇరిగేషన్ అందిస్తుందని పేర్కొన్నారు. చీడ పీడల బెడద ఉండదని తుఫాను లాంటి వాటిని సైతం తట్టుకుంటుందని, మొదటి మూడు సంవత్సరాలు అంతర్ పంటలు వేసుకోవచ్చు అని సూచించారు. రైతులు వరితో పాటు ఆరుతడి పంటలకు ప్రాధాన్యతను ఇవ్వాలని ఆరుతడి పంటల ద్వారా అధిక లాభాలు అర్జించవచ్చునని పేర్కొన్నారు. నిత్యం వరి వేయడం ద్వారా భూమిలో ఉన్న సారవంతం పూర్తిగా పోయి భూములు సౌడు భూములుగా మారుతున్నాయని అన్నారు. సేంద్రియ ఎరువుల ద్వారా భూములు సారవంతంగా మారే అవకాశాలు ఉన్నాయని అధిక యూరియా వాడడం ద్వారా దిగుబడులు సైతం తగ్గుతున్నాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం పత్తి రైతులు పండించిన పంటను రైతుల వద్ద నుంచి సిసిఎస్ ద్వారా 6,7 క్వింటాళ్ల పత్తి మాత్రమే తీసుకుంటామని నిబంధన పెట్టడం కేంద్ర ప్రభుత్వ నియంత్రణ పాలకు నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమ కోసం నిరంతరం కృషి చేస్తూ ఉంటే వ్యవసాయంపై అవగాహన లేని బిఆర్ఎస్ నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడితేనే జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని ప్రజలు ఓడించారని స్థానిక ఎన్నికల్లో సైతం బిఆర్ఎస్ పార్టీకి అదే గతి పడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, సహకార సంఘం జిల్లా అధికారి శ్రీమల, సింగిల్ విండో చైర్మన్లు ఆళ్ల సుమన్ రెడ్డి, ఓదెల ఆలయ చైర్మన్ చీకట్ల మొండయ్య కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మండలాల అధికారులు, రైతులు సింగిల్ విండో, మార్కెట్, ఓదెల ఆలయ కమిటీ డైరెక్టర్లు మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీ లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళలు పలు గ్రామాల ప్రజలు తదితరులుపాల్గొన్నారు.

# సిరిసిల్ల పద్మశాలి సంఘం నూతన కార్యవర్గానికి బండి సంజయ్ ఘన సన్మానం

తెలంగాణ పత్రిక సిరిసిల్ల



సిరిసిల్ల పద్మశాలి సంఘం నూతనంగా ఎన్నికైన కార్యవర్గంపై ప్రశంసల జల్లు కురిసింది. కేంద్ర హోంమంత్రిత్వ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గారు కరీంనగర్‌లోని తన నివాసంలో కార్యవర్గ సభ్యులను శాలువాలతో సత్కరించి ఆశీర్వదించారు. సంఘం ప్రజాసేవకు కొత్త దిశగా అడుగులు వేస్తుండటం పట్ల ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు అన్నల్ దాస్ వేణు, సిరిసిల్ల పద్మశాలి సంఘం అధ్యక్షుడు దూడం శంకర్, ప్రధాన కార్యదర్శి మండల సత్యం, ఉపాధ్యక్షులు మోర రవి, క్యాషియర్ యెల్లే శ్రీనివాస్ సహాయ కార్యదర్శి కోడం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. సిరిసిల్లలో పద్మశాలిల ఏకతా, అభివృద్ధి దిశగా ఈ కొత్త కార్యవర్గం పనిచేయాలని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# జగిత్యాల మున్సిపల్ కార్యాలయంలో సామాన్యులకు నో ఎంట్రీ..!

**నాయకులకు మాత్రం తలుపులు తెరిచే ఉంటాయ్**

**సామాన్యుల పరిస్థితి ఏంటి..?**

తెలంగాణ పత్రిక నవంబర్ 19 జగిత్యాల జిల్లా ప్రతినిధి:




జగిత్యాల మున్సిపాల్ కమిషనర్ ను కలవాలంటే సామాన్యులను గంటల తరబడి నిల్చోబేడుతున్నారు. కానీ రాజకీయ నాయకులకు మాత్రం తలుపులు తెరిచే ఉంటున్నాయ్. అయ్యో అంతే కాదండోయ్ వారికి కుర్చీలు వేసి మరి గంటల తరబడి మాట ముచ్చట్లు కబుర్లుతో సమయాన్ని వృధా చేస్తూ సామాన్య ప్రజలను అగ్రహానికి గురి చేస్తున్నారు. మున్సిపాల్ అధికారులార ఇదెక్కడి చట్టం అని మున్సిపల్ అధికారులను పట్టణ వాసులు నిలదీస్తున్నారు. ప్రజల సమస్యలను పట్టించుకునేది ఇక ఎవరని వాపోతున్నారు.

# పలు కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

తెలంగాణ పత్రిక ధర్మపేట నవంబర్ 19




దమ్మపేట మండలం గట్టుగూడెం గ్రామంలో కోటగిరి సత్యం బాబు సోదరుడు కోటగిరి నరసింహారావు అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలియజేశారు ఈ సందర్భంగా నరసింహారావు గారి నేత్రాలను నేత్రనిధికి దానం అందించినందుకు వారి కుటుంబాన్ని ప్రత్యేకంగా అభినందించారు అనంతరం ఏన్కూరు మండలం నాచారం గ్రామంలో వ్యాయామ ఉపాధ్యాయులు బొల్లి గోపాలరావు అమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి దశదిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళి అర్పించారు అనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న జిల్లా స్థాయి 69 వ అండర్ 14,17,19 విభాగాల రైఫిల్ షూటింగ్ స్టేట్ మీట్ పోటీలలో పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు...

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# ఉచిత చేప పిల్లల విడుదల చేసిన సంక్షేమ మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్





వెల్గటూర్ నవంబర్ 19(తెలంగాణ పత్రిక)

వెల్గటూర్ మండలం స్తంభంపల్లి గ్రామంలో గురువారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 100% సబ్సిడీపై ఉచిత చేప పిల్లల విడుదల కార్యక్రమంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా అధికారులతో కలిసి పాల్గొనీ చేప పిల్లలను గ్రామ చెరువులో నేరుగా విడుదల చేశారు. అనంతరం వెల్గటూర్ మండలానికి చెందిన 29 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన ప్రొసీడింగ్స్ను అధికారులతో కలిసి అందజేసారు.కార్యక్రమానికి ముందుగా మంత్రి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ,"మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో చేపల పెంపకం కీలక పాత్ర పోషిస్తోంది. అందుకే ప్రభుత్వం 100% సబ్సిడీతో చేప పిల్లలను పంపిణీ చేస్తోంది. చెరువుల పునరుద్ధరణ, నీటి నిల్వ సామర్థ్యాల పెంపు, మార్కెట్ సదుపాయాల విస్తరణఈ దిశగా అన్ని చర్యలు తీసుకుంటున్నాం" అని తెలిపారు.మత్స్యకార కుటుంబాల ఆదాయాన్ని పెంచేందుకు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రతి గ్రామానికి విస్తరిస్తాం.స్తంభంపల్లి గ్రామం మత్స్యోత్పత్తిలో మరింత అభివృద్ధి చెందాలని ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుంది" అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వాడ బలిజ కులస్తులకు కుల సర్టిఫికెట్ వెంటనే ఇవ్వాలి

-తెలంగాణ వాడ బలిజ రాష్ట్ర సేవా సంఘం అధ్యక్షుడు దర్ర దామోదర్, డిమాండ్ చేశారు.

వెంకటాపురం (తెలంగాణ పత్రిక) నవంబర్ 19



తెలంగాణ రాష్ట్ర వాడబలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లాలో వాడ బలిజలందరికీ కుల సర్టిఫికెట్లు ఇవ్వాలని స్థానిక ఎమ్మార్వో రఫతుల్ల హుస్సేన్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా దర్ర దామోదర్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మరియు మల్లికార్జున రావు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడిచిన మంచిర్యాల జిల్లాలో ఉన్న వాడబలిజ కుల సభ్యులకు ఓడ బలిజ అనే సర్టిఫికెట్ ఇవ్వకుండా ఓడ బెస్తాన్ని సర్టిఫికెట్ ఇవ్వడం సరికాదని తెలంగాణ రాష్ట్ర అంతట అన్ని జిల్లాల్లో ప్రతి మండలాల్లో వాడబలిజ కుల సర్టిఫికెట్ ఇస్తున్నప్పుడు మంచిర్యాల జిల్లాలో మాత్రం ఎందుకు ఇవ్వడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు పక్కనే ఉన్నటువంటి కొమరం భీం జిల్లాలోని కావటాల మండలంలో కూడా వాడబలిజలగా సర్టిఫికెట్లు ఇచ్చినప్పుడు ఇక్కడ ఎందుకు ఇవ్వరని నిలదీశారు పక్కనే ఉన్నటువంటి జిల్లాల్లోని మండలాల వారిగా వెరిఫికేషన్ చేసుకొని జీవో నెంబర్ 33 బై 14 ప్రకారం అధికారులు పరిశీలించి ఇకముందు అయినా వాడ బలిజ సర్టిఫికెట్లు ఇవ్వాలని తెలియజేశారు లేనియెడల త్వరలో జిల్లా,రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మార్వో , కలెక్టరేట్ ఆఫీస్ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో గాని, తెలంగాణ వచ్చిన తర్వాత కానీ ప్రతి బీసీ కులాల జీవో కాఫీ సీరియల్ నెంబర్ వన్ లో నాలుగవ పేరుగా వాడబలిజ ఉందని అన్నారు. ఇంతవరకు కుల సర్టిఫికేట్ ఇవ్వలేదంటే ఎంత వెనుకబడి ఉన్నామో అర్థం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు వెంటనే స్పందించి వాడ బలిజలకు కుల ధ్రువీకరణ సర్టిఫికెట్లు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తోట మల్లికార్జునరావు , బోడంకి చందు వాడబలిజ సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి, గార శంకర్ రాష్ట్ర నాయకులు, బోడెంకి మహేష్ జిల్లా అధ్యక్షులు, గగ్గూరి రాజన్న కోశాధికారి, వాజేడు మండల అధ్యక్షులు గార నాగార్జున, ములుగు జిల్లా అధికార ప్రతినిధి బద్ది ఆదినారాయణ వాజేడు మండల అధికార ప్రతినిధి బొల్లె ఆదినారాయణ, గగ్గూరి సత్తన్న పట్టణ అధ్యక్షులు మంచిర్యాల, నాయకులు పానెం సుధాకర్, నాగుల రమేష్, గంప నాగేష్, సూరం రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# పొల్యూషన్ పై అవగాహన ర్యాలీ నిర్వహించిన విద్యోదయ విద్యాసంస్థలు

హుజురాబాద్ నవంబర్ 19 (తెలంగాణ పత్రిక)

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని విద్యోదయ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ,5 పొల్యూషన్, బిప్లాస్టిక్ తగ్గింపు, స్వచ్ భారత్, హెల్మెట్ వినియోగం డ్రంక్ అండ్ డ్రైవ్ ర్యాలీ నిర్వహించడం వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ విద్యార్థిని, విద్యార్థులు ఫ్లెక్సీలను ప్లకార్డ్ లను ప్రదర్శిస్తూ విద్యోదయ పాఠశాల నుండి గాంధీ చౌక్ వరకు ర్యాలీలో పాల్గొనడం జమ్మికుంట గాంధీ చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ, "పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత. ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటిస్తే ఎన్నో ప్రమాదాలు నివారించవచ్చు. హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనం నడపకపోవడం మన జీవన రక్షణకే" అని ప్రజలకు అవగాహన కల్పించారు.అలాగే మండల విద్యాధికారి హేమలత మాట్లాడుతూ, "విద్యార్థులు చిన్న వయస్సులోనే సమాజానికి ఉపయోగపడే విలువలను నేర్చుకుంటూ ఇలాంటి కార్యక్రమాల్లో అభినందనీయం.పాల్గొనడం పర్యావరణ పరిరక్షణ, బాధ్యతాయుత పౌరసత్వం గురించి ప్రతి ఇంటికి ఈ సందేశం వెళ్లేలా చూడాలి" అని అన్నారు. అలాగే పాఠశాల కరస్పాండెంట్ ఆర్యన్ కౌశిక్ విద్యోదయ




మాట్లాడుతూ, "సమాజాభివృద్ధికి తోడ్పడే విలువలను విద్యార్థుల్లో పెంపొందించడం మా పాఠశాల ప్రధాన లక్ష్యం. ఈ అవగాహన ర్యాలీ ద్వారా పిల్లలు నేర్చుకునే సందేశాలు భవిష్యత్తులో భారత పౌరులుగా వారిని మరింత బాధ్యతాయుతంగా తీర్చిదిద్దుతాయి. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడం మాకు సంతోషాన్ని మరియు పాఠశాల గౌరవాన్ని పెంచాయని తెలిపారు.

# క్రీడల్లో మెరిసిన గీతం విద్యార్థులు

-బంగారు, రజత పతకాలతో ప్రతిభ చాటిన యువ ప్రతిభలు

-అభినందించిన గీతం ఉన్నతాధికారులు

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 19 తెలంగాణ పత్రిక




హైదరాబాద్ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి చెందిన విద్యార్థులు ఇటీవల వివిధ క్రీడా విభాగాల్లో తమ ప్రతిభను చాటుతూ పతకాల పంట పండించారు. రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో అద్భుత ప్రదర్శనతో విజేతలుగా నిలిచి గీతం విశ్వవిద్యాలయానికి కీర్తిని తెచ్చిపెట్టారు. చెన్నైలోని జేఎన్ఎల్ఎస్ వేదికగా జరిగిన చీఫ్ మినిస్టర్స్ ట్రోఫీ గేమ్స్ రాష్ట్రస్థాయి పోటీల్లో సీఎస్ఈ మొదటి సంవత్సరం విద్యార్థి మందలపు శ్రీకాంత్ స్ట్రీట్ ఫైటర్-6 ఈవెంట్లో రజత పతకాన్ని సాధించారు. అదే విధంగా, హైదరాబాద్ హైటెక్ సిటీలో నిర్వహించిన వీవైబీ యాక్టివ్ సీనియర్ టోర్నమెంట్ 2025%-%26 బ్యాడ్మింటన్ పురుషుల సింగిల్స్ విభాగంలో బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థి రుషికేశ్ మార్గా బంగారు పతకాన్ని గెలుచుకున్నారు. ఇదే టోర్నమెంటులో బీబీఏ (ఎఫ్ఎం) తొలి ఏడాది విద్యార్థి ఆయుష్ తో కలిసి పురుషుల డబుల్స్ విభాగంలో రజత పతకం కైవసం చేసుకున్నారు. ఇక మరో ముఖ్య విజయంగా, బీ.ఆర్క్. మొదటి సంవత్సరం విద్యార్థిని ఆశ్రిత రాజు దాట్ల, భారతీయ పికిల్‌బాల్ జాతీయ పోటీల్లో 18 ఏళ్ల బాలికల రాష్ట్ర జట్టు ఈవెంట్లో బంగారు పతకాన్ని సాధించి ప్రత్యేకంగా నిలిచింది. ఈ విజయాల నేపథ్యంలో గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ %ఒ% డీన్-కోర్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ వి.ఆర్. శాస్త్రి, క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, క్రీడా విభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎం. నారాయణరావు చౌదరి విజేతలను అభినందించారు. విద్యార్థుల కృషి, నిబద్ధత, క్రీడా నైపుణ్యాన్ని వారు ప్రశంసించారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు, క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు గీతం చేస్తున్న కృషికి ఈ విజయాలు నిదర్శనమని విశ్వవిద్యాలయ అధికారులు పేర్కొన్నారు.

# గుంతలు దారితో ఆందోళన

కొడిమ్యాల, నవంబర్ 19, తెలంగాణ పత్రిక



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం ప్రధాన రహదారి నల్లగొండ గ్రామంలో రోడ్డు గుంతలు పడ్డాయి మధ్యలో గుంతలు పడి ప్రమాద కరంగా మారింది. ఈ దారి గుండా నిత్యం వేల సంఖ్యలో వాహ నాలు రాకపోకలు సాగి స్తుంటాయి. ఈ మార్గంలో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. ఎలాంటి ప్రమాదం జరగక ముందే సంబంధిత అధికారులు స్పందించి దారిని మరమ్మతులు చేయాలని వాహనదారులు కోరుతున్నారు."

# డిస్ నాయుడు తల్లి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివలర్పించినా

-కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర నాయకులు,ఎడవల్లి కృష్ణ



కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 19 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ డిష్ నాయుడు తల్లి యాచర్ల పైడితల్లి స్వర్గీయులైనారు, ఇట్టి విషయం తెలిసిన వెంటనే రాష్ట్ర నాయకులు ఎడవల్లి కృష్ణ, పార్ధివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివలర్పించి కుటుంబసభ్యులను ఓదార్చారు ఇట్టి కార్యక్రమములో పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు కట్ట సోమయ్య, బండి అంజయ్య, శేఖర్, బోస్ బాబు, ముత్యాల రమణ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరా గాంధీ 108వ జయంతి వేడుకలు



మణుగూరు నవంబర్19, తెలంగాణ పత్రిక:

మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ గాంధీ108 వ జయంతి వేడుకలు అంబేద్కర్ సెంటర్లోని రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గురజాల గోపి ఆదేశాల మేరకు బుధవారం రేణుకా చౌదరి క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశసేవకై తన జీవితాన్నే అంకితం చేసిన ఉక్కు మహిళ దేశ ప్రథమ మహిళా ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరా గాంధీ అని గుర్తు చేశారు. కార్యక్రమంలో మహిళ సభ్యులు వసంత, శ్యామల, రేణుక, శైలజ, పార్వతి, సత్యనారాయణ, పెయింటర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై కలెక్టర్ ను కలిసిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్



సంగారెడ్డి నవంబర్ 19 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి......

సంగారెడ్డి జిల్లా, జైరాబాద్ నియోజకవర్గం లోని పలు సమస్యలు పరిష్కారం కోరుతూ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ బుధవారం కలెక్టర్ ప్రావీణ్యం కలెక్టర్ కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. నియోజకవర్గంలోని నెలకొన్న తాగునీటి సమస్య, పెండింగ్ లో ఉన్న రోడ్లకు మరమ్మత్తులు చేయించాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఫసల్వాది ,కంది, ఆరుట్ల, ఇంద్రకరణ్ గ్రామాల్లో ల్యాండ్ పోలింగ్ కింద భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. భూములు కోల్పోయిన రైతులకు పదేపదే కోరడమేమనగా కలెక్టర్ గారికి ఎన్నోసార్లు విన్నవించిన పట్టించుకోవడంలేదని ఇలాంటి అప్పుడు మరో మారు ఆమెకు వినతిపత్రం ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిసి తెలియజేయడం జరిగినది. రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించి విధంగా పనిచేయాలని ఆయన సూచించారు. లేని ఎడలో రైతులు అందరు కలిసి కలెక్టర్ ఆఫీస్ వద్దకు వచ్చి ధర్నాలు చేపట్టే పరిస్థితిలో ఉన్నారని అలాంటప్పుడు ధర్నాలు లేకుండా ప్రజలకు నేరుగా మేలు చేసే విధంగా ఉంటే సానుకూలంగా స్పందించి వారి పనులు చేపిస్తే సరిపోతుందని ఆయన తెలియజేశారు.

## కార్తీక మాసం స్వామివారి హుండీ ఆదాయం.



మణుగూరు నవంబర్ 19, తెలంగాణ పత్రిక..

మణుగూరు మండలానికి చెందిన ప్రాచీన స్వయంభు శ్రీ శ్రీ నీలకంటేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక మాసంలో అశేష భక్తులు స్వామివారిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. ఈ సందర్భంగా బుధవారం దేవస్థానం ప్రాంగణంలో దేవాదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో భక్తులు సమర్పించిన హుండీ కానుకల లెక్కింపు కార్యక్రమం జరిగిందని కార్య నిర్వహణ అధికారి ఎన్ శేషయ్య ఒక ప్రాంతంలో తెలిపారు. కార్తీక మాసం సందర్భంగా స్వామివారికి భక్తులు కానుకల రూపంలో చెల్లించుకున్న కానుకలను లెక్కించగా నోట్ల రూపంలో రూ 1,34,930, కాయిన్స్ రూపంలో రూ 21, వేల 392 రూపాయలు, మొత్తం రూ 1లక్ష 56 వేల,322 రూపాయల ఆదాయం సమకూరిందని పేర్కొన్నారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎన్ శేషయ్య, దేవాదాయ శాఖ కొత్తగూడెం డివిజన్ పరిశీలకులు పి.బెల్ సింగ్, దేవస్థానం చైర్మన్ కూచిపూడి వెంకటేశ్వరరావు, కమిటీ సభ్యులు, భక్తులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పిఎ సి ఎస్ చైర్మన్గా మళ్లీ రాజు యాదవ్ పదవి బాధ్యతలు స్వీకరణ

(తెలంగాణ పత్రిక రేగోడు నవంబర్ 19: )




పిఎసిఎస్ చైర్మన్గా బుధవారం రాజు యాదవ్ పదవి బాధ్యతలు చేపట్టారు . ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ రాజు యాదవ్ మాట్లాడుతూ డి సి ఓ ఆర్డర్ కాపీ ఇవ్వడంతో బుధవారం మళ్లీ పిఎసిఎస్ చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించినట్లు రాజు యాదవ్ తెలిపారు.

## ఇన్కమ్ ట్యాక్స్ అధికారుల రాక ... కిరాణా దుకాణాలు బంద్

ముధోల్:19నవంబర్(తెలంగాణ పత్రిక)




మండల కేంద్రమైన ముధోల్ లో ఇన్కమ్ ట్యాక్స్ అధికారులు ఆయా దుకాణాలు తనిఖీలను చేపట్టేందుకు వచ్చారు. దీంతో ఇన్కమ్ టాక్స్ అధికారులు దుకాణాల్లో తనిఖీలు నిర్వహించడానికి వస్తున్న విషయాన్ని తెలుసుకున్న కిరాణా తోపాటు తదితర దుకాణాల యజమానులు ముందస్తుగా బంద్ చేశారు. సుమారు మండల కేంద్రంలో సుమారు 14 కిరాణా దుకాణాలు ఉన్నాయి. అయితే మధ్యాహ్నం ఒంటి గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు దుకాణాలు మూసి ఉండడంతో సామాగ్రిని కొనుగోలు చేసేందుకు వచ్చిన ప్రజలు వెనుదిరిగారు. ఏది ఏమైనాప్పటికీ ముందస్తుగా ఇన్కమ్ ట్యాక్స్ అధికారులు వస్తున్న విషయాన్ని తెలియడంతో కిరాణా దుకాణ యజమానులలో గుబులు పుట్టింది.

## అయ్యప్పలకు అన్నదానం మహాభాగ్యం : పర్స శ్యామ్‌రావు

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 19 తెలంగాణ పత్రిక



తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామి దేవస్థానంలో అయ్యప్ప మాలధారణ చేసిన భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని సంగారెడ్డి జిల్లా డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పర్స శ్యామ్‌రావు నేతృత్వంలో నిర్వహించారు. పర్స కుటుంబ సభ్యులు విశేషంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పర్స శ్యామ్‌రావు మాట్లాడుతూ తమ కూతురు అఖిల శివ దంపతులు నిండుకొండ్లుగుండా ఆయురారోగ్యాలతో జీవించాలని, అలాగే తమ్ముడు కూతురు శివాని జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయడం మహోన్నతమైన పుణ్యకార్యమని, భక్తులకు సేవ చేయడం ద్వారా అపారమైన ఆధ్యాత్మిక ఆనందం లభిస్తుందని అన్నారు. ఇందిరా గాంధీ జన్మదినం, శివాని పుట్టినరోజు ఒకే రోజు రావడం సంతోషకరమని పేర్కొన్నారు. భగవంతుని కృపతో ప్రజలందరికీ శాంతి, ఆయురారోగ్యాలు కలగాలని అయ్యప్ప స్వామిని ప్రార్థించారు. కార్యక్రమంలో గురుస్వాములు మల్లేపల్లి బుచ్చిరెడ్డి, స్వామి ప్రభూచారి గురుస్వామి సహా పెద్ద సంఖ్యలో అయ్యప్ప భక్తులు పాల్గొని సేవ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వాణీనికేతన్ హైస్కూల్లో మాక్ పోలింగ్ నిర్వహణ

ఇల్లంతకుంట, నవంబర్ 19 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వాణీనికేతన్ హై స్కూల్లో విద్యార్థుల్లో ఎన్నికల ప్రక్రియపై అవగాహన పెంపు కోసం మాక్ పోలింగ్ను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం విధులు, ఎన్నికల నిర్వహణ విధానాలపై విద్యార్థులకు తెలుసుకునే అవకాశం కల్పించే ఉద్దేశంతో మాక్ పోలింగ్ ఏర్పాటు చేశామని తెలిపారు.విద్యార్థులు హెడ్‌గర్ల్, హెడ్‌బాయ్ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించారు. ఈ ఎన్నికల నిర్వహణలో ఎన్నికల అధికారులుగా 10వ తరగతి



విద్యార్థులు అలీనా, రేష్మ, వైష్ణవి, జీవిక, 9వ తరగతి విద్యార్థిని రక్షిత బాధ్యతలు నిర్వహించారు.ఈ మాక్ పోలింగ్‌లో హెడ్‌గర్ల్‌గా ఎలుక వైష్ణవి, హెడ్‌బాయ్‌గా అంతగిరి చరణ్ తేజ ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనిధి,



ఉపాధ్యాయులు శ్రీనివాస్, రాజు, సంతోష్, రమేష్, తిరుపతి, సుమంగళి, శోభ, రేఖ, మహాలక్ష్మి, లావణ్య, సునంద, మౌనిక, రేణుక, కళ్యాణి, శామీమా, జలజ, శాంత, పద్మ, సునీత, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# గుంతలరోడ్లకు వెంటనే మరమ్మత్తులు చేపట్టండి

– టీఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

– ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసన తెలిపి వినతి పత్రం అందజేత

పినపాక, నవంబర్ 19,తెలంగాణ పత్రిక

పినపాక మండల వ్యాప్తంగా 23 గ్రామపంచాయతీలలో గుంతలరోడ్లకు వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని పినపాక బీఆర్ఎస్ పార్టీ



మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. బుధవారం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపుమేరకు మండల అధ్యక్షులు సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసన తెలియజేశారు. అనంతరం ఎంపీడీవో సంకీర్త్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాంధీ, భవాని శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ అభివృద్ధి పనులపై కార్పొరేటర్ సమీక్ష సమావేశం

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 19 తెలంగాణ పత్రిక

రామచంద్రపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీలోని కార్పొరేటర్ కార్యాలయంలో ఈరోజు జిహెచ్ఎంసి అన్ని విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు, రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ డివిజన్ పరిధిలో జరిగిన మరియు జరగాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు. సానిటేషన్, సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, గాంధీ బాలవిహార్ పార్క్ అభివృద్ధి, మయూరి నగర్ థీమ్ పార్క్, రిటైనింగ్ వాల్స్, కంపౌండ్ వాల్స్, హిందూ మరియు క్రిస్టియన్ శ్మశానవాటికల అభివృద్ధి, మైనారిటీ అభివృద్ధి పనులు, ఓపెన్ డ్రైన్స్, స్టోమ్



వాటర్ డ్రైన్స్, రాయసముద్రం చెరువు అభివృద్ధి, స్ట్రీట్ లైట్స్ మెరుగుదల, దోమల నివారణ చర్యలు, విద్యుత్ సంబంధిత సమస్యలు వంటి అంశాలపై అధికారులు వివరాలు అందించారు. ఈ పనులు ఎక్కడా ఆగకుండా వేగవంతంగా పూర్తి చేయాలని కార్పొరేటర్ పుష్పనగేష్ సూచించారు. అలాగే రానున్న డిసెంబర్ తొలి వారంలో మేయర్, కమిషనర్, మంత్రులు, ఎమ్మెల్యేల సమక్షంలో ప్రధాన అభివృద్ధి పనులు ు చెరువు సుందరీకరణ, మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్, మీట్ మార్కెట్, గాంధీ బాలవిహార్ పార్క్, కాకతీయ నగర్ పార్క్, మయూరి నగర్ పార్క్, సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు ు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఇందుకోసం సంబంధిత విభాగాలు ముందస్తు ఏర్పాట్లను వేగవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఏఎంవోహెచ్ విజయమోహన్, ఈఈ సురేష్, డిఈ కృష్ణవేణి, ఏఈ లిఖిత, జలమండలి డిజిఎం శివకృష్ణ, మేనేజర్ లోకేష్, ఏఈ తిరుపతయ్యతో పాటు కాలనీ అధ్యక్షులు రఘురాం రెడ్డి, వీర్శెట్టి, మాధవ రెడ్డి, అమృత్ సాగర్, కలీం తదితరులు పాల్గొన్నారు.

# గుంతలు పడ్డ రోడ్లు బాగు చేయాలని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన



-కొత్తగూడెం కార్పొరేషన్లో సమస్యలు పరిష్కరించాలని వినతి

-గుంతలమయమైన రోడ్లను బాగు చేసి, కొత్తగూడెం కార్పొరేషన్లో సమస్యలు పరిష్కరించాలి

– మాజీ మున్సిపల్ చైర్ పర్సన్, కాపు సీతాలక్ష్మి

కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 19 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, గత మూడు నెలల కాలం నుంచి భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా గుంతలమయమైన రోడ్లను బాగు చేయాలని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టడం జరిగిందని కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. బుధవారం పార్టీ శ్రేణులతో కలిసి రామవరం గోధుమ వాగు బ్రిడ్జి మీద నిరసన తెలిపారు. పాడైన రోడ్లు బాగు చేయాలని నినాదాలు చేశారు.



అనంతరం కొత్తగూడెం కార్పొరేషన్ మేనేజర్ ప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు. (కమిషనర్ అందుబాటులో లేకపోవడంతో) సీతాలక్ష్మి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆదేశాల మేరకు స్థానిక ఎన్నికల పార్టీ ఇంచార్జి వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు సూచనల మేరకు నిరసన కార్యక్రమం చేపట్టామని తెలిపారు. రోడ్లు బాగు చేయాలని అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినా అధికారుల తీరులో మార్పు రావడం లేదని మండిపడ్డారు. కొత్తగూడెం వ్యాప్తంగా ఎక్కడ గుంతలకు మరమ్మతులు చేసిన దాఖలాలు లేవన్నారు. తక్షణమే కొత్తగూడెం కార్పొరేషన్ వ్యాప్తంగా గుంతలు పడ్డ రోడ్లను బాగు చేయాలని



డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేయాలని, రామవరంలోని శ్రీ రామచంద్ర డిగ్రీ కళాశాల పార్కును అభివృద్ధి చేయాలని కోరారు. కార్పొరేషన్ పరిధిలో కోతులు, కుక్కల బెడద తగ్గించాలని తెలిపారు. రామవరం వనమా పార్కు నేమ్ బోర్డును సరి చేయాలని, పర్యవేక్షణ లోపం కారణంగా మరుగున పడ్డ మరుగుదొడ్లకు మరమ్మతులు చేయాలని స్పష్టం చేశారు. కార్పొరేషన్ వ్యాప్తంగా పాడయిన చోట స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని, మిషన్ భగీరథ పైప్ లైన్ కోసం తవ్విన సీసీ రోడ్లను తిరిగి నిర్మించి పంపు కనెక్షన్లు ఇవ్వాలన్నారు. మూలనపడ్డ పారిశుద్ధ్య ట్రాలీలకు మరమ్మతులు చేసి వార్డుల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. పారిశుద్ధ కార్మికులకు ఇవ్వాల్సిన సామాగ్రిని అందజేయాలని తెలియపరిచారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదూా

# రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు

– బీఆర్ఎస్ ఆరోపణలు అబద్ధాలు : సింగిల్ విండో చైర్మన్ తిరుమలరావు

గంగాధర నవంబర్ 19 (తెలంగాణ పత్రిక):

గంగాధర మండలం కురిక్యాల గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిరుమలరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలును సజావుగా నిర్వహిస్తున్నప్పటికీ, రాజకీయ ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ పార్టీ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. బోయినపల్లి వినోద్‌కుమార్, సుంకే రవిశంకర్ వంటి బీఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు కొనుగోలు కేంద్రాల్లోని చిన్న సమస్యలను భూతద్దంలో చూపించి రైతులను ఆందోళనకు గురిచేస్తున్నారని



అన్నారు. బీఆర్ఎస్ పాలనలోనే రైతులకు అత్యధిక ఇబ్బందులు ఎదుర్కొన్నారని పదేళ్లపాటు బీఆర్ఎస్ పాలనలో రైతులు తీవ్రంగా ఇబ్బంది పడ్డ విషయాన్ని తిరుమలరావు గుర్తుచేశారు. క్వింటాలకు ఆరు కిలోల వరకు కట్ వేసి రైతులను ఆర్థికంగా దెబ్బతీశారని, ఇప్పటికీ రైతులు ఆ అన్యాయాన్ని మరచిపోలేదని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నిరంతరం పర్యవేక్షణ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎదురయ్యే చిన్నచిన్న సమస్యలను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నారని ఆయన తెలిపారు. రైతుల సంక్షేమమే ఎమ్మెల్యే లక్ష్యమని, ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో కొనుగోలు ప్రక్రియ ఎటువంటి అంతరాయం లేకుండా జరుగుతోందని చెప్పారు. బీఆర్ఎస్ నాయకులు అబద్ధాల రాజకీయాలు మానుకోవాలి అని అభివృద్ధిని అడ్డుకునే ప్రజాహితానికి విరుద్ధమైన ఆరోపణలు చేయడం మానుకుని, ప్రజలకు సహకరించే విధంగా బీఆర్ఎస్ నాయకులు వ్యవహరించాలని చెప్పారు. సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుబ్బాసి బుచ్చన్న, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, మాజీ జెడ్పిటీసీ గునుకొండ బాబు, మాజీ ఎంపిపి రాజాగోపాల్ రెడ్డి, ఇతర కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడిన మహోన్నత వ్యక్తి ఇందిరాగాంధీ

**-రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల**

**-మంత్రి పొంగులేటి నాయకత్వంలో కొత్వాల ఆధ్వర్యంలో ఘనంగా ఇందిరమ్మ జయంతి వేడుకలు**

కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 19 (తెలంగాణ పత్రిక )





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిత్యం పాటుపడిన మహోన్నత నాయకురాలు ఇందిరాగాంధీ అని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు,కొనియాడారు. భారత మాజీ ప్రధాని, భారతరత్న, ఉక్కు మహిళ, దివంగత ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా,రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో కొత్వాల ఆధ్వర్యంలో,బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ఆటో యూనియన్ నాయకులు, పలు కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక పాల్వంచ దమ్మపేట సెంటర్ లోని ఇందిరాగాంధీ విగ్రహానికి కొత్వాల, తోపాటు కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో, ఇందిరాగాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. బర్త్ డే కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా కొత్వాల, మాట్లాడుతూ గరీబీ హటావో, బ్యాంకుల జాతీయం, రాజభరణాల రద్దు, 20 సూత్రాలు వంటి విప్లవాత్మక నిర్ణయాలతో దేశ ప్రగతి కోసం పాటుపడిన ఇందిరమ్మ చిరస్మరణీయురాలని అన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జడ్పీ చైర్మన్ బరిపటి వాసుదేవరావు, మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, ఐ ఎన్ టి యు సి, నాయకులు ఎస్ ఏ, జలీల్, కాంగ్రెస్ నాయకులు మహీపతి రామలింగం, కాల్వ భాస్కర రావు, ఎస్ వి ఆర్ కె, ఆచార్యులు, పైడిపల్లి మహేష్, చెన్నూరి రాము, కాపర్తి వెంకటాచారి, వై,వెంకటేశ్వర్లు (వైవీ ), దారా చిరంజీవి, గంగిరెడ్డి భువన సుందరరెడ్డి, డిష్ నాగేశ్వరరావు, బాలు నాయక్, మల్లిఖార్జున్, బాశెట్టి సాంబయ్య, ఎస్.కె గద్దర్ బాషా, కటుకూరి శేఖర్ బాబు, భూక్యా గిరి ప్రసాద్, జీవి, రత్నం, పరుపర్తి వెంకటేశ్వర్లు, అగ్నిమండలం భాస్కర్, మందా మురళి, రఫీ, అలవాల నాగేశ్వరరావు, దాసరి యాకయ్య, ఎన్,భవాని ప్రసాద్, సక్రు, జగదీష్, అనిల్ , తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ శ్రీ లలిత కామేశ్వర స్వామి దేవాలయంలో ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ పూజ

**-పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 19 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ శ్రీ లలిత కామేశ్వర స్వామి, దేవాలయంలో మంగళవారం రాత్రి అయ్యప్ప స్వామి,పడిపూజ, ను ఘనంగా నిర్వహించారు.పూజారి,జితేందర్ గురుస్వామి, ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి అభిషేకాలు విశేష పూజలు నిర్వహించారు.దీక్షపొందిన అయ్యప్ప స్వాములు,గురు స్వాములు అయ్యప్ప గీతాలతో భజనలు చేశారు.వందలాదిమంది మహిళలు భక్తులు భజనల్లో పాల్గొన్నారు,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, ముఖ్య అతిథిగా పాల్గొని అభిషేకాలు చేశారు.ఈ సందర్భంగా గురుస్వాములను నిర్వాహకులు శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమాల్లో నిర్వాహకులు శివలంక అశ్విన్ కుమార్,కేశబోయిన కోటేశ్వరరావు, కొత్తచెరువు హర్షవర్ధన్,సంగోత్ రంజిత్,పి వెంకటేశ్వర్లు,చెరుకు అశోక్,భాష్యం సాయి గణేష్, ఇమ్మడి సాయి,చిప్ప భాను, దేవినేని రోజా రమణి,శిరపు సుగుణా రెడ్డి,రుతిక్,ప్రేమ్, రాధాకృష్ణ,అనబత్తుల సురేందర్, దేవాలయ పూజారులు సాయి చైతన్య శర్మ,శశాంక్ అయ్యగార్లు పాల్గొన్నారు.

# కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరలు పంపిణీ

**-వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**-పారదర్శకంగా పంపిణీ పూర్తి చేయాలని ఆదేశం**

వరంగల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 19 తెలంగాణ పత్రిక






మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆడబిడ్డలకు సారె, చీర పెట్టడం తెలంగాణ సంప్రదాయం అని గుర్తు చేశారు. ఇందులో భాగంగా ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, మహిళా సమాఖ్య సభ్యులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,దనసరి అనసూయ సీతక్క, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకిటి శ్రీహరి, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులు సచివాలయం నుండి సీఎం తో కలిసి వీ.సీలో భాగస్వాములవగా, వరంగల్ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, మహిళా సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియకు సంబంధించి ప్రతీ నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని, నియోజకవర్గాల్లోని అన్ని మండల కేంద్రాల్లో విడతల వారీగా ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టాలన్నారు. పండగ వాతావరణంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం జరగాలని, మహిళల ఉన్నతి – తెలంగాణ ప్రగతి కార్యక్రమం పేరుతో చీరల పంపిణీ చేపట్టాలని సూచించారు. పూర్తి వివరాలతో ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరలు అందేలా అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని, గ్రామీణ ప్రాంతాల్లో డిసెంబర్ 9 వరకు ఇందిరమ్మ చీరల పంపిణీ పూర్తి చేయాలని ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో మార్చి 1 నుంచి 8 వరకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. వివాదాలకు తావు లేకుండా అత్యంత పారదర్శకంగా ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు.మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించడమే కాకుండా, వాటికి మహిళలను యజమానులను చేశామని, స్కూల్ యూనిఫారంలు కుట్టే కుట్టుపని బాధ్యత మహిళా సంఘాలకే అప్పగించామని, ఇందిరమ్మ క్యాంటీన్లు, శిల్పారామంలో 3 ఎకరాల్లో ఇందిరా మహిళా శక్తి బజార్ ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. ఆన్ లైన్ మార్కెట్ కోసం అమెజాన్ తో సంప్రదింపులు చేస్తున్నామని, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు గుర్తింపు తెచ్చే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతోందని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్డీఓ రామిరెడ్డి , మున్సిపల్ కమిషనర్లు, మెప్మా అధికారులు, డిపిఎం, ఏపీఎం లు, మహిళా సమాఖ్య ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# వామ్మో ఇది పల్లెదవాఖానేనా...!

**-వైద్యం కోసం వెళ్తే గంపెడు రోగాలు తగిలించుకొని రావాల్సిందే...**

**-అపరిశుభ్రతతో అస్తవ్యస్తంగా పల్లె దవాఖాన**

**-ఆస్పత్రి గుమ్మాన్నీ మూసుకుపోయిన పిచ్చి మొక్కలు, ముళ్ళ పొదలు**

**-ఈ సెంటర్ కింద 5000 ల జనాభా..**

**-230 మంది హై స్కూల్ విద్యార్థుల మధ్యలో పల్లెదవాఖాన**

**-నిర్లక్ష్యం ధోరణిలో పల్లె దవాఖాన**

**- వైద్యాధికారి సిబ్బంది..**

నర్సంపేట నవంబర్ తెలంగాణ పత్రిక



ఉన్న రోగాలకు నయం చేసుకోవడానికి పల్లెదవాఖానకు వెళ్తే అదనంగా గంపెడు రోగాలను అంటు పెట్టుకునే పరిస్థితి నర్సంపేట పట్టణంలోని 23వ వార్డులో గల పల్లెదవాఖానలో ఈ అమానుష పరిస్థితి నెలకొన్నది.ప్రభుత్వ ఆసుపత్రిపై అధికారులు ఇంత నిర్లక్ష్యమా అని వామ్మో ఇది పల్లెదవాఖానేనా అనే పరిస్థితి నర్సంపేట పట్టణ కేంద్రంలో జడ్పీహెచ్ఎస్ బాయ్స్ హై స్కూల్ లో ఆవరణలో వెలుగులోకి వచ్చింది. ఆ పల్లె దవఖానలోకి వెళ్లాలంటే కష్టతరమే.. ఏ గడ్డిలో నుంచి ఏ పాము వస్తుందో ఏ చెత్తలో నుంచి ఏ పురుగు వస్తుందో తెలియని పరిస్థితి అని అక్కడికి వచ్చే రోగులు ఆందోళన చెందుతున్నారు.ఆసుపత్రి ప్రధాన గుమ్మం నుండి మొదలుకొని చుట్టూ పరిసరాలు మొత్తం గడ్డి, ముళ్ళపొదలతో ఆకు అలములతో మూసుకుపోయిన ఒక ఆసుపత్రి అంటే దేవాలయంతో సమానం, డాక్టర్లంటే దేవతలతో సమానం అంటారు. కానీ ఆస్పత్రి చుట్టూ చూస్తే గంపెడు రోగాలు తగిలించుకొని పోవాల్సి వస్తుందని ప్రజలు వాపోతున్నారు. ఈ సెంటర్ పరిధిలో 5000 మంది జనాభాకు బిపీ షుగర్ వివిధ రోగాలను నయం చేసుకోవడం కోసం ఈ సెంటర్ కు వస్తుంటారు.కానీ ఈ ఆస్పత్రికి వస్తే తక్కువవుడు ఏమో కానీ మళ్ళీ ఇంకో కొత్త రోగం వెంటేసుకొని వెళ్లాల్సిందేనని ప్రజలు చర్చించుకుంటున్నారు.ఇదే సెంటర్ వద్ద గల ప్రభుత్వ పాఠశాలలో 230 మంది విద్యార్థులు కూడా ఉన్నారు. వారికి జలుబు దగ్గు జ్వరము ఏది ఏమైనా కూడా ఈ పల్లె ఆసుపత్రిలోకి రావాలి.కానీ విద్యార్థులు రావాలంటే ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని రావాల్సిందే అని అక్కడి స్థానికులు తెలుపుతున్నారు. ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో... నేను రాను బిడ్డో సర్కారు దావఖానకు అనే విధంగా ప్రజలు చర్చించుకుంటున్నారు.పల్లెదావఖానపై నిర్లక్ష్యం వహిస్తున్న విద్యాధికారిపై ఉన్నతాధికారుల చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. పల్లె ధావఖాన పరిసరాల పరిశుభ్రత పట్ల మున్సిపల్ అధికారులకు సమాచారం ఇచ్చిన కూడా ఎవరు రాలేదు. ప్రస్తుతం భవనం శిధిలావస్థలో ఉన్నది. నిత్యం మా పల్లె దవాఖానకు ప్రజలు విద్యార్థులు వస్తుంటారు. పరిసర ప్రాంతాలను పరిశుభ్రం చేస్తాం. అని వైద్యాధికారి భావన వివరణ ఇచ్చారు.

## ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



ఇల్లంతకుంట, నవంబర్ 19 తెలంగాణ పత్రిక

మాజీ ప్రధాని, భారతరత్న ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ఇందిరా గాంధీ విగ్రహానికి మండల కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఇందిరా గాంధీ దేశ నిర్మాణానికి చేసిన విశిష్ట సేవలను స్మరించుకున్నారు. ఆమె ఆశయాలు, సిద్ధాంతాలను కొనసాగించే దిశగా పార్టీ కృషి చేస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రజా పాలన పేదల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగానే కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మానకొండూర్ నియోజకవర్గ అధికార ప్రతినిధి పాసుల వెంకట్ ఏఎంసి డైరెక్టర్ మచ్చ రాజేశం, మండల్ ఉపాధ్యక్షులు ఎలుక రామస్వామి, పట్టాన కాంగ్రెస్ అధ్యక్షుడు మామిడి నరేష్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్రోజు సంతోష్ కుమార్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడి రాజు, సీనియర్ నాయకులు ఒగ్గు రమేష్, గొడుగు నర్సయ్య, రవీందర్ రెడ్డి, సత్తి రెడ్డి, బాబు, తిరుపతి రెడ్డి, మాజీ సర్పంచ్ నీలం అంజయ్య, యువజన కాంగ్రెస్ నేతలు ఒగ్గు మధు, ఎంద్ర నరేష్, దాసరి శివరాం తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి లో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి ఉత్సవాలు నిర్వహించారు



సంగారెడ్డి నవంబర్ 19 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....

సంగారెడ్డి పట్టణంలో బుధవారం ఇందిరా గాంధీ జయంతి వేడుకలు మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ అతిథి గృహం వద్ద ఉన్న ఇంద్ర గాంధీ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ ఇంద్ర గాంధీ కుటుంబం అనేది ఒక త్యాగాల కుటుంబమని ఇలాంటి అప్పుడు ప్రతి ఒక్క పార్టీలో ఉన్నటువంటి పెద్దలు త్యాగాలను చేసి తెలంగాణను తెచ్చిపెట్టినటువంటి ఘనత ఇందిరా గాంధీకి దక్కిందని ఆయన తెలిపారు. ప్రతి విషయంలో తెలంగాణలో ప్రజలకు అందరికీ మేలు చేసే విధంగా ఆమె చేసినటువంటి తెలంగాణ త్యాగశీలి అని కొనియాడారు. కెసిఆర్ అడ్డుపడితే రాలేదు వాళ్ళ తాత అడ్డుపడ్డ రాలేదు ఇందిరాగాంధీ త్యాగశీలి కాబట్టి ఆమె తెలంగాణ ఆమోదముద్ర వేసిన వెంటనే తెలంగాణను ప్రకటించడం భరించదగ్గ విషయమని ఆయన తెలిపారు. ఇలాంటి అప్పుడు మనందరం కలిసి ఇందిరా గాంధీ జయంతిని ఒక పండుగలా జరుపుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తూపాజీ అనంత కిషన్, సి డి సి చైర్మన్ రామ్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఆంజనేయులు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి సంతోష్ కుమార్, పట్టణ అధ్యక్షులు జార్జి తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడికి సీఎం సహాయనిది చెక్కు అందజేత



కామారెడ్డి, నవంబర్ 19, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 44వ వార్డుకు చెందిన బాదం రాము ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. ఈ విషయాన్ని గమనించిన మాజీ మంత్రి, ప్రభుత్వ సలహాదారులు శబ్బీర్ అలీ ద్వారా, బాధితుడికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కైలాస్ లక్ష్మణ్, చాట్ల రాజేశ్వర్, రవీందర్ గౌడ్ , ఆకుల రవికుమార్, గజవాడ శంకరయ్య, లక్కపత్ని గంగాధర్, పంతులు శ్రీనివాస్, గందే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సొంత ఖర్చుతో మరమ్మతులు



నర్సంపేట/దుగ్గొండి నవంబర్ 19 తెలంగాణ పత్రిక

దుగ్గొండి మండలం చాపల బండ గ్రామం కరుణాలకుంట నుండి వెళ్లే రోడ్డు అధ్వానంగా మారడంతో ఆ రోడ్డుగుంట వెళ్లే రైతులు ఎడెల్లి అశోక్ రెడ్డి, కురంగడ్ల రమేష్,తోకల శ్రీనివాసరెడ్డి, మరి కొంతమంది రైతులు తన సొంత డబ్బులను వినియోగించుకొని రోడ్డును బాగు చేసుకుంటున్నారు. గతంలో ఈ రోడ్డుపై ఉపాధి హామీ పథకంలో మట్టి రోడ్డు నిర్మాణం చేసిన అది గుంతల మయంగా మారడంతో అటుగా వెళ్లే రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఎవరో వచ్చి బాగు చేస్తారని ఎదురు చూడకుండా జెసిబి ట్రాక్టర్ ను వినియోగించి మొరంపోసి రోడ్డును బాగు చేసుకున్నారు.

## అనుమతులు లేకుండా కొనసాగుతున్న డ్రగ్ డీ-అడిక్షన్ సెంటర్




కామారెడ్డి, నవంబర్ 19,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయానికి కిలోమీటర్ దూరంలో ఎలాంటి అనుమతులు లేకుండా గత రెండు నెలలుగా రామారెడ్డి రోడ్డులో ఉదయ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డ్రగ్ డీ-అడిక్షన్ సెంటర్ కొనసాగుతుంది. ఈ విషయం తెలిసిన కొందరు విలేకరులు వెళ్లి ఆ సెంటర్లో ఉన్న సిబ్బందిని ఎక్కడినుండి పర్మిషన్ తీసుకున్నారు. ఎలా కొనసాగుతుందని ప్రశ్నించగా సంబంధం లేని సమాధానాలు చెప్తూ విషయాన్ని దాటవశారు. డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నామని ఒకరు, సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్లో దరఖాస్తు చేసుకున్నామని, మరొకరు సంబంధం లేని విషయాలు చెప్పడంతో డిఎంహెచ్ఓ కార్యాలయం, సోషల్ వెల్ఫేర్, డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో అధికారులను అడగగా అలాంటిది తమ దృష్టికి ఏమి రాలేదని తెలిపారు. సోషల్ వెల్ఫేర్ కార్యాలయంలో అడగగా అందుకోసం 10 స్వచ్ఛంద సంస్థల నుండి దరఖాస్తులు వచ్చాయని వాటిని ఇంకా పరిశీలించలేదని, త్వరలోనే పరిశీలించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది అన్నారు. ఇప్పటికైనా అధికారులు దీనిపై చర్య తీసుకోవాలని పట్టణవాసులు కోరుతున్నారు.

## పలు కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె




(తెలంగాణ పత్రిక నవంబర్ 19 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)




దమ్మపేట మండలం గట్టుగూడెం గ్రామంలో కోటగిరి సత్యం బాబు సోదరుడు కోటగిరి నరసింహారావు గారు అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలియజేశారు ఈ సందర్భంగా నరసింహారావు నేత్రాలను నేత్రనిధికి దానం అందించినందుకు వారి కుటుంబాన్ని ప్రత్యేకంగా అభినందించారు అనంతరం ఏన్కూరు మండలం నాచారం గ్రామంలో వ్యాయామ ఉపాధ్యాయులు బొల్లి గోపాలరావు అమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి దశదిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళి అర్పించారు అనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న జిల్లా స్థాయి 69 వ అండర్ 14,17,19 విభాగాల రైఫిల్ షూటింగ్ స్టేట్ మీట్ పోటీలలో పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు.

# గరీబి హటావో నినాదంతో పేదరికాన్ని నిర్మూలించిన

**-ఉక్కుమహిళా భారత మహిళా ప్రధాని ఇందిరమ్మ**

**-కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్**

నర్సంపేట నవంబర్ 19 తెలంగాణ పత్రిక



గరీబీ హతావో నినాదంతో పేదరికారాన్ని నిర్మూలించిన ఉక్కుమహిళా మొట్ట మొదటి భారత మహిళా ప్రధాని భారతరత్న ఇందిరా గాంధీ అని నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్ అన్నారు..భారతదేశ తొలి మహిళ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ 108వ జయంతిని పురస్కరించుకొని నేడు నర్సంపేట స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ జయంతి వేడుకల్లో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన, సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్ మాట్లాడుతూ, ప్రజల కోసం దేశ అభివృద్ధి కోసం, ఇందిరమ్మ చేసిన త్యాగాలు భారతీయ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయి, కష్టకాలాల్లో వారు చూపిన ధైర్యం సంకల్పం నిర్ణయ సామర్థ్యం ఈతరం మాత్రమే కాదు, రాబోయే తరాలకు కూడా నిలుస్తాయని అన్నారు. సమానత్వం స్వయం సమృద్ధి, శక్తివంతమైన భారత్ కోసం అహర్నిశలు కృషి చేసిన దివంగత ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా వారికి మా ఘన అర్పిస్తున్నామని, ఇందిరమ్మ ఆశయాల సాధన కోసం ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పని చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఓబీసీ అధ్యక్షులు ఓర్సు తిరుపతి, వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, నర్సంపేట మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పంబి వంశీకృష్ణ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బైరి మురళీ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దేవండ్ల రాంబాబు, నర్సంపేట పట్టణ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్తినేని వెంకన్న, నర్సంపేట పట్టణ మహిళా అధ్యక్షురాలు ధోని కీర్తన, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మసూద్ భాయ్, జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు ఇస్లావత్ పద్మా బాయ్, జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి నూనె పద్మ, నర్సంపేట పట్టణ ఓబీసీ ఉపాధ్యక్షులు ఓర్సు సాంబయ్య, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శిలు చిప్ప నాగ, గిరగాని రమేష్, పిన్నింటి కిరణ్ కుమార్ రెడ్డి, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్, నర్సంపేట పట్టణ మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి హసిన, నర్సంపేట పట్టణ మహిళా కాంగ్రెస్ సహాయ కార్యదర్శి దేశి లక్ష్మీ, మాజీ వార్డు సభ్యులు గాజుల రమేష్, నాడెం నాగేశ్వర్లు, పేరం బాబు రావు, గండి గిరి, రామగోని సుధాకర్, 1వ వార్డు అధ్యక్షులు లాక్కార్స్ రమేష్, 20వ వార్డు అధ్యక్షులు రామగోని శ్రీనివాస్, గోపు మహేందర్ రెడ్డి, కిసరి వెంకటేశ్వర్లు, నాగేల్లి సారంగం, వేల్పుల కృష్ణ, మేరుగు కిరణ్, కొర్ర రాహుల్, దేశి సాయిపటేల్, భూక్యా గణేష్, వాజిత్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక విధానాలపై 26న జరిగే నిరసన ప్రదర్శన ను జయప్రదం చేయాలి

**-సిఐటియు, ఏఐకేఎస్, ఏఐకే డబ్ల్యూయూ**

మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 19:(తెలంగాణ పత్రిక):-



కార్పొరేట్ అనుకూల, ప్రజా వ్యతిరేక విధానాల మార్పు కై సిఐటియు, ఏఐకేఎస్, ఏఐఏడబ్ల్యూయూ సంయుక్తంగా ఈనెల 26న జిల్లా కేంద్రాలలో జరిగే నిరసనలు, ప్రదర్శనలు జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు కోరారు. బుధవారం స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో నిరసన ప్రదర్శన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాన్య ప్రజల జీవనాధారులపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దాడులు చేస్తున్నాయని వాటిని తిప్పి కొట్టేందుకు కార్మిక, కర్షక ఐకపోరాటాలు అవసరం ఏర్పడిందని చెప్పారు. కేంద్రంలో కార్పొరేట్ మతతత్వ శక్తుల ప్రాబల్యం పెరిగిపోతుందని దాని ఫలితంగా కార్మిక, కర్షకులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. శ్రామికుల ప్రజాస్వామ్య హక్కులను, రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని కోరారు. కేంద్రం అవలంబిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాలను ప్రజా వ్యతిరేక విధానాల మార్పు కోసం బలమైన ఉద్యమాలు చేయాలని చెప్పారు దీనికోసం ఈనెల 26న జిల్లా కేంద్రంలో నిరసనలు ప్రదర్శనలు చేస్తున్నామని రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు రవి నాయక్, డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు, పాదూరి శశిధర్ రెడ్డి, తిరుపతి రామ్మూర్తి, పాల్వాయి రాంరెడ్డి, కోట శ్రీనివాస్ రెడ్డి, గోవింద్ రెడ్డి, పిల్లుట్ల సైదులు, పూలమ్మ, సుకన్య, కరిమున్నిసా, లక్ష్మీనారాయణ, పాషా తదితరులు పాల్గొన్నారు.

# దేశ సమగ్రత కోసం పాటుపడిన ఉక్కుమహిళ ఇందిరా గాంధీ

**-కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి**

**-ఆరుట్లలో ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు**

మంచాల నవంబర్ 19 (తెలంగాణ పత్రిక):-





దేశ సమగ్రత కోసం పాటుపడిన ఉక్కుమహిళ ఇందిరాగాంధీ అని ఆమె ఆశయాలను ప్రతీఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు.బుధవారం ఆరుట్ల గ్రామశాఖ అధ్యక్ష కార్యదర్శులు రావుల భాషయ్య,దాసరమోని రమేష్ ల ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.గ్రామంలోని ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ దేశానికి ఆమె చేసిన సేవలను గుర్తు చేశారు.పేదరిక నిర్మూలనకు,మహిళల సంక్షేమానికి ఆమె తీసుకున్న నిర్ణయాలను వివరించారు.నిత్యం ప్రజలతో మమేకమై ప్రజల మధ్యే కన్ను మూశారని తెలియజేశారు.ప్రతి ఒక్కరూ ఆమెను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు పోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్,మాజీ సర్పంచ్ లు బైరిక రమాకాంత్ రెడ్డి,చీమల జంగయ్య,సుంకరి పండరీనాథ్,అనంగల్ల యాదయ్య,మేగవత్ మోహన్ నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ముచ్చర్ల వెంకటేష్,కావలి బుగ్గరాములు,గుడిమల్ల చంద్రయ్య,మారగోని మాసయ్య గౌడ్,మార సురేష్,అంతటి రాజుగౌడ్,మాధగోని జంగయ్య గౌడ్,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వెదిరే సికిందర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రావుల రాఘవ,యూత్ కాంగ్రెస్ ఆరుట్ల అధ్యక్షులు దాసరమోని అశోక్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెరుకు నర్సింహా,కంబాలపల్లి బుగ్గరాములు,ప్రజాగలం భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ పరంగా ఇచ్చే 42శాతం రిజర్వేషన్ల బిక్ష మాకొద్దు

**-సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తు లోయర్ ట్యాంక్ బండ్ లోని ని అంబేద్కర్ విగ్రహం వద్ద బీసీ జేఏసీ నిరసన...... బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్**

మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 19:(తెలంగాణ పత్రిక):-



పార్టీ పరంగా ఇచ్చే బీసీ రిజర్వేషన్ల భిక్షను బీసీ సమాజం అంగీకరించదని బీసీ రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు చేసిన తర్వాతనే సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని బీసీ జేఏసీ అధ్వర్యంలో లోయర్ ట్యాంక్ బండ్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిసి జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయాన్ని తెలంగాణ రాష్ట్రంలోని మూడు కోట్ల మంది బీసీలుగా మేమూ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకొని అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లి పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వంతో కొట్లాడాలనీ ఇండియా కూటమి ఎంపీల ద్వారా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని డిసెంబర్ ఒకటో తారీకు నుంచి జరిగే పార్లమెంట్ సమావేశాలను అడ్డుకొని రిజర్వేషన్లను సాధించేంతవరకు పార్లమెంట్ ను స్తంభింప చేస్తూనే ఉండాలన్నారు. బీజేపీ పార్టీకి చెందిన కిషన్ రెడ్డి,రాంచందర్ రావు లకు మొదటినుంచి బీసీ రిజర్వేషన్ల పట్ల చిత్తశుద్ధి లేదన్నారు. రిజర్వేషన్ల చట్టం ఆమోదం పొందని పక్షంలో ఇటు రాష్ట్ర ప్రభుత్వాన్ని అటు కేంద్ర ప్రభుత్వం పైన బీసీల పోరాటం ఉధృతంగా నిర్వహిస్తామని లింగంగౌడ్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీసీ ఈడిగ శ్రీనివాస్ గౌడ్ సదానందం మల్లికార్జున యాదవ్, నర్సింహ నాయక్ గుంటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన వాటిక సాధన కోసం పోరు

మందమర్రి టౌన్ నవంబర్ 19 (తెలంగాణ పత్రిక )

యాపల్ అంగడి బజార్ పాత బస్టాండ్ లో వెయ్యికి పైగా సంతకాలు సేకరణ! మందమర్రి పట్టణంలోని యాపల్ అంగడి బజార్, పాత బస్టాండ్ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్ర సమస్య అయిన స్మశాన వాటిక లేమిపై 'స్మశాన వాటిక సాధన కమిటీ' బుధవారం రోజు సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. తమ ప్రాంతంలో స్మశానం లేకపోవడం వల్ల దశాబ్దాలుగా పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టమని తెలిపారు ఏడు దశాబ్దాల సమస్య యాపల్ అంగడి బజార్, పాత బస్టాండ్ పరిసర ప్రాంతాల ప్రజలు గత సుమారు 70 సంవత్సరాలుగా స్మశాన వాటిక లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో కేకేటు ప్రాంతం వద్ద ఉన్న స్థలాన్ని స్మశాన వాటిక కోసం



ఉపయోగించారు. అయితే, ఇటీవల ఆ స్థలం కూడా కబ్జాకు గురి కావడంతో సమస్య మరింత జటిలమైంది. వెయ్యికి పైగా సంతకాలు సేకరణ ప్రజలు ఈ దీర్ఘకాలిక సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు స్మశాన వాటిక సాధన. కమిటీ సభ్యులు వాడవాడలా తిరిగి, పాత బస్టాండ్ ప్రాంతంలో ప్రత్యేకంగా శిబిరం ఏర్పాటు చేసి సంతకాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో సుమారు 1000కి పైగా సంతకాలను స్వీకరించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఎమ్మార్వో కార్యాలయంలో వినతి సేకరించిన ఈ సంతకాలను ఎం.ఆర్.వో కార్యాలయంలో అందజేసి, సమస్య తీవ్రతను తెలియజేయాలని కమిటీ సభ్యులు నిర్ణయించుకున్నారు. స్మశాన వాటిక సాధన కమిటీ సభ్యులందరూ ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని, ప్రజల నుంచి విస్తృత మద్దతు పొందారు. స్మశాన వాటిక కోసం తమ పోరాటాన్ని కొనసాగిస్తామని కమిటీ సభ్యులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్మశాన వాటిక సాధన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లాలో తీవ్ర చలిగాలులు వణికి పోతున్న వయోవృద్ధులు

సంగారెడ్డి సెప్టెంబర్ 19 (తెలంగాణ పత్రిక) ప్రతినిధి.

రాష్ట్రంలో చలి వనికిస్తుంది ఇక ఉత్తర పశ్చిమ జిల్లాల్లో ఇవాళ చలిగాలులు తీవ్రంగా ఉంటాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. సంగారెడ్డి కొమరం భీమ్, జగిత్యాల, సిరిసిల్ల, సిద్దిపేట, మెదక్ వికారాబాద్, ఆదిలాబాద్, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో రాత్రి ఉష్ణోగ్రతలు అత్యల్పంగా ఉంటాయని పేర్కొన్న రూ. ఇట్లాంటి అప్పుడు మంగళవారం కనిష్టంగా సిర్పూర్లో ఆరు పాయింట్ ఎన్ని డిగ్రీల నమోదయింది మరోవైపు ఈ నెల 22వన బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుందని దీంతో మూడు రోజులు వర్షాలు పడతాయని వెల్లడించింది. చలి తీవ్రత ఎక్కువ ఉండడంతో



ప్రజలందరూ ఇంట్లో నుంచి బయటికి రావద్దని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితుల్లో తెల్లారినంగా ఉద్యోగాలకు వెళ్లి తొందరగా రావాలని తెలియజేశారు. ఊర్లలో వణికిస్తున్నటువంటి చలిని ప్రజలందరూ చలిమంటలు వేసుకొని చల్లని తగ్గించుకోవడమే కాకుండా ఆరోగ్య భాగాలు కూడా చూసుకుంటున్నారని తెలిపారు. తీవ్ర చలి కావడంతో ఇలాంటి చలి పది సంవత్సరాల నుంచి ఎప్పుడు రాలేదని ప్రస్తుతం ఇప్పుడు ఉన్నటువంటి చలిని స్వల్పంగా అరికట్టుకోగలి శక్తి మనలో ఉంది కాబట్టి మనము చలిమెంటల్ గాని వేసుకుంటే గాని చలి తీవ్రత తగ్గదని నిపుణులు చెబుతున్నారు. మరి ప్రజలందరూ చలి తీవ్రతను తట్టుకోవడానికి తగిన జాగ్రత్తలు సెటర్లు గాని దుప్పట్లు గాని జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.

# ముఖ్యమంత్రి సహాయనిది కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్





వేములవాడ, నవంబర్,19, తెలంగాణ పత్రిక

వేములవాడ పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వేములవాడ అర్బన్, రూరల్,పట్టణ పరిధిలోని ముఖ్యమంత్రి సహాయనిది,కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ..ముఖ్య అతిథిగా హాజరై అర్హులైన వేములవాడ అర్బన్ మండలానికి చెందిన 19 రూరల్ మండలానికి చెందిన 15 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి,అర్బన్ మండల్ల పరిధిలో 23 మంది లబ్ధిదారులకు 9 లక్షల 10 వేల,పట్టణ పరిధిలో 27 మంది లబ్ధిదారులకు 12 లక్షల 87 వేలు,రూరల్ పరిధిలో 27 మంది లబ్ధిదారులకు 09 లక్షల 97 వేల రూపాయల చెక్కులను పంపిణీ చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్. విప్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజలకు అనేక పథకాలు అమలు చేస్తున్నారు..దేశం కోసం ఇందిరమ్మ తన ప్రాణ త్యాగం చేశారు రాష్ట్రంలో వారు అమలు చేసిన పథకాలు నేటికి అలాగే అమలు అవుతున్నాయి. ఇందిర గాంధీ అలోనలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన చేస్తున్నారు.ఆనాడు ఇచ్చిన హామీలు అమలు చేస్తూ ముందుకు పోతున్నాం.ఆనాడు వైఎస్ రాజశేఖరరెడ్డి ఉచిత విద్యుత్ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. అవి నేటికి కొనసాగుతున్నాయి ప్రజా ప్రభుత్వంలో ఉచిత విద్యుత్తు,ఆర్టీసీ బస్ లో మహిళకు ఉచిత ప్రయాణం,500 సిలిండర్,ఆరోగ్య శ్రీ 10 లక్షలు,ఏక కాలంలో రుణ మాఫీ చేయడం జరిగింది..బడుగు బలహీన వర్గాలకు అండగా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది..రాష్ట్రంలో శ్రీరామ్ సాగర్ జూరాల , శ్రీశైలం ప్రాజెక్టు,నాగుర్జున సాగఅర్,ఓఆర్ఆర్ ఎయిర్పోర్ట్ వంటి అనేక ప్రాజెక్టులు కాంగ్రెస్ పార్టీ నిర్మించింది..గత 60 సంవత్సరాలలో సుమారు 20 మంది ముఖ్యమంత్రులు చేయలేని అప్పు కేసీఆర్ పది ఏండ్లలో చేశారు..కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచారు..రాష్ట్రంలో కేసీఆర్ 8 లక్షల కోట్లు అప్పులు చేశారు..మహిళా అభ్యున్నతికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారు. గత ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తానని మోసం చేసింది.గత ప్రభుత్వం కనీసం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు..ప్రజలకు సన్నం బియ్యం పంపిణీ చేస్తున్నాం..ఇళ్లు లేనివారికి తప్పకుండా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం..ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఇందిరమ్మ కమిటీ సభ్యులు కృషి చేయాలి..ఆనాడు మీకు ఇచ్చిన మాట ప్రకారం నేడు మీకు అండగా నిలబడుతున్నా.. వేములవాడ రాజన్న ఆలయాన్ని పట్టణానాన్ని అభివృద్ధి చేస్తున్నాం.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు మహిళా స్వశక్తి సంఘ సభ్యులకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేస్తున్నారు..రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనకు అండగా నిలవాలి..

# అన్నదాత సుఖీభవ  చెక్కును పంపిణీ  చేసిన ఎమ్మెల్యే ముత్తుముల

నవంబర్,19, తెలంగాణ పత్రిక:

ప్రకాశం జిల్లా గిద్దలూరు పట్టణం మార్కెట్ యార్డులో అన్నదాతల కోసం మన రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న అత్యంత ముఖ్యమైన నిర్ణయం అన్నదాత సుఖీభవ -పి యం కిసాన్ రెండవ విడత నగదు పంపిణీ కార్యక్రమంలో  ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి  పాల్గొని రైతులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి  నారా చంద్రబాబు నాయుడు  నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకానికి రూ 5 వేలు, ప్రధానమంత్రి నాయకత్వం కేంద్ర ప్రభుత్వం పి యం కిసాన్ పథకం కింద రూ 2 వేలు మొత్తం కలిపి రూ 7 వేలు లెక్కన రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వంలు కలిసి సంవత్సరానికి రూ , 20 వేలు - మొత్తం రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుంది. ఇది భూ యజమానులకే కాకుండా కౌలు రైతులకు కూడా అందజేస్తూ మన ప్రభుత్వం రైతుల పక్షపాతి అని తెలిపారు. ఈ పథకం క్రింద రైతులకు ఆగస్టు నెలలో మొదటి విడత జమ చేయడం జరిగింది అని రెండవ విడత  నవంబర్ 19 తేదీన విడుదల చేసింది ఇందులో మన గిద్దలూరు నియోజకవర్గంలో 37,649 మంది రైతులకు గాను కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వం 25 కోట్ల 38 లక్షలు జమ చేయడం జరిగింది అని రైతు అన్నదాతల శ్రమే రాష్ట్రానికి ఆర్థికబలం అని వారికి అండగా మన డబుల్ ఇంజన్ సర్కారు అని వారి సంక్షేమానికి అత్యున్నత ప్రాధాన్యం ఇస్తున్నారు అని తెలిపారు ఇంకా పూర్వ%శీ% రైతులు సేంద్రియ ఎరువుల వాడకం వల్ల వ్యవసాయం చేసేవారు కానీ ప్రస్తుతం నకిలీ విత్తనాలు , రసాయన ఎరువుల వాడకం వల్ల ప్రజలు ఎక్కువగా క్యాన్సర్ వ్యాధి బారిన పడుతున్నారు అని ఎన్నికల ముందు సూపర్ సిక్స్ హామీలు ఇచ్చి ఇచ్చిన మాట ప్రకారం హామీలు అన్ని అమలుచేసి 17 నెలలకే సూపర్ హిట్ చేసామని మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని సంఘీభావం తెలిపారు.ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వం సంక్షేమం మరియు అభివృద్ధి తో సుపరిపాలన అందిస్తూ ఈ రోజు రెండవ విడత అన్నదాత నిధులు విడుదల చేశారు కనుక మనం అందరూ ఎప్పుడూ ఇంత మంచి తెలుగుదేశం పార్టీని ఆదరించాలి అని రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. వీరితో పాటుగా కార్యక్రమంలో గిద్దలూరు , కంబం మార్కెట్ యార్డ్ చైర్మన్ లు  బైలడుగు బాలయ్య , పూనురు భూపాల్ రెడ్డి , డైరెక్టర్ లు నియోజకవర్గ ,  పట్టణ నాయకులు , రైతులు , కార్యకర్తలు అభిమానులు అందరూ భారీగా పాల్గొన్నారు.

# రైతులకు వరం 'అన్నదాత సుఖీభవ -పీఎం కిసాన్'

-ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



నవంబర్ 19 (తెలంగాణ పత్రిక )

రైతు జీవితానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న 'అన్నదాత సుఖీభవ%-%పీఎం కిసాన్' పథకాలు వేలాది కుటుంబాలకు వరంగా మారాయని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. బుధవారం మార్టూరు  మార్కెట్ యార్డ్‌లో అన్నదాత సుఖీభవ%-%పీఎం కిసాన్ పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు రైతులతో ముచ్చటించారు.చంద్రబాబు నాయుడు తీసుకువచ్చిన అన్నదాత సుఖీభవ పథకం రైతు జీవితానికి నిజమైన అండ అని గత ప్రభుత్వం చేసినట్లుగా కేవలం పేరుకు భరోసాలు ఇవ్వకుండా, నేరుగా రైతు చేతికి సాయం అందించడమే మా ధ్యేయం" అని ఎమ్మెల్యే ఏలూరి అన్నారు.రైతే రాజు నినాదాన్ని  కూటమి సర్కార్ నిజం చేస్తుందన్నారు. మార్కెట్ యార్డ్‌లో ఏర్పాటుచేసిన ప్రకృతి సేద్యం అవగాహన స్టాల్స్‌ను ఎమ్మెల్యే ఏలూరి పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఆకుకూరల కూరగాయల స్టాల్ ని పరిశీలించి, ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో మాట్లాడారు. రసాయన ఎరువుల వినియోగం తగ్గించి ప్రకృతి పద్ధతులను ప్రోత్సహించాల్సిన అవసరాన్ని ఎమ్మెల్యే ఏలూరి వివరించారు. పర్చూరు నియోజకవర్గంలో 37,861 మంది రైతులకు గాను,  రూ.25.83 కోట్ల రూపాయలు ఈ పథకం ద్వారా లబ్ది జరిగిందని తెలిపారు. రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని  అన్నదాత సుఖీభవబిపీఎం కిసాన్ పథకం ఇవ్వటం జరిగిందని,  ప్రభుత్వం ఎంతో పవిత్రంగా బాధ్యతగా ఈ ప్రోగ్రాం చేస్తుందని తెలిపారు.రైతుల కష్టాలు కొంతైనా తీర్చేందుకు రైతులకు చెదోడు వాదోడుగా ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. రైతు బాగుంటేనే దేశం, రాష్ట్రం బాగుంటుందని ఎమ్మెల్యే తెలిపారు.రైతు కష్టాలు తెలిసిన వ్యక్తి సీఎం చంద్రబాబు అని అందువల్లే రూ.100 కోట్ల విలువ చేసే పొగాకును ప్రభుత్వమే కొనుగోలు చేసేలా చొరవ చూపారని ఎమ్మెల్యే ఏలూరికి తెలిపారు.  ఇంకా మిగిలిన కొంత పొగాకును కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. గోడౌన్ లలో ఖాళీ లేకపోవడం వల్ల ఈ సమస్య తలేత్తిందని తెలిపారు. త్వరలోనే ఈ సమస్య పరిష్కారం అవుతుందన్నారు. రానున్న రోజుల్లో ఆయిల్ ఫామ్ పంటకు బంగారు భవిష్యత్తు ఉంటుందని అందుకు మార్టూరు, బల్లికురవ మండలాలు ఈ పంటకు అనుకులంగా ఉన్నాయన్నారు. మన ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రభుత్వానికి  ప్రతిపాదనలు చేశామని ప్రభుత్వం సానుకూలంగా స్పందించి మార్టూరు మండలానికి ఆయిల్ ఫామ్ పంటకు ప్రోత్సహకం ఇచ్చేలా అనుమతులు ఇచ్చిందన్నారు.ఆయిల్ ఫామ్ మొక్కలు ఇవ్వటంతో పాటు,90% డ్రిప్ ఇరిగేషన్ కు సబ్సిడీ ఇవ్వటం,50% ట్రాక్టర్ సబ్సిడీ ఇవ్వటం జరుగుతుందని తెలిపారు.మొంథా తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులకు న్యాయం చేస్తామని, వ్యవసాయ అధికారులు రికార్డ్ చేసి ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు.రైతు ఒక్కరు కూడా నష్టపోకుండా కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజి వెంకట్రావు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి లవన్న, మార్క్ఫెడ్ డిఎం కరుణ శ్రీ, ఏడీఏలు సుదర్శన్ రావు, ప్రవీణ , ఎంఆర్ఓ ప్రశాంతి, ఎంపీడీవో శ్రీనివాసరావు, హార్టికల్చర్ ఆఫీసర్ హనుమంతు నాయక్, మండల పార్టీ అధ్యక్షులు తాటి నాగేశ్వరరావు, రంగయ్య చౌదరి, నాయుడు హనుమంతరావు, పిఎసిఎస్ చైర్మన్ హనుమంతరావు దాసరి, నాయకులు ఆదినారాయణ రజాక్ జనార్ధన్, ఫారుక్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

